నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
వరంగల్-ములుగు
సోమవారం సెప్టెంబర్ 16, 2024

వసతి గృహాల్లో విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలి

జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారదాదేవి

నవతెలంగాణ-పర్వతగిరి

వసతి గహాల విద్యార్థుల ఆరోగ్యం, ఆహారం, చదువు పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదాదేవి సూచించారు. వరంగల్ జిల్లా పర్వతగిరి మండలంలోని ప్రభుత్వ బాలికల వసతి గహం, కస్తూ ర్బాగాంధీ బాలికల విద్యా లయం, తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠ శాల, ప్రభుత్వ గిరిజన బాలుర



ఆశ్రమ ఉన్నత పాఠశాల, ప్రభుత్వ వెనుకబడిన బాలుర వసతి గహాన్ని ప్రభుత్వ ఎస్సీ బాలుర వసతి గహాలను ఆదివారం కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలలో వసతి గహాల్లో ఏర్పాటు చేసిన కంప్లైంట్ బాక్స్ తాళాలను తీసి విద్యార్థులు పెట్టెలో వేసిన ఫిర్యాదులను కలెక్టర్ పరిశీలించారు. విద్యార్థులతో కలిసి హాస్టల్ తరగతి గదులను పరిసరాలను, వంట గదిని కలెక్టర్ పరిశీలించి, వార్డెన్‌ల, సిబ్బంది వివరాలను విద్యార్థులతో అడిగి తెలుసుకున్నారు.

సంబంధించిన హాజరు రిజిస్టర్లను పరిశీలించారు. కిచెన్, డైనింగ్ హాల్, స్టోర్ రూమ్‌లో ఉన్న సరకులను, స్టాక్ రేజిస్టర్లను పరిశీలించారు.వసతి గహంలో ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా మాట్లాడుతూ భోజనం నాణ్యత ప్రమాణాలు పాటిస్తున్నట్లు విద్యార్థులు తెలిపారని చెప్పారు. జిల్లాలోని అన్ని వసతి గహాలను సందర్శించి విద్యార్థుల సమస్యలను పరిష్కరించేందు మొదటి ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులకు రుచికరమైన భోజనాన్ని అందించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట స్థానిక తహశీల్దార్ టి. వెంకటస్వామి, వసతి గహాల వార్డెన్లు సురేష్ కుమార్, రవికుమార్, వీరన్న, విద్యార్థులు తదితరులు ఉన్నారు.

అన్ని మతాలను గౌరవిస్తూ పండుగలను జరుపుకుందాం

అంబర్ కిషోర్ ఝా

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

ఇతర మతాలను గౌరవిస్తూ సంతోషాల నడుమ పండుగలను నిర్వహించుకుందామని వరంగల్ పోలీసు కమిషనర్ అంబర్ కిషోర్ ఝా తెలిపారు. ఆదివారం కమిష నరేట్‌లో త్రినగరాలకు చెందిన ముస్లిం మత పెద్దలు, శాంతి కమి టీతో వరంగల్ పోలీసు కమిషనర్ అంబర్ కిషోర్‌ఝా సమావేశ మయ్యారు. ఈ సంద ర్భంగా



ఆయన మాట్లాడుతూ ఈ నెల 16వ తేదీన మిలాద్ ఉన్ నబీ ఉత్సవాలు నిర్వహించాల్సి వుండగా, అదేరోజు వినాయకుని నిమజ్జనం వున్నందునా ఎలాంటి సమస్యలు తలెత్తకుండా పండుగలను సంతోషంగా నిర్వహించు కుందామని తెలిపారు. ప్రశాంత వాతావరణలో పండుగలను నిర్వహించు కోవడానికి అన్ని మతాల పెద్దలు సహకరించాలని కోరారు. వరంగల్ నగరం మతసామరస్యం విషయంలో అందరికీ ఆదర్శవంతంగా నిలుస్తుందని, ఈ సాంప్రదాయాన్ని భావితరాల వారికి అందచేయాలన్నారు. కాజీపేట దర్గా పీఠాధిపతి ఖుస్రూ పాషా మాట్లాడుతూ వినాయక చవితి పండుగ వేళ మతసామరస్యంలో భాగంగా ఎంతోమంది ముస్లిం యువకులు గణేష్ విగ్రహాలను తయారీ చేసి ఉచితంగా పంపిణీ చేయడం జరిగిందన్నారు. గణేష్ నిమజ్జనం కోసం తరలివెళ్లే భక్తులకు మార్గమధ్యంలో మంచినీరు, మజ్జిగను అందించడం జరుగుతుందన్నారు. వరంగల్ పోలీసు కమిషనర్ ఆధ్వర్యంలో ముస్లిం పెద్దలతో సమావేశాన్ని నిర్వహించారు. వరంగల్ పోలీసు కమిషనర్ సూచనల మేరకు ఈ నెల 19వ తేదీన మిలాద్ ఉన్ నబీ ఉత్సవాలను నిర్వహించేందుకు ముస్లిం మత పెద్దలందరూ అంగీకరించారు. ఈ సమావేశంలో వెస్ట్‌జోన్ డిసిపి రవీందర్, ఏసిపిలు జితేందర్‌రెడ్డి, నందిరాం నాయక్, దేవేందర్‌రెడ్డి, కిషోర్, తిరుపతితో పాటు ఇన్స్‌పెక్టర్లు పాల్గొన్నారు.

సైబర్ నేరస్తుడి అరెస్ట్

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

దేశవ్యాప్తంగా పెట్టుబడుల ముసుగులో ప్రజలను నమ్మించి కోట్లలో సొమ్మును కాజేస్తున్న రాజస్థాన్‌కు చెందిన సైబర్ నేరగాన్ని తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో వరంగల్ పోలీసు కమిషనరేట్ విభాగానికి చెందిన సైబర్ క్రైమ్ పోలీసులు శనివారం రాత్రి అరెస్ట్ చేశారు. వరంగల్ సైబర్ క్రైమ్ ఏసీపీ విజయ్‌కుమార్ కథనం ప్రకారం..



రాజస్థాన్ దేగానా పట్టణానికి చెందిన కాలురామ్ (33)కొద్ది రోజులుగా ఆన్‌లైన్‌లో పెట్టుబడి పెడితే అధిక వడ్డీ రూపంలో ఎక్కువ మొత్తంలో డబ్బును తిరిగి పొందవచ్చని దేశవ్యాప్తంగా ప్రజలను నమ్మించి మోసాలకు పాల్పడుతున్నాడు. ఇతగాడు దేశవ్యాప్తంగా 12నేరాలకుపైగా పాల్పడ్డాడని పేర్కొన్నారు. ఇందులో తెలంగాణ రాష్ట్రంలో రెండు నేరాలకు పాల్పడినట్లు తెలిపారు. ఇటీవల నేరస్తుడు హన్మకొండ ప్రాంతానికి చెందిన ప్రముఖ వైద్యుడిని నమ్మించి ఆన్‌లైన్‌లో అతని నుండి రూ.21లక్షలు పెట్టుబడి పెట్టించి మోసం చేశాడని వివరించారు. సైబర్ నేరస్తుడి చేతిలో మోసపోయినట్టు గుర్తించగానే బాధితుడు సైబర్ సెక్యూరిటీ పోలీసులను ఆశ్రయించారు. సైబర్ సెక్యూరిటీ బ్యూరో అధికారుల ఉత్తర్వుల మేరకు సైబర్ క్రైమ్ ఏసిపి విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో పోలీసులు దర్యాప్తు చేసి నిందితుడి ఆచూకీ కనుగొన్నారు. ప్రత్యేక సైబర్ బృందం రాజస్థాన్‌కు వెళ్లి నిందితుడిని అరెస్ట్ చేసి వరంగల్ పోలీసు కమిషనరేట్‌కు తరలించారు. నిందితుడిని పట్టుకోవడంలో ప్రతిభ కనపరిచిన సైబర్ క్రైమ్ ఏసీపీ విజయ్‌కుమార్, ఇన్స్‌పెక్టర్ రవికుమార్, ఎస్సైలు చరణ్, శివకుమార్, ఏఏఓ సల్మాన్‌పాషా, కానిస్టేబుళ్లు కిషోర్‌కుమార్, ఆంజనేయులు, రాజుతో పాటు ఇతర సైబర్ విభాగం సిబ్బందిని పోలీసు కమిషనర్ అంబర్ కిషోర్‌ఝా అభినందించారు.

మన అగ్రిటెక్‌లో ఉద్యోగ అవకాశాలు

నవతెలంగాణ-కాశిబుగ్గ

మన అగ్రిటెక్ సంస్థ ద్వారా ఉమ్మడి వరంగల్ జిల్లాలోని గ్రామీణ ప్రాంత నిరుద్యోగ మహిళలకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నట్లు మన అగ్రిటెక్ ఎండీ పాశికంటి రమేష్ తెలిపారు. ఆదివారం ఏనుమాముల వ్యవసాయ మార్కెట్‌లోని మన అగ్రిటెక్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో సంస్థ ఎండీ పాశికంటి రమేష్ మాట్లాడుతూ వ్యవసాయాన్ని ఆధునికరణ చేయడమే



లక్ష్యంగా ఏర్పాటు చేసిన మన అగ్రిటెక్ సంస్థ ద్వారా రైతులకు అవగాహన, సమాచారం అందించడం కోసం ఇంటర్ పూర్తి చేసి 35సంవత్సరాల లోపు వయసు ఉన్న మహిళలకు గ్రామానికి ఒక్కరి చొప్పున (పార్ట్, ఫుల్ టైం) ఉపాధి కల్పిస్తామన్నారు. ఈ నెల 17నుండి 21వరకు (మంగళవారం నుండి శనివారం వరకు) సెలెక్షన్స్ జరుగుతాయన్నారు. ఈ అవకాశాన్ని గ్రామీణ ప్రాంత మహిళా నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. సెలెక్ట్ అయిన మహిళలు సంస్థ ద్వారా వచ్చే కాల్స్, వాట్సాప్ వ్యవసాయ సమాచారాన్ని ఆయా గ్రామ రైతులకు తెలియజేస్తూ వారిని మోటివేషన్ చేయాలన్నారు.

జాయిన్ హ్యాండ్స్ ఫౌండేషన్ సహకారంతో

లీడ్ లైబ్రరీ విద్యార్థులకు బ్యాగులు పంపిణీ

నవతెలంగాణ-నర్సంపేట

లీడ్ లైబ్రరీ ఆధ్వర్యంలో జాయిన్ హ్యాండ్స్ 07 ఫౌండేషన్ విద్యార్థులకు స్కూల్ బ్యాగులను అందజేశారు. ఆదివారం స్కూల్ బ్యాగ్ లను జాయిన్ హ్యాండ్స్ ఫౌండేషన్ బాధ్యులు రంజిత్, శశిధర్, విష్ణు, వినయ్‌లు మాట్లాడుతూ విద్యా ర్థులు చదువుల్లో రాణించాలని, భవి ష్యత్తులో మంచి స్థానాల్లో స్థిర పడాలని, తమ వంతుగా సహ కారం ఎల్లప్పుడూ



ఉంటుందని తెలిపారు. లీడ్ గ్రంథాలయం వ్యవస్థాపకులు, విద్యావేత్త కాసుల రవికుమార్ మాట్లాడుతూ తమ పూర్వ విద్యార్థులు ఒక ఫౌండేషన్ గా ఏర్పడి సామాజిక సేవా కార్యక్రమాల్లో పాల్గొనడం ఎంతో గర్వకారణంగా ఉంది అని అన్నారు. చక్కగా చదువుకొని, జీవి తంలో స్థిరపడిన తర్వాత ఇలా తిరిగి సమాజ సేవా కార్యక్రమాలు నిర్వ హించడం ఎందరికో స్ఫూర్తిదాయకమన్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులు జాయిన్ హ్యాండ్స్ ఫౌండేషన్ వారికి ధన్యవాదాలు తెలిపారు.

రైతుపై మతిస్థిమితం లేని వ్యక్తి కర్రతో దాడి

రైతు అక్కడికక్కడే మతి -గ్రామంలో విషాద ఛాయలు..

నవతెలంగాణ-తాడ్వాయి



రైతును మతిస్థిమితం లేని వ్యక్తి కర్రతో దాడి చేసిన ఘటన కాటాపూర్‌లో ఆదివారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని దామెరవాయి గ్రామానికి చెందిన మోరే బిక్షపతి (ఎర్ర) (45) అనే రైతు పొలం వద్దకు ద్విచక్ర వాహనంపై వెళుతున్నాడు. సిమెంట్ ఇటుకల తయారీ కేంద్రం వద్దకు రాగానే ఆ బర్కాల షెడ్ కింద ఉన్న, మతిస్థిమితం లేని వ్యక్తి కర్రతో దాడి చేశాడు. ద్విచక్ర వాహనంపై నుండి కింద పడిపోయాడు, తలపై మళ్లీ కర్రతో బలవంతంగా కొట్టాడు. దీంతో ఆ రైతు తీవ్ర రక్తస్రావంతో కోమాలోకి వెళ్లి పడిపోయాడు. 108 వాహనం ద్వారా ములుగు ఏరియా హాస్పిటల్‌కి తరలించారు. ఆదివారం కావడంతో వైద్యులు లేనందున హన్మకొండ ఒక ప్రైవేట్ హాస్పిటల్‌కు తరలించారు. పరిస్థితి విషమించడంతో ఎంజీఎం ఆస్పత్రికి తరలించగా వైద్యులు పరీక్షించి మృతి చెందినట్లు తెలిపారు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మధ్యాహ్న భోజన కార్మికులకు తప్పని తిప్పలు

భోజన పథకంలో వంట సామాగ్రి కొరత
గ్యాస్ పోయి లేక కట్టెలతోనే వంటావార్పు
భోజన నిర్వాహనలో అవాంతరాలెన్నో
క్షేత్రస్థాయిలో ఇబ్బందులలో నిర్వాహకులు

నవతెలంగాణ-వరంగల్

ప్రభుత్వ పాఠశాలలో జాతీయ పౌష్టిక ఆహార పథకం కింద విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందించే క్రమంలో వంటలు వండే పనివారికి వంటా వార్పు సమయంలో అధిక సమస్యలు ఎదురవుతున్నాయనే వాదనలు వినిపిస్తున్నాయి గతంలో మధ్యాహ్న భోజనం వండటానికి ప్రభుత్వం గ్యాస్ సిలిండర్లు గ్యాస్ పొయ్యిని వాడకల్లోకి తెచ్చినప్పటికీ ప్రస్తుతం చాలాచోట్ల గ్యాస్ సిలిండర్లు సమకూర్చుకోలేని వంట పనివారు భోజనం తయారు చేసేందుకు కట్టెలను ఉపయోగిస్తుండటం శోచనీయం.

క్రమంగా నిర్ణీత సమయానికి వేతనాలు అందుకోలేక చాలా చోట్ల మధ్యాహ్న భోజన కార్మికులు భోజనం తయారు చేసేందుకు ముందుకు రావడం లేదనే చర్చ జరుగుతుంది. ఇటీవల అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలు వచ్చినప్పటికీ మధ్యాహ్న భోజనానికి అవసరమైన మౌలిక సౌకర్యాలు కల్పించాల్సి ఉంటుందని మధ్యాహ్న భోజన కార్మికులు అనుకుంటున్నారు. కట్టెలతో వంట చేసేటప్పుడు వచ్చే పొగతో చాలా ఇబ్బందులు పడుతున్నామని వారు ఆరోపిస్తున్నారు. భోజనం వండటానికి తప్పనిసరిగా ప్రతి నెలా అవసరమైన గ్యాస్ సిలిండర్లను ఉచితంగా పాఠశాలకుల అందించాలంటున్నారు. గతంలో వంట గదులను దాదాపు ప్రతి పాఠశాలలో నిర్మాణం చేపట్టినప్పటికీ భోజనం తయారు చేసే విధానంలో ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లోని ప్రభుత్వ పాఠశాల మధ్యాహ్న భోజన పథకంలో అనేక రకమైన సమస్యలు తరచుగా తలెత్తుతున్న సందర్భాలు లేకపోలేదు.



ముఖ్యంగా మధ్యాహ్న భోజన కార్మికులకు అందించాల్సిన నెలసరి వేతనం నిర్ణిత సమయానికి అందుకోలేక పోతుండడం సర్వసాధనం అయిపోతున్నాయి. అయితే వంట పండే క్రమంలో గతంలో మధ్యాహ్న భోజనానికి సంబంధించిన గిన్నెలు, గ్యాస్ సిలిండర్, గ్యాస్ పొయ్యి పాఠశాలలో కనించినప్పటికీ ప్రస్తుత పరిస్థితుల్లో చాలా పాఠశాలలో గ్యాస్ పొయ్యి ఉపయోగించి వండుతున్న దాఖలాలు గోచరించకపోవడం శోచనీయమే. కారణాలు ఏవైనా కొన్ని పాఠశాలల్లో గ్యాస్ సిలిండర్ లేక కట్టెల పోయితో భోజనం వండుతున్న క్రమంలో కట్టెల పొయ్యి నుండి తరచుగా వెలువడే పొగతో వంట గది ఆవరణ అంతా నిండిపోతుండడం వండుతున్నంత సేపు పాఠశాల ఆవరణ పొగతో విద్యార్థుల తరగతి గదిలోకి వెళ్లి ఇబ్బందులు ఎదురవుతున్న పరిస్థితులు లేకపోలేదు.

కట్టెలతోనే వంట కార్మికులు విద్యార్థులకు భోజనం తయారు చేస్తుండటం మామూలు అయిపోయింది. దీనిపై ప్రభుత్వం ప్రత్యేకంగా వంటశాలతో పాటు ప్రతి నెల నిర్ణీత సమయానికి వంట వండే వారికి జీతభత్యాలు అందిస్తూ పాఠశాలకు మంజూరైన గ్యాస్‌పోయి గ్యాస్ సిలిండర్‌ను ఉపయోగించుకునే విధంగా అనేక వెసులుబాటులను అందాల్సి ఉందని మధ్యాహ్న భోజన కార్మికులు ఆశాభావం వ్యక్తం చేస్తుండడం గమనార్హం.

పర్యవేక్షణ అధికారులు పునః సమీక్షించాలి

తరచుగా ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజన నిర్వహణ విధానాన్ని పర్యవేక్షించే అధికారులు మధ్యాహ్న భోజన కార్మికులు పడుతున్న అవ స్థలను పరిశీలించాల్సిందే వారికి కావాల్సిన అవసరాలను ప్రభుత్వ దష్టికి తీసుకువెళ్లి మధ్యాహ్న భోజన నిర్వహణలో ఎదురవుతున్న సమస్యలకు శాశ్వత పరిష్కారం సూచించే విధంగా ప్రభుత్వ ఉన్నతాధికారులతో చర్చించి చర్యలు తీసుకోవా ల్సింది. మధ్యాహ్న భోజనం వండడానికి ఒక గదిని కేటాయించినప్పటికీ విద్యార్థులకు అవసరమైన పరిశుభ్రతతో అన్ని సౌకర్యాలతో కూడిన భోజన గదిని కూడా కూడా సర్కార్ పాఠశాలలో క్రమక్రమంగా నిర్మితమైయేట్లు కార్యరూపణ చేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందేమో. ప్రమాణాలు కలిగిన పర్యవేక్షణ బాధ్యతలతో పాటు క్షేత్రస్థాయిలో మధ్యాహ్న భోజన వంటావార్పుపై ఎదురవుతున్న సమస్యలపై సంబంధిత అధికారులు ప్రత్యేక దష్టి సాధించాల్సిందని చర్చించుకుంటున్నారు.

ఏదేమైనప్పటికీ మధ్యాహ్నం భోజన విషయంలో విద్యార్థులు మానసిక శారీరక ఎదుగుదలకు అవసరమయ్యే పౌష్టికాహారాన్ని విద్యార్థులకు అందిస్తున్న అధికారులు క్షేత స్థాయిలో మధ్యాహ్న భోజన పథక కార్మికులకు ఎదురవుతున్న అనేక ఇబ్బందులను దష్టిలో పెట్టుకొని వివిధ పాఠశాలల యజమాన్యాలకు పూర్తిస్థాయిలో మంటావార్పుకు అవసరమైన సామాగ్రితో పాటు మధ్యాహ్న భోజన కార్మికులకు నిర్ణీత సమయంలో వేదనాలు అందించేలా సహేతుకమైన విధివిధానాలు ప్రతిబింబించేలా మధ్యాహ్న భోజనం విద్యార్థికి అందించే రీతిలో శాశ్వత పరిష్కారాన్ని కనుగొనవాల్సి ఉందని పలువురు మధ్యాహ్న భోజన పథక కార్మికులు చర్చించుకుంటున్నారు.

నిమజ్జనోత్సవానికి రంగం సిద్ధం

చెరువుల వద్ద పనులు పూర్తి
గత ఈతగాళ్ల ఏర్పాటు
క్రేన్‌ల సాయంతో నిమజ్జనం
ఈ నెల 19న మిలాద్ ఉన్ నబీ..
ముస్లిం పెద్దల నిర్ణయం

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

ఉమ్మడి వరంగల్ జిల్లాలో గణేష్ నిమజ్జనో త్సవం ప్రశాంతంగా నిర్వహించడానికి అధికార యంత్రాంగం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. ఈ నెల 16వ తేదీన గణేష్ నిమజ్జనోత్సవం, మిలాద్ ఉన్ నబీ పండుగలు ఒకే రోజు రావడంతో వరంగల్ పోలీసు కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆదివారం ప్రత్యేకంగా ముస్లిం పెద్దలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ముస్లిం పెద్దలు ఈనెల 19న మిలాద్ ఉన్ నబీ పండుగను నిర్వహించడానికి సంసిద్ధత వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పోలీసు కమిషనర్ వరంగల్ నగరం మత సామరస్యానికి ప్రతీక అని, ఈ సాంప్రదాయాన్ని కొనసాగించాలని కోరారు. ఈ సందర్భంగా ముస్లిం పెద్దలను పోలీసు కమిషనర్ అభినందించారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని జిల్లాల కలెక్టర్లు, వరంగల్ పోలీసు కమిషనర్, ఎస్పీలు, అడిషనల్ కలెక్టర్లు (స్థానిక సంస్థలు) ఏర్పాట్లను స్వయంగా పరిశీలించి ప్రశాంతంగా నిమజ్జనోత్సవం జరిగేలా చర్యలు తీసుకున్నారు.

ప్రభుత్వ శాఖల సమన్వయంతో..

గణేష్ నిమజ్జనోత్సవం సందర్భంగా మున్సిపల్, పోలీసు, విద్యుత్, పంచాయతీ, ఆర్అండ్‌బీ, ఫైర్, నీటిపారుదల శాఖాధికారులు సంయుక్తంగా, సమన్వయంతో ఈ పనులను పూర్తి చేయడమే కాకుండా ప్రశాంతంగా, ఎలాంటి అవాంఛనీయ



సంఘటనలు జరుగకుండా ముందస్తు జాగ్రత్తలతో విజయవంతంగా పూర్తి చేయాల్సిన అవసరముంది. పలు ప్రాంతాల్లో గజ ఈతగాళ్లను ఏర్పాటు చేశారు. ఈ క్రమంలో ఉమ్మడివరంగల్ నగరంలో గణేష్ నిమజ్జనానికి సంబంధించి చిన్నవడ్డేపల్లి చెరువు, కట్టమల్లన్న చెరువు, ఉర్సు చెరువు, కోట చెరువు, బెస్తం చెరువులలో అన్ని ఏర్పాట్లు చేశారు. వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, పోలీసు కమిషనర్ అంబర్ కిషోర్‌ఝా, మున్సిపల్ కమిషనర్ అశ్వినీ తానాజీ వాఖడే చెరువులను సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. హన్మకొండ నగరంలో హన్మ కొండలోని సిద్దేశ్వరగుండం, హసన్‌పర్తిలోని పెద్ద చెరువు, కాజీపేట పరిధిలోని బంధం చెరువులను హన్మకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య, వరంగల్ పోలీసు కమిషనర్ అంబర్ కిషోర్‌ఝా సందర్శించి నిమజ్జనానికి తీసుకోవాల్సిన చర్యల విషయమై అధికారులకు ఆదేశాలిచ్చారు. నిమజ్జనం సంద ర్భంగా సరిపోనూ క్రేన్‌లతో పాటు తెప్పలను సిద్ధం చేశారు. మంచినీటి వసతి, హైమాస్ట్ లైటింగ్‌తో పాటు, బారికేడ్స్ ఏర్పాట్లు చేశారు. జెసిబిలు, హైడ్రాలు, క్రేన్‌లను ఏర్పాటు చేసి వినాయకులను సునాయసంగా నిమజ్జనం చేయడానికి ప్రత్యేక సౌకర్యాలను కల్పించారు. గజ ఈతగాళ్లను కూడా ఏర్పాటు చేశారు. విద్యుత్ నిరంతర సరఫరా వుండేలా చర్యలు తీసుకున్నారు. జనరేట్లను సైతం ముందస్తు జాగ్రత్తగా ఏర్పాటు చేయడం గమనార్హం. మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో నిజాం చెరువులో గణేష్ నిమజ్జనానికి అన్ని ఏర్పాట్లు చేశారు. జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్, ఎస్పీ సుధీర్ ఆర్ కేకన్ ఏర్పాట్లను పర్యవేక్షించారు. జనగామ జిల్లా కేంద్రంలో గణేష్ నిమజ్జనోత్సవానికి సంబంధించి లింగాల ఘనపురంలోని నెల్లుట్ల చెరువు వద్ద అన్ని ఏర్పాట్లు చేశారు. జనగామ కలెక్టర్ రిజ్వాన్ భాషాషేక్, వరంగల్ పోలీసు కమిషనర్ అంబర్ కిషోర్‌ఝా, డీసీపీ రాజు మహేంద్రనాయక్ ఏర్పాట్లను స్వయంగా పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ములుగు జిల్లాలో ములుగు తోపుకుంట, చల్వాయిలోని గౌరారం చెరువు, గంగారం పంచాయతీ అన్నవరం పెద్ద చెరువు, మేడారం జంపన్నవాగు, ముళ్లకట్ట బ్రిడ్జి వద్ద వినాయక నిమజ్జనానికి పంచాయతీ కార్యదర్శులు అన్ని ఏర్పాట్లు చేశారు. కలెక్టర్ దినాకర ఆదేశాల మేరకు పంచాయతీ అధికారి నేతృత్వంలో అన్ని ఏర్పాటు జరిగాయి.

బంధం చెరువు వద్ద అరకొర ఏర్పాట్లు..

కాజీపేట బంధం చెరువులో నిమజ్జనానికి అరకొర ఏర్పాట్లు చేయడం విమర్శలకు తావిచ్చింది. చెరువులో కొంత మేరకు మాత్రమే గుర్రపు డెక్కను తొలగించారు. పెద్ద ఎత్తున గుర్రపు డెక్క పేరుకుపోయి వుండడంతో నిమజ్జనానికి ప్రతి బంధకంగా మారింది. బంధం చెరువు కట్టపై క్రషర్ చిప్స్ పోసి చేతులు దులుపుకున్నారు. నిమజ్జనానికి కట్టపైకి రావాల్సిన రహదారి సైతం అరకొర మరమ్మతులు చేశారు. గ్రేటర్ మున్సిపల్ అధికారులు గుర్రపు డెక్కను తొలగించడానికి కొనుగోలు చేసిన ఫ్లోటింగ్ ట్రాష్ కలెక్టివ్ మిషన్ మరమ్మతులకు నోచుకోకపోవడంతో ఈ చెరువు దయనీయ స్థితికి చేరింది.

జంపన్న చారిటబుల్ ట్రస్ట్, ఫౌండేషన్ ఆధ్వర్యంలో

శంకర కంటి ఆసుపత్రి సహకారంతో ఉచిత వైద్య పరీక్షలు

కంటి శుక్లాలు ఉన్నవారికి ఉచిత ఆపరేషన్లు

నవతెలంగాణ-ములుగు

హైదరాబాద్ టాప్ కార్పొరేట్ హాస్పిటల్లో ఒకటైన శంకర కంటి ఆసుపత్రి తో ఉచితంగా కంటి ఆపరేషన్లు చేయించుటకు ఆసుపత్రి యాజమాన్యంతో చర్చలు జరిపామని జంపన్న చారిటబుల్ ట్రస్ట్, ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 29 న ములుగులో ఉచితంగా కంటి పరీక్షలు చేస్తున్నట్లు ట్రస్టు నిర్వాహకులు భూక్యా జంపన్ననాయక్ ఆదివారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హైదరాబాద్ నుండి డాక్టర్ల బృందం వచ్చి అదే రోజు ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం 1గంట వరకు పరీక్షలు చేయనున్నట్టు పేర్కొన్నారు. కంటి



పరీక్షల్లో ఎవరైతే కంటి సమస్యతో బద పడుతున్నారో వారి కి షుగర్ , బీపీ మొదలగునవి పరీక్షలు చేసి నర్మల్‌గా ఉన్న వారిని గుర్తిస్తారని తిరిగి వారిని హైదరాబాద్ కు కంటి ఆసుపత్రికి తీసుకువెళ్లి పూర్తిగా ఉచితంగా బస్సు, ఆపరేషన్, భోజన సదుపాయం కల్పించనున్నట్టు తెలిపారు. ఒకవేళ మీరు చేయించుకోవాలనుకుంటే 20 నుండి 30 వేల వరకు ఖర్చు రావచ్చునని, కానీ జంపన్న చారిటబుల్ ట్రస్ట్ ద్వారా పూర్తి ఉచితంగా ఆపరేషన్లు చేయించబడునన్నారు. కంటి సమస్యలు ఉన్నవారు తపనిసరిగా ముందుగ జంపన్న ట్రస్ట్ ఆఫీస్‌లో పేరు నమోదు చేసుకోవాలని సూచించారు. ఆధార్ కార్డ్, రేషన్ కార్డ్ తీసుకురావాలన్నారు. ఫోన్‌లో కూడా పేరు నమోదు చేసుకోవచ్చని తెలిపారు. కంటి సమస్య ఉన్న వారిలో 100 మందిలో 90 మందికి కంటి పొర (శుక్ల) సమస్య ఉంటుందన్నారు.

అత్యాచారానికి గురైన మహిళకు న్యాయం చేయాలని..

పోలీస్‌స్టేషన్ ముందు గ్రామస్తుల ధర్నా

నిలిచిపోయిన రాకపోకలు

డీఎస్పీ రవీందర్ హామీతో ఆందోళన విరమించిన గ్రామస్తులు

నవతెలంగాణ-ములుగు (వెంకటాపూర్)

మహిళపై అదే గ్రామానికి చెందిన ఒక వ్యక్తి (మాదం శివకుమార్) అత్యాచారయత్నం చేసి మూడు రోజుల దాటినప్పటికి పోలీసులు చర్యలు తీసుకోక పోవడంతో న్యాయం చేయా లంటూ గ్రామస్తులంతా వెంకటాపూర్ పోలీస్‌స్టేషన్ ముందు ధర్నా చేశారు. వెంకటా పూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని



భూపాలపల్లి మండలం పెరకపల్లి గ్రామానికి చెందిన 60ఏళ్ల మహిళపై ఈనెల 11న అదే గ్రామానికి చెందిన ఒక వ్యక్తి (మాదం శివకుమార్) అత్యాచారానికి పాల్పడ్డాడని, ఈ నెల 12న నిందితునిపై చర్యలు తీసుకోవాలని బాధితురాలితో పాటు కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. అయినా పోలీసు అధికారులు పట్టించుకోక పోవడంతో ఆదివారం జిల్లా ఎస్పీ శబరీష్‌ను కలిసేందుకు వివిధ వాహనాలలో తరలి వెళుతున్న గ్రామస్తులను పోలీసులు మండల కేంద్రంలోని తాళ్లపాడు వద్ద అడ్డగించారు. దీంతో ఆగ్రహం చెందిన గ్రామస్తులు వెంకటాపురం పోలీస్‌స్టేషన్ ముందు ధర్నాకు దిగారు. నిందితుడు గ్రామంలో తిరుగుతూ ఎవరైనా సాక్ష్యం చేస్తే చంపేస్తానంటూ భయభ్రాంతులకు గురి చేస్తుంటే పోలీసులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని వారు ఆరోపిస్తూ ఆందోళన వ్యక్తం చేశారు. వెంకటాపురం ఎస్సై జక్కుల సతీష్ గ్రామస్తులతో మాట్లాడినప్పటికీ గ్రామస్తులు ససేమిరా ఆనడంతో సంఘటన స్థలానికి ములుగు డీఎస్పీ రవిందర్, సీఐ శంకర్ చేరుకొని గ్రామస్తులతో మాట్లాడారు. న్యాయం చేయకపోతే ఇక్కడినుండి కదిలేది లేదని చెప్పడంతో భాధితురాలు, కుటుంబసభ్యులు, పెద్ద మనుషులను ఎస్పీ దగ్గరకు వెళుతుంటే ఎస్సై సతీష్‌తో పాటు పోలీసులు అడ్డగించి పోలీస్ స్టేషన్కు తరలించడం ఏంటని వారు ప్రశ్నించారు. న్యాయం కోసం ఎస్పీని కలిసేందుకు వెళ్లడం తప్పా అంటూ వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇట్టి విషయమై ములుగు సీఐ శంకర్‌ను వివరణ కోరగా ఈ నెల 12న కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేస్తే కేసు నమోదు చేశామన్నారు. నిందితున్ని 48 గంటల్లోగా అరెస్ట్ చేస్తామని వెల్లడించారు.

వైద్య కళాశాల ప్రారంభానికి హాజరు కండి

నియోజకవర్గానికి రాకతో
మరింత అభివృద్ధి
సీఎం రేవంత్‌రెడ్డికి 'పెద్ది' లేఖ..

నవతెలంగాణ-నర్సంపేట

వైద్య కళాశాల ప్రారంభానికి హాజరు కావాలని సీఎం రేవంత్ రెడ్డికి మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఆదివారం సీఎం రేవంత్‌రెడ్డికి పంపించిన లేఖను పత్రికలకు విడుదల చేశారు. స్వరాష్ట్ర స్వప్నం సాకారం తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి నిరంతరానికి బాట వేసిందన్నారు. పోరాడి తెచ్చుకొన్న రాష్ట్రంలో ప్రజల ఆశలు నెరవేర్చడానికి విద్యార్థుల భవిష్యత్‌ను బంగారుమయంగా తీర్చిదిద్దే క్రమంలో తాను శాసన సభ్యుడిగా కేసీఆర్‌తో ఉద్యమకాలం నుంచి అనుబంధంతో నర్సంపేటకు మెడికల్ కళాశాలను మంజూరు చేయించానని తెలిపారు. రూ.183 కోట్లతో నిర్మాణం చేపట్టిన కళాశాలకు ఇటివల ఎన్ఎంసీ అనుమతి ఇచ్చిందని ఫలితంగా ఈ యేడాది 50సీట్లతో కళాశాలలో తరగతులు నిర్వహించడం శుభ సూచకమన్నారు. నియోజకవర్గ



ప్రజలకు విద్యా పరంగా అత్యంత గౌరవాన్ని తెచ్చిపెట్టిందని సంతృప్తి వ్యక్తం చేశారు. నర్సంపేటలో అన్ని రకాల రెసిడెన్సియల్ విద్యా సంస్థలు అందుబాట్లో ఉన్నాయని, ఎంబీఏ, ఎంసీఏ ఇంజనీరింగ్ కళాశాలలు, బీఈడీ, ఎంఈడీ కళాశాలలతో పాటు స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌లు, అత్యున్నత ప్రమాణాలతో గుర్తింపు కలిగిన డిగ్రీ కళాశాల ఉండి ఎడ్యూకేషన్ హబ్‌గా విరాజి ల్లుతుందని పేర్కొన్నారు. వైద్య విద్య కూడా విస్తరిస్తే వంద శాతం విద్యా సంస్థలకు నిలయంగా నర్సంపేట నిల్వనుందన్నారు. మెడికల్ కళాశాల ప్రణాళికలో నర్సింగ్ కళాశాల మంజూరైందన్నారు. భవన సముదాయాలు ఇతర మౌళిక సౌకర్యాలకై నాడు జీవో 83 ద్వారా రూ.183 కోట్ల మంజూరు అయ్యాయని ఎన్‌హెచ్‌ఎం నిధులకై 60 శాతం కేంద్రం, 40 శాతం రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వాల్సి ఉంటుందని తెలిపారు. కళాశాల సహాయ సిబ్బంది నియామాకంలో అవకతవకలు చోటు చేసుకు న్నాయని దీనిపై విచారణ చేపట్టేలా జిల్లా కలెక్టర్‌కు ఆదేశాలు ఇస్తారని ఆశిస్తున్నామన్నారు. కళాశాలకు స్థలం కేటాయింపుకు రైతులకు నష్టపరిహారం అందజేసిన ప్రముఖ పారిశ్రామికవేత్త దొడ్డ మోహన్ రావును పెద్ద మనస్సుతో ఆహ్వానించి సరిదైన గౌరవాన్ని ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. భూసేకరణకు సహకరించిన రైతు కుటుంబాలకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించి గౌరవించు కోవాలన్నారు. జాతీయ స్థాయి విద్యా సంస్థగా నిలువనున్న కళాశాల ప్రారంభానికి సీఎంగా ముఖ్య అతిథిగా రావడం గౌరవ ప్రదంగా ఉంటుందని, తద్వారా అనేక సమస్యలకు పరిష్కారం దొరు కుతుందని ప్రజలు ఆశిస్తున్నారని ఈ లేఖలో పెద్ది పేర్కొన్నారు.

మోడల్ స్కూల్ ఉపాధ్యాయుల బదిలీలు హర్షనీయం

ఎస్టీయు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు
శిరుప సతీష్ కుమార్, ఏళ్ల మధుసూదన్

నవతెలంగాణ-ములుగు

ఇటీవలే ప్రభుత్వ, స్థానిక సంస్థల ఉపాధ్యా యులకు బదిలీలు, పదోన్నతులను విజయవంతంగా నిర్వహించిన రాష్ట్ర ప్రభుత్వం మోడల్ స్కూల్ ఉపాధ్యాయుల బదిలీలను కూడా విజయవంతంగా చేపట్టి నిరూపించుకోవడం హర్షణీయమని ఎస్టీయు ములుగు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు శిరుప సతీష్





కుమార్, ఏళ్ల మధుసూదన్ అన్నారు. ఆదివారం వారు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని మోడల్ స్కూల్‌లలో పనిచేసిన ఉపాధ్యాయులను బదిలీలు చేసిన ప్రభుత్వం వారి అపరిష్కృతంగా ఉన్న సమస్యలను కూడా వెంటనే పరిష్కరించాలని కోరారు. ఉపాధ్యాయుల, ఉద్యోగులకు సంబం ధించిన కరువు భత్యం, పేరివిజన్ కమిషన్‌కు సంబంధించిన అపరిష్కృతంగా ఉన్న అనేక సమ స్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. సమగ్ర శిక్ష పథకం కింద పని చేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేయడం లేదా వారికి మినిమం టైం స్కేలును వర్తింపజేయాలని కస్తూరిబాగాంధీ బాలిక విద్యాలయంలో పని చేస్తున్న ఉపాధ్యాయుల సమస్యలను కూడా వెంటనే పరిష్కరించాలని కోరారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
6
హనుమకొండ
సోమవారం సెప్టెంబర్ 16, 2024



అపార్ట్మెంట్ సభ్యులకు సన్మానం

నవతెలంగాణ -హనుమకొండ చౌరస్తా

గ్రేటర్ కార్పొరేషన్ పరిధిలో మట్టి వినాయకులు పెట్టిన ద్వారకా అపార్ట్మెంట్ ఎస్బీహెచ్ కాలనీ నిర్వాహకులను ఆదివారం ఘనంగా సన్మానించారు. జిల్లా అపార్ట్మెంట్ అధ్యక్షులు రెంటాల కేశవరెడ్డి, ప్రధాన కార్యదర్శి నడుముల విజయ్ కుమార్, రాజ్ కుమార్, జిల్లా అపార్ట్మెంట్ అధ్యక్షులు రెంటాల కేశవరెడ్డి, సలహాదారులు గుర్రాల ప్రభాకర్ రెడ్డి పాల్గొని మాట్లాడారు. పర్యావరణ పరిరక్ష కోసం మట్టి వినాయకులను పెట్టిన అపార్ట్మెంట్ నిర్వహకులను అభినందించారు. ప్రశాంతంగా వినాయక నిమ్మజ్జనం కార్యక్రమం నిర్వహించుకోవాలని అన్నారు. ప్రజలందరూ పోలీసులకు సంహకరించాలని కోరారు.



మరిన్ని సేవలందిస్తాం : హేమోఫిలియా సొసైటీ

నవతెలంగాణ -నయీంనగర్

హేమోఫిలియా బాధితులకు భవిష్యత్‌లో మరిన్ని సేవలందిస్తామని రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ డాక్టర్ పి విజయ్‌చందర్‌రెడ్డి అన్నారు. ఆదివారం హనుమకొండలో హేమోఫిలియా వరంగల్ సొసైటీ 25వ వార్షికోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా నోవస్ హార్డ్ డిస్క్ కంపెనీ ఆధ్వర్యంలో ఇంటాస్ ఫార్మా ద్వారా 100 మందికి మందులు అందజేశారు. అనంతరం నేషనల్ హెల్త్ మిషన్ ఎంజీఎం హాస్పిటల్ కో-ఆర్డినేటర్ డాక్టర్ వైద్య గౌతమ్, వాగ్దేవి కాలేజీ ఆఫ్ ఫిజియోథెరపీ వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ జె చిరంజీవితో కలిసి ఆయన పాల్గొని మాట్లాడారు. హేమోఫిలియా బాధితుల కోసం అనేక రకాల అవగాహనా సదస్సులు ఏర్పాటు చేస్తున్నామన్నారు. డాక్టర్ల సూచనల మేరకు మందులు వాడితే హిమోఫిలియా నుంచి సాధారణ జీవితం గడపొచ్చన్నారు. వాగ్దేవి కాలేజీ ఆఫ్ ఫీజియోథెరపీ వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ జె చిరంజీవి మాట్లాడుతూ... హేమోఫిలియా బాధితులకు ఫిజియోథెరపీ కీలకం అన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ వరంగల్ వైస్ ప్రెసిడెంట్ నారెడ్ల శ్రీనివాస్, హేమోఫిలియా వరంగల్ సొసైటీ సెక్రటరీ డాక్టర్ సుమన్ కుమార్, ప్రెసిడెంట్ రమేష్ చందర్‌రావు, రెడ్ క్రాస్ సొసైటీ ఈసీ మెంబెర్ పుల్లూరి వేణుగోపాల్, ఇంటాస్ ఫార్మా కంపెనీ మేనేజర్‌లు పాల్గొన్నారు.

ఆలయ అభివృద్ధికి రూ.60 వేల విరాళం

రిటైర్డ్ డీఈని సన్మానించిన చైర్మన్ అర్చకులు

నవతెలంగాణ - శాయంపేట



శాయంపేట గ్రామానికి చెందిన పీఆర్ రిటైర్డ్ డిప్యూటీ ఇంజనీర్ వలపదాసు విజయ్‌కుమార్- సౌందర్య దంపతులు ఉద్యోగరీత్య హనుమకొండలో స్థిరపడ్డారు. అయినప్పటికీ పుట్టిన ఊరుపై మమకా రంతో కాకతీయుల కాలంలో నిర్మించిన శ్రీ మత్స్యగిరి స్వామి ఆలయ అభి వృద్ధికి రూ.60,000తో ఆలయంలో గ్రానైట్ వేయించారు. ఆదివారం పనులు పూర్తి కావడంతో ఆలయ అభివద్ధికి సహకరించిన విజయ్ కుమార్ ను ఆలయ కమిటీ చైర్మన్ సామల బిక్షపతి, ఆలయ అర్చకులు ఆరుట్ల కృష్ణ మాచార్యులు సత్కరించారు. విజయ్‌కుమార్ స్ఫూర్తితో దాతలు ముందుకు వచ్చి సహకరించాలని కోరారు.

ఉచిత ఆరోగ్య శిబిరం

నవతెలంగాణ-ఎల్కతుర్తి

మండలంలోని దామెర గ్రామంలో ఆదివారం వరంగల్ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ ఆవరణలో ఉచిత ఆరోగ్య శిబిరం ఏర్పాటు చేశారు. డాక్టర్ రాందేవ్ రెడ్డి, జనరల్ సర్జన్ డాక్టర్ నరసింహ రెడ్డి, జనరల్ గైనకాలజిస్ట్ డాక్టర్ శ్రీకాంత్, జనరల్ ఫిజీషియన్ డాక్టర్ బి యాకోబ్, ఎమ్మెస్ ఆర్థోపెడిక్ డాక్టర్ జి వేణుగోపాల్, ఫిజీషియన్ డాక్టర్లు పాల్గొని దాదాపు 300మందిని పరీక్షించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.

వినాయకుడిని దర్శించుకున్న హనుమకొండ టీఎన్జీఓస్



నవతెలంగాణ-సుబేదారి

ఉమ్మడి జిల్లాలోనే ఎత్తైన 40అడుగుల ఎల్లంబజార్ వినాయకుడిని హనుమకొండ జిల్లా టీఎన్జీఓస్ యూనియన్ అధ్యక్షులు ఆకుల రాజేందర్, ఇతర నేతలు దర్శించుకొని ఘనంగా పూజలు చేశారు. ఈ సందర్భంగా ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు, ప్రజలు సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. ఉమ్మడి జిల్లాలోనేఎత్తైన వినాయకుడిని ప్రతిష్ఠించి ఉత్తమ గణపతి పురస్కార్‌కు ఎంపికై బహుమతి పొందిన ఆకుల సంజీవ్ ను ఆయన అభినందించారు. సొంత ఖర్చులతో కార్యక్రమాలు చేపట్టి వినాయ కమిటీలకు ఆకుల సంజీవ్ ఆదర్శంగా నిలిచాడని పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా శ్యామ్ సుందర్,మోయిజ్, లక్ష్మి ప్రసాద్, రాజమౌళి, భగవన్‌రెడ్డి, రామ్‌ప్రసాద్, ప్రణయ్, పృథ్వి, వెంకన్న,శ్రీనివాస్, మల్లేశం, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

యూత్ అసోసియేషన్ సేవాభావం

రోడ్డు గుంతలు పూడ్చివేత

నవతెలంగాణ-వేలేరు



వేలేరు మండలం కమ్మరిపేట గ్రామంలో కొంతకాలంగా రోడ్డు గుంతలమయంగా మారి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కమ్మరిపేట గ్రామ స్వతంత్ర యూత్ అసోసియేషన్ కమిటీ స్పందించి రోడ్డుపై ఉన్న గుంతల్ని కాంక్రీట్ వేసి పూడ్చారు. ఈ కార్యక్రమంలో యూత్ అధ్య క్షులు జోడుముంతల అఖిల్, ఉపాధ్యక్షులు కందారపు ప్రవీణ్, ప్రధాన కా ర్యదర్శి జోడుముంతల హర్షిత్,సంయుక్త కార్యదర్శి జోడుమంతల అఖిల్, కోశాధికారి సద్వాల శివశంకర్,ఉప కోశాధికారి జోడుముంతల రిత్విక్ రోషన్, సోషల్ మీడియా ఇన్‌చార్జి కర్రె ప్రభు కుమార్, గూటం లోకేష్ వర్మ, జోడుముంతల రోహిత్, ఎడ్ల చరణ్,శివమణి, నితిన్,జోడుముంతల శశి కుమార్, వంశీ, సిద్దార్థ, శ్రావణ్, జస్వంత్,పబ్బోజు నాగరాజు, గద్ద నవీన్, గడమల్ల ఉదయ్, చిలుపూరి పవన్, కందారపు అనిల్, గ్రామ పంచాయతీ సెక్రెటరీ సౌజన్య, మహేందర్, మురావత్ బిక్షపతి, జోడు ముంతల నవీన్ తదితరులు పాల్గొన్నారు.

వరంగల్ ఎన్ఐటీలో ఘనంగా ఇంజనీర్స్ డే వేడుకలు

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ



వరంగల్ ఎన్ఐటీ పూర్వ విద్యార్థుల సంఘం, వరంగల్ చాప్టర్ ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం అంబేద్కర్ లెర్నింగ్ సెంటర్‌లో ఇంజనీర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రొఫెసర్ పులి రవి కు మార్, చంద్రగిరి శ్రీనివాస్, ప్రొఫెసర్ ఆనంద్ కిషోర్, ప్రొఫెసర్ వేణు వినోద్, వరంగల్ చాప్టర్ ప్రతినిధులు కార్యక్రమాన్ని కోఆర్డినేట్ చేశారు. ముఖ్య అతిథిగా ఎన్ఐటీ వరంగల్ మాజీ ప్రొఫెసర్ పాండురంగా రావు హాజరయ్యారు. భారతరత్న, ప్రొఫెసర్ ఎం విశ్వేశ్వరయ్య చిత్రపటానికి నివాళులర్పించారు. ఎన్ఐటీ వరంగల్ పూర్వ విద్యార్థుల సంఘం వరంగల్ చాప్టర్ అధ్యక్షుడు ప్రొఫెసర్ పులి రవికుమార్ అతిథులకు స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు. ఎన్ఐటి వరంగల్ పూర్వ విద్యార్థుల సంఘం, వరంగల్ చాప్టర్ కార్యదర్శి చంద్రగిరి శ్రీనివాస్ ఇంజినీరింగ్ ప్రాముఖ్యతపై ప్రసంగించారు. ఇటీవల వరదల నుండి పాఠాలు అనే అంశంపై సివిల్ ఇంజినీరింగ్ హెడ్ ప్రొఫెసర్ వెంకట రెడ్డి ప్రసంగించారు. కాకతీయ వారసత్వం ప్రచారంలో ఎన్ఐటీ వరంగల్ పాత్ర అనే అంశంపై ప్రొఫెసర్ పాండురంగారావు ప్రసంగించారు. ఈ సంస్థలోని ఇంజనీర్లు కాకతీయ వారసత్వం నుండి ఎంతో నేర్చుకోవచ్చు, సహకారం అందించగలరని అన్నారు. ప్రాక్టికల్ లెర్నింగ్‌పై ఇంజినీర్లు దృష్టి సారించాలని కోరారు.

ప్రమాదకరంగా తాత్కాలిక రోడ్డు

వరద ప్రవాహం తగ్గినా తట్టెడు మట్టి పోయని వైనం

నవతెలంగాణ నడికూడ



మండలంలోని కంఠాత్మకూర్ గ్రామ శివారు నాలామాటు వాగు నూతన బ్రిడ్జి కోసం బ్రిడ్జిని తొలగించి తాత్కాలిక రోడ్డు వేయడం జరిగింది. కొన్ని రోజుల క్రితం కురిసిన వర్షాలకు తాత్కాలిక రోడ్డు కొట్టుకు పోవడంతో ప్రయా ణికులు ఇబ్బందిపడ్డారు. జిల్లా కలెక్టర్ ప్రావీణ్య స్పందించి తాత్కాలిక రోడ్డును పరిశీలించి వెం టనే మరమ్మత్తులు చేసి ప్రయా ణికులకు ఎలాంటి ఇబ్బందులు కలగ కుండా పనులు ప్రారంభించాలని ఆదేశాలు జారీ చేశారు. అనంతరం కాంట్రాక్టర్ వరద వెళ్లే కొంతమేరకు పైపులు వేసి పైనుండి సీసీ పోశారు. మళ్లీ కురిసిన వర్షాలకు సీసీ రోడ్డు కొంతమేరకు బాగానే ఉన్నా ఇరువైపులా వరద ప్రవాహానికి మట్టి కొట్టుకపోయి కనీసం ప్రజలు దాటలేని పరిస్థితి నెలకొంది. వాగు అవతల వ్యవసాయ భూములు ఉన్న రైతులు అలాగే గౌడ సోదరులు కంటాత్మకూరు నుండి వ యా నడికూడ, శనిగరం, గూనుపర్తి మీదుగా దా దాపు 15 కిలోమీటర్ల దూరం తిరిగి ప్రతిరోజు వ్యవ సాయ పనులకు వెళ్తున్నారు. వరద ప్రవాహం తగ్గ డంతో ఇంత దూరం తిరగడం ఇబ్బందికరంగా ఉందని, కొంతమేరకు చదును చేశారు. ఇప్పటికైనా భారీ కోతకు గురైన రోడ్డుతో ఎలాంటి ప్రమాదాలు జరగకముందే సంబంధిత అధికారులు చొరవ తీసుకొని మరమ్మతులు చేపట్టాలని ప్రయాణికులు, రైతులు, గౌడ కులస్తులు కోరుతున్నారు.

మహెూన్నత వ్యక్తి, భారతరత్న మోక్షగుండం విశ్వేశ్వరయ్య

- ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

నవతెలంగాణ -హనుమకొండ చౌరస్తా



సాంకేతిక రంగంలో విప్లవాలు సృష్టించి దేశ గౌరవాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన మహెూన్నత వ్యక్తి భారతరత్న మోక్షగుండం విశ్వేశ్వరయ్య అని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి అన్నారు. ఇంజనీర్స్ డే మోక్షగుండం విశ్వశ్వరయ్య జయంతి సందర్భంగా ఆదివారం హనుమకొండలోని వరంగల్ జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయంలో ఇంజనీర్ అధికారులతో కలిసి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మహా నగర అభివద్ధిలో భాగస్వామ్యం అవుతున్న ఇంజనీర్లకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ రాష్ట్ర పాలకమండలి సభ్యులు ఈవి శ్రీనివాస్‌రావు, ధర్మ శ్రీనివాస్‌రెడ్డి, ఏ కృష్ణారావు, ఏతాలు శంకరయ్య, ఇజిగిరి, సంఘ నాయకులు చంద్రశేఖర్, శ్రీనివాస్ రావు, రిటైర్డ్ ఇంజనీర్లు శ్రీనివాస్‌రావు, వెంకట్ రెడ్డి, సహచరులు తదితరులు పాల్గొన్నారు.

సెప్టెంబర్ 17న తెలంగాణ సాయుధ పోరాట వార్షికోత్సవ సభ

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎం చుక్కయ్య

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ



సెప్టెంబర్ 17న నిర్వహించే తెలంగాణ సాయుధ పోరాట వార్షికోత్సవ సభను జయ ప్రదం చేయాలని సీపీఐ(ఎం) హనుమకొండ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం చుక్కయ్య పిలుపునిచ్చారు. కాజీపేట సెంటర్‌లో ఆదివారం జంపాల రమేష్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అంబేద్కర్ భవనం ముందు గిరిజన కమ్యూనిటీ హాల్‌లో సభ నిర్వహిస్తున్నామని అన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వాస్తవ చరిత్రను ప్రజలందరికీ తెలియజేసేందుకు ఈ సభను నిర్వహిస్తున్నామని అన్నారు. ప్రపంచం గర్వించదగ్గ మహత్తర సాయుధ పోరాటాన్ని నేడు చరిత్రను వక్రీకరించి హిందూ ముస్లిం సమస్యగా పాలకవర్గాలు ప్రచారం చేస్తున్నాయని, అన్నారు. భూమికోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో సాగిన మహత్తర సాయుధ పోరాటం నాలుగువేల మంది కమ్యూనిస్టు నాయకులు, కార్యకర్తలు ప్రాణ త్యాగం చేసి నాలుగు లక్షల ఎకరాల భూమిని పేద ప్రజలకు పంచారని అన్నారు. అనేక వేల గ్రామాలను భూస్వాముల కబంధహస్తాల నుండి విముక్తి చేసినట్టు గుర్తు చేశారు. ప్రజానీకం ఏకమై సాగించిన మహెూత్తర సాయుధ పోరాటాన్ని నేడు వక్రీకరిస్తూ, బిజెపి, ఆర్ఎస్ఎస్‌లు రెచ్చగొడుతున్నాయన్నారు. విలీనమా, విమోచన, విద్రోహమా అన్న చర్చ సాగుతున్నదన్నారు. ఇలాంటి తరుణంలో వాస్తవ చరిత్రను వివరించేందుకు వార్షికోత్సవ సభ నిర్వహిస్తున్నామని అందరూ హాజరై జయప్రదం చేయాలని కోరారు. సభకు పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీర భద్రం హాజరవుతారని అన్నారు. కాజీపేట మండలం పార్టీ శ్రేణులను తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పార్టీ మండల కమిటీ సభ్యులు ఓరుగంటి సాంబయ్య, బి ఇందిరా, నాయకులు విమల, అనిత, ఎండీ అలీ, పి.సర్వయ్య తదితరులు పాల్గొన్నారు.

కిట్స్‌లో ముగిసిన టేబుల్ టెన్నిస్ టోర్నమెంట్-2024

నవతెలంగాణ -హసన్‌పర్తి



వరంగల్ కిట్స్‌లో టేబుల్ టెన్నిస్ టోర్నమెంట్-2024 రెండు రోజుల టేబుల్ టెన్నిస్ టోర్నమెంట్-2024 విజయవంతమైంది. వరంగల్ పోలిస్ కమిషనరేట్, టాస్క్ ఫోర్స్ ఏసీపీ మధుసూదన్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. 19వ శతాబ్దం చివరలో, టేబుల్ టెన్నిస్ ఇంగ్లాండ్‌లో మొదటిసారి కని పించిందని తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ అశోక రెడ్డి మాట్లాడుతూ టేబుల్ టెన్నిస్ మెదడును పదునుగా ఉంచుతుంది, మానసిక ధృఢత్వాన్ని మెరుగుపరుస్తుందన్నారు. అండర్-11, అండర్-13, అండర్-15, అండర్-17, అండర్ 19 బాల బాలికలకు, పురుషుల, మహి ళలకు టేబుల్ టెన్నిస్ పోటీలు, క్రీడాకారులకు సిం గిల్స్, డబుల్స్ పోటీలు నిర్వహించారు. కార్యక్రమం ముగింపు సందర్భంగా బహుమతులు, ట్రోఫీలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా డబ్ల్యుడీటీటీఏ అధ్యక్షుడు, కిట్స్ వరంగల్ మేనేజ్‌మెంట్ సభ్యులు ఆకారపు హరీష్, గౌరవ అతిథిగా కిట్స్‌డబ్ల్యు అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్, తెలంగాణ రాష్ట్ర డబ్ల్యుడిటిఏ ప్రధాన కార్యదర్శి ప్రొఫెసర్ పింగిళి రమేష్ రెడ్డి, గౌరవ అతిథిగా డబ్ల్యుడిటిటిఏ ఉపాధ్యక్షులు సునీల్ కుమార్, డబ్ల్యు డిటిటిఏ ప్రధాన కార్యదర్శి, ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగాధిపతి డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి, కార్యవర్గ సభ్యు లు, ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగం ఫాకల్టీ, మహేష్, వెంకటస్వామి, హెడ్స్, డీన్లు, అధ్యాపకులు, సిబ్బంది, అసోసియేట్ ప్రొఫెసర్ ఆఫ్ కెమిస్ట్రీ, పిఆర్ఓ డాక్టర్ డి ప్రభాకరా చారి పాల్గొన్నారు.

గణేష్ నిమజ్జనం శాంతియుతంగా జరుపుకోవాలి : సీఐ ప్రవీణ్‌కుమార్

నవతెలంగాణ-ధర్మసాగర్



ప్రజలు శాంతియుత వాతావరణంలో గణేష్ నిమజ్జనం జరుపుకోవాలని స్థానిక సీఐ ప్రవీణ్ కుమార్ సూచించారు. గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భా గంగా వినాయక నిమజ్జనం సందర్భంగా ఎలాంటి డీజేలు పెట్టకూడదని తెలి యజేశారు.ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరిగినా బాధ్యత అట్టి వినా యక మండలి కమిటీ నిర్వాహకులదే అన్నారు. నిమజ్జన ఊరేగింపులో భాగంగా పోలీస్ వారికి సహకరించాలని అన్నారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే చట్టపర చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మండల ప్రజలు పోలీసు వారికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

డీజే పర్మిషన్ లేదు : ఎస్సై ప్రమోద్ కుమార్

నవతెలంగాణ - శాయంపేట



మండల వ్యాప్తంగా నేడు నిర్వహించనున్న గణేష్ నిమజ్జన శోభాయాత్ర లకు డీజే పర్మిషన్ లేదని ఎస్సై సిహెచ్ ప్రమోద్ కుమార్ డీజే యజమాన్యాలకు సూచించారు. శాయంపేట పోలిస్ స్టేషన్‌లో ఆదివారం డీజే ఓనర్స్‌కు ఎస్ఐ ప్రమోద్ కుమార్ కౌన్సిలింగ్ ఇచ్చారు. గణేష్ శోభాయాత్రలకు డీజే పెడితే సీజ్ చేసి చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

నిమ జ్జన ప్రదేశాన్ని పరిశీలన

మండలంలోని పత్తిపాక ప్రగతిసింగారం గ్రామాల మధ్య చలివాగు బ్రిడ్జి వద్ద చేపట్టనున్న గణేష్ నిమజ్జన ప్రదేశాన్ని ఆదివారం తహసిల్దార్ కల్వల సత్యనారాయణ, ఎస్సై ప్రమోద్ కుమార్ సందర్శించి పరిశీలించారు. హైమస్ లైట్లు ఏర్పాటు చేయాలని పంచాయతీ కార్యదర్శిని ఆదేశించారు. గణేష్ ప్రతిమల నిమజ్జన పూర్తయ్యేంతవరకు అప్రమత్తంగా ఉండాలని అన్నారు.

ఎర్రజెండా నీడలోనే తెలంగాణ సాయుధ పోరాటం : సీపీఐ

నవతెలంగాణ - శాయంపేట

ఎర్రజెండా నీడలోనే తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం జరిగిందని, దీనిపై సర్వహక్కులు సిపిఐకే దక్కుతాయని సీపీఐ జిల్లా కార్యదర్శి కె భిక్షపతి అన్నారు. మండల కేంద్రంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట 76వ వారోత్సవాలు ఆదివారం మండల కార్యదర్శి బత్తిని సదానందం, మండల సహాయ కార్యదర్శి అనుకారి అశోక్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా నాయకులు, కార్యకర్తలు, గుడిసె వాసులు ఎర్ర జెండాలు చేత పట్టి డప్పు చప్పుల నడుమ అంబేద్కర్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం సాయుధ పోరాటయోధులు, సీపీఐ నాయకులు, అమరజీవి అనుకారి దామోదర్ స్థూపం వద్ద ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ముదిరాజు కమ్యూనిటీ భవనం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం జరిగిన వార్షికోత్సవ సభలో బిక్షపతి పాల్గొని మాట్లాడారు. నైజాం మూకల ఆగడాలను కమ్యూనిస్టుల నాయకత్వంలో ఆంధ్ర మహాసభ ఏర్పాటు చేసి వీరోచిత పోరాటాలు చేశారన్నారు. 10 లక్షల ఎకరాల భూమిని ప్రజలకు పంచడం జరిగిందని గుర్తు చేశారు. అమరుల పోరాట ఫలితంగా 1948 సెప్టెంబర్ 17న హైదరాబాద్ సంస్థానాన్ని భారతదేశంలో విలీనం చేయడం జరిగిందన్నారు. పటేల్ సైన్యం చర్యల వల్ల కాదని అన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం హిందువులకు వ్యతిరేకంగా జరిగిందని, బీజేపీ దొంగ మాటలు మాట్లాడుతుందన్నారు. హైదరాబాదులో స్మృతివనం ఏర్పాటు చేయాలని, పోరాట యోధుల విగ్రహాలు ట్యాంక్ బండ్ పై ప్రతిష్ఠించాలని, పాఠ్యపుస్తకాల్లో తెలంగాణ సాయుధ పోరాట చరిత్ర ముద్రించాలని, సెప్టెంబర్ 17న అధికారికంగా తెలంగాణ విలీన దినోత్సవంగా ప్రకటించి జరపాలని డి మాండ్ చేశారు. అనంతరం అనుకారి దామోదర్ భార్యను సత్కరించారు. జిల్లా సహాయ కార్యదర్శి తోట బిక్షపతి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఆదరి శ్రీనివాస్, నదునూరి అశోక్, స్టాలిన్, జిల్లా నాయకులు కొట్టేపాక రవి, నాయకులు గుంటి రాజేందర్, ఎండి అంకుషావలి, గౌసియా, ఓల్లాల రమేష్, శ్యామ్, గట్టయ్య, భూషణం, గుడిసె వాసులు పాల్గొన్నారు.

సీతారాం ఏచూరికి వ్యకాసా ఘన నివాళి



నవతెలంగాణ-ఎల్కతుర్తి

రాజకీయ ఉద్దండుడు సీపీఐ(ఎం) జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరికి వ్యవసాయ కార్మిక సంఘం(వ్యకాసా) ఆధ్వర్యంలో ఘన నివాళి అర్పించారు. మండల కేంద్రంలోని సుందరయ్యనగర్ కాలనీలో సీపీఐ(ఎం) కార్యాలయం వద్ద ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వ్యకాసా జిల్లా కార్యదర్శి గుమ్మడి రాజుల రాములు, రాష్ట్ర కమిటీ సభ్యురాలు అంబాల స్వరూప, లోకిని స్వరూప, బొల్ల శ్రీనివాస్, అంబాల మమత, సుమలత, షణ్ముఖం, సుందరయ్య నగర్ కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

నాయిని నీలిమ ప్రత్యేక పూజలు

నవతెలంగాణ -హనుమకొండ చౌరస్తా

హనుమకొండ కిషన్ పుర ఇందిరా కాలనీలో వెలసిన మహా గణపతి పూజ కార్యక్రమ వేడుకల్లో ఆదివారం వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి సతీమణి నీలిమారెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. స్థానిక ఉత్సవ కమిటీలు ఏర్పాటు చేసిన మహా అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొని అన్నదానం చేశారు.

నిరాశ్రయులకు గ్రామస్తుల చేయూత

నవతెలంగాణ - శాయంపేట

మండలంలోని సూర్యనాయక్ తండ గ్రామంలో జరుపుల బాలుకు చెందిన పెంకుటిల్లు ఇటీవల కురిసిన వర్షాలకు కూలిపోయింది. రోజు కూలి పని చేస్తేనే పూట గడిచే కుటుంబ నేపథ్యంలో ఇల్లు కూలిపోవడంతో దిక్కుతోచని స్థితిలో కుటుంబం ఉంది. తండా ప్రజలు గుర్తించి చలించిపోయారు. మాజీ సర్పంచ్ భూక్య రమేష్, బాలు కుటుంబాన్ని ఆదుకునేందుకు దాతల సహాయం కోరగా, గ్రామస్తులు స్పందించి రూ.25 వేల నగదు, క్వింటాల్ బియ్యం ఇచ్చారు. ఆదివారం ఆ కుటుంబాన్ని గ్రామస్తులు సందర్శించి ఆ మొత్తాన్ని బాలు కుటుంబ సభ్యులకు అందజేశారు. గ్రామస్తులకు బాలు కుటుంబ సభ్యులు ప్రత్యేక కతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ వస్రం, మాజీ ఎంపిటిసి రెడ్డి నాయక్, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు సుమన్, నాయకులు రవీందర్, జై, భాషా, సునీల్ పాల్గొన్నారు.

వృద్ధులకు పండ్లు పంపిణీ

నవతెలంగాణ - ఐనవోలు

పున్నేల్ క్రాస్ వద్ద ఆదివారం మజ్జిగ జయపాల్ తండ్రి మజ్జిగ వెంకట నర్సయ్య జ్ఞాపకర్థం కనకదుర్గ వృద్ధా ఆశ్రమంలో వృద్ధులకు దుప్పట్లు, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వారి కుటుంబ సభ్యులు, మజ్జిగ హైమ, సంజయ్ కుమార్, స్ఫూర్తి, విగ్నేశ్వర, సంఘము సభ్యులు, నర్ర నరేందర్, వెంకన్న, అశోక్, బీరయ్య, మురళి, శ్రీను, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

డీజేలు నిషేధం : ఆర్ సంతోష్ కుమార్

నవతెలంగాణ - ఆత్మకూరు.



ఆత్మకూరు మండల పరిధి వివిధ గ్రామాలలో నిమజ్జన కార్యక్రమంలో ఊరేగింపు సందర్భంగా డీజేలు వాడకూడదని ఆత్మకూరు ఇన్‌స్పెక్టర్ రాపల్లి సంతోష్ కుమార్ అన్నారు. నిబంధనలు బేఖాతరు చేసి డీజేలు పెడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గణేష్ నిమజ్జనం ఊరేగింపులో ప్రజలు సమన్వయం పాటించాలని కోరారు.

ఇద్దరిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు

నవతెలంగాణ - శాయంపేట

కులం పేరుతో దుర్భషలాడగా... సదరు బాధితుడు ఎస్సీ ఎస్టీ కమిషన్‌కు ఫిర్యాదు చేయగా కమిషన్ ఆదేశాల మేరకు ఇద్దరిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసినట్లు ఎస్సై సిహెచ్ ప్రమోద్ కుమార్ ఆదివారం తెలిపారు. మండలంలోని పత్తిపాక గ్రామానికి చెందిన దైనంపల్లి మల్లికార్జున్ 2021లో అదే గ్రామానికి చెందిన వంగ కొమరయ్య రైతు వద్ద 22 గుంటల వ్యవసాయ భూమిని కొనుగోలు చేశాడు. 2021 జనవరి 22న హద్దులు కూడా నాటించి ఇచ్చాడు. అదే రోజు అదే గ్రామా నికి చెందిన పక్క రైతులైన చల్లా సాంబరెడ్డి, చల్ల భాస్కర్ రెడ్డి అనే ఇద్దరు వ్యక్తులు ఇక్కడ నీకు భూమి ఎక్కడిది, రెడ్డి వాళ్ళ మధ్యలో భూముల కొం టావా అని కులం పేరుతో తిట్టి, కొమురయ్య నాటిన హద్దులను పీకి వేశారు. ఈ ఘటనపై బాధితుడు మల్లికార్జున్ ఎస్సీ ఎస్టీ కమిషన్‌ను సంప్ర దించాడు. ఎస్సీఎస్టీ కమిషన్ ఆదేశాల మేరకు ఇద్దరిపై ఎస్సీ ఎస్టీ అట్రా సిటీ కేసు నమోదు చేసినట్లు ఎస్సై ప్రమోద్ కుమార్ తెలిపారు.

గణపతి మండపాల్లో మంత్రి దుద్దిళ్ల దంపతుల ప్రత్యేక పూజలు

కేటీఆర్ వ్యాఖ్యల పట్ల మంత్రి శ్రీధర్ బాబు కౌంటర్



నవతెలంగాణ-మల్హర్‌రావు

లోక కళ్యాణార్థం గణపతి నవరాత్రుల్లో భాగంగా ప్రత్యేక గణపతి హెూమం ఆదివారం రాష్ట్ర ఐటీ పరిశ్రమలశాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు-శైలజ రామయ్యర్ దంపతులు నిర్వహించారు. రావుల చెరువుకట్ట గజానన సంస్థ 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా గణపతి నవరాత్రి ఉత్సవాల కార్యక్రమంలో వారు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మంత్రి మాట్లాడారు... మాజీ మంత్రి కేటీఆర్ ఎక్స్‌లో చేసిన వ్యాఖ్యలు చూస్తే ఎవరు తెలివితేటలు చూపిస్తునారో అర్థం అవుతుందన్నారు. బీఆర్ఎస్‌కు చెందిన ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ తాను బీఆర్ఎస్ ఎమ్మెల్యే అని వ్యాఖ్యానించినట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక ఇక్కడ ప్రజలందరూ తెలంగాణ ప్రజలేనని, వారందరినీ గౌరవిస్తామన్నారు. హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్‌ని అంతర్జాతీయస్థాయిలో పెద్ద ఎత్తున ముందుకు తీసుకెళ్తామని అన్నారు. రాజకీయాలకు అతీతంగా హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్‌ను మరింత పెంచడానికి అందరూ భాగస్వాములు కావాలని కోరారు. హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్‌ను కొన్ని ప్రతిపక్షాలు దెబ్బ తీసే ప్రయత్నం చేస్తున్నాయని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతితులు పాల్గొన్నారు.

మెస్, కాస్మోటిక్ చార్జీలు పెంచాలి : ఎస్ఎఫ్ఐ

నవతెలంగాణ-మహదేవపూర్

పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్, కాస్మోటిక్ చార్జీలు పెంచాలని ఎస్ఎఫ్ఐ భూపాలపల్లి జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. ఆదివారం మహాదేవపూర్ మండల కేంద్రంలోని ఎస్టీ బాలుర హాస్టల్ విద్యార్థులకు భోజనం పెట్టి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి కుమ్మరి రాజ్‌కుమార్ పాల్గొని మాట్లాడారు. గత ప్రభుత్వం లాగా కాకుండా కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ హాస్టల్స్ విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని కోరారు. పెండిం డైట్ బిల్లులు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. హాస్టల్ విద్యార్థులకు కనీస మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరారు. లేదంటే ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు.

వరద బాధితులకు అండగా నిలవాలి

తెలంగాణ నిరుద్యోగుల కళాకారుల సంఘం ఉమ్మడి జిల్లాల ప్రధాన కార్యదర్శి గడ్డం రమేష్



నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

ఖమ్మం వరద బాధితులకు అండగా నిలవాలని తెలంగాణ నిరుద్యోగుల కళాకారుల సంఘం ఉమ్మడి జిల్లాల ప్రధాన కార్యదర్శి గడ్డం రమేష్ కోరారు. రాష్ట్రవ్యాప్తంగా 33 జిల్లాల్లో నిరుద్యోగ కళాకారుల సంఘం రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో ఖమ్మం వరద బాధితుల కోసం డప్పు పట్టి దరువు వేసి గజ్జ కట్టి మేము సైతం అంటూ విరాళాల సేకరణ చేపట్టారు. ఈ సందర్భంగా గడ్డం రమేష్ మాట్లాడుతూ.. ఖమ్మం జిల్లాలో వరద బీభత్సం వల్ల చెరువులు, కుంటలు వాగులు ఉప్పొంగి భారీ పంట నష్టం, ప్రాణ నష్టంతోపాటు పశువులు కొట్టుకుపోయి గ్రామాలు మునిగిపోయాయని అన్నారు. సర్వస్వం కోల్పోయి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న బాధితులకు విరాళాలు సేకరించి సీఎం సహాయ నిధికి పంపిస్తున్నామని అన్నారు. కవులు, కళాకారులు, మేధావులు వరద బాధితుల అండగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లాల ఉపాధ్యక్షుడు కొండ్ర కుమార్, జిల్లా నాయకులు సెగ్గం శ్రావణ్ కుమార్, పుల్ల ప్రతాప్, దివాకర్, గడ్డం పున్నం చందర్, శ్రీనివాస్, ఇసుగాల అనిల్, కట్ల శీను, రాజేశ్వరి, డప్పు లక్ష్మణ్, డప్పు సంపత్, తిరుపతి, మోరే మానస, తదితరులు పాల్గొన్నారు,

'ఏచూరి' మరణం తీరని లోటు

యువైఏఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు అక్కల బాపు యాదవ్



నవతెలంగాణ-మల్హర్‌రావు

ప్రముఖ ఆర్థికవేత్త, మార్క్సిస్టు మహోపాధ్యాయుడు సీతారాం ఏచూరి మరణం దేశ ప్రజలకు తీరని లోటని యువైఏఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు అక్కల బాపు యాదవ్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. భారత రాజకీయ వినిలాకాశం ఒక పోరాట యోధుడు అరుణతారను కోల్పోవడం తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందన్నారు.

పెద్దపల్లి ఎంపీకి కాంగ్రెస్ ఘన సన్మానం

నవతెలంగాణ-మహదేవపూర్

మహదేవపూర్ మండలంలో పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణను శనివారం రాత్రి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలోకి ఆహ్వానించి ఘనంగా స్వాగతం పలుకుతూ మండల అధ్యక్షులు అక్బర్ ఖాన్ సన్మానించారు. ఇటీవల చనిపోయిన కాళేశ్వరం దేవస్థానం మాజీ చైర్మన్ మహదేవపూర్ మాజీ సర్పంచ్ గుడాల కృష్ణమూర్తి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం కృష్ణమూర్తి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కోట రాజబాబు, మాజీ ఎంపీపీ రాణి బాయి, మాజీ జెడ్పీటీసీ గుడాల అరుణ శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ అకుతోట సుధాకర్, మాజీ సర్పంచ్ అశోక్ రావు, సీనియర్ నాయకులు వామన్ రావు, వరప్రసాద్, మైనారిటీ బ్లాక్ అధ్యక్షులు అస్రార్, మైనారిటీ అధ్యక్షులు ఏజస్, యూత్ టౌన్ అధ్యక్షులు నయీమొద్దీన్ తదితరులు పాల్గొన్నారు .

నిధులు మంజూరు చేయాలని వినతి

మహాదేవపూర్ మండల కేంద్రంలో బస్టాండ్ సమీపంలో ఉన్న అంబేద్కర్ భవనం చుట్టూ ప్రహరీ నిర్మాణానికి రూ.30,000 మంజూరు చేయాలని పెద్దపెల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణకు ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం రాష్ట్ర ఆర్గనైజర్ సెక్రెటరీ లింగాల రామయ్య, మండల అధ్యక్షులు మెరుగు లక్ష్మణ్ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ప్రభుత్వపరంగా మంజూరు చేస్తామని హామీ ఇచ్చినట్టు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు డి మల్లేష్, వెంకటేశ్వర్లు రాజశేఖర్ ఉన్నారు.

వినాయకుడికి ఘన వీడ్కోలు

నవతెలంగాణ-మహదేవపూర్

మహదేవపూర్ ఉమ్మడి మండలంలోని నీలంపల్లి గ్రామంలో ఆదివారం రాత్రి గ్రామస్తులు ముఖ్యంగా ఎస్టీలు కోయలు వినాయక నిమజ్జన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. డప్పు సప్పులతో సన్నాయిలతో నృత్యం చేస్తూ ఊరేగింపుగా వినాయక నిమజ్జన కార్యక్రమాన్ని గోదావరి నదిలో ఎంతో ఆనంద ఉత్సవాల మధ్య ప్రశాంతంగా నిర్వహించారు.



ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలి

జయశంకర్- భూపాలపల్లి ఎస్సై సుధాకర్

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని ఎస్ఐ సుధాకర్ తెలిపారు. జిల్లా కేంద్రంలోని పోలిస్‌స్టేషన్ ఆవరణ లో జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే ఆదేశాల మేరకు ఆదివారం స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా స్టేషన్ ఆవరణలో అనవసరమైన మొ క్కలను ఎస్ఐ, సిబ్బంది స్వయంగా తొలగించి పరిసరాలను పరిశుభ్రం చేశారు. ప్రతి ఒక్కరూ విధిగా మొక్కలు నాటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని పర్యావరణాన్ని కాపాడాలని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో పోలిస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

గణేష్ శోభాయాత్ర, నిమజ్జనంలో నిర్లక్ష్యం వహించొద్దు

యంత్రాంగం సలహాలు, సూచనలు తప్పక పాటించాలి

నిమజ్జన ఏర్పాట్లు పూర్తి, పటిష్ట పర్యవేక్షణ : జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

నవతెలంగాణ-భూపాలపల్లి

జిల్లావ్యాప్తంగా వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలను అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. నవరాత్రి ఉత్సవాలు ముగియనుండడంతో సోమ, మంగళవారం జిల్లాలో వినాయక నిమజ్జనోత్సవ వేడుకలు జరగనున్నాయి. జిల్లా నలు మూలల నుంచే కాకుండా వరంగల్, ములుగు వంటి దూర ప్రాంతాల నుండి విగ్రహాలు వచ్చే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా పటిష్ట ఏర్పాట్లు చేశాం.' అని జయశంకర్-భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. ఆదివారం నిమజ్జన పర్యవేక్షణ ప్రత్యేక అధికారులతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించి ఆయన మాట్లాడారు. ఏటా కాళేశ్వరం వద్ద నిమజ్జనం జరుగుతుందని తెలి పారు. ఈ నేపథ్యంలో ప్రజలు తగిన జాగ్రత్తలు పాటిస్తూ నిమజ్జన ఉత్సవాలను జరుపుకోవాలని, అధికారులకు, పోలీసులకు సహకరించాలని సూచించారు. పర్యవేక్షణకు జిల్లా అధికారులకు విధులు కేటాయించినట్లు తెలిపారు. తగు జాగ్రత్తలు పాటిస్తే గణనాధుని నిమజ్జన కార్యక్ర మాలను ఎలాంటి సంఘటనలకు తావు లేకుండా ప్రశాంత వాతావరణంలో జరుపుకోవచ్చని పేర్కొన్నారు. విగ్రహాలను యంత్రాంగం నిర్దేశించిన ప్రాంతాల్లోనే నిమజ్జనం చేయా లని స్పష్టం చేశారు.



కలెక్టర్ సూచనలు...

నిమజ్జన శోభాయాత్రలో గణనాధులను తీసుకెళ్లే వాహనాల డ్రైవర్లు జాగ్రత్తగా ఉండాలి. ఎలాంటి పొరపాట్లు జరగకుండా అనుభవజ్ఞులైన డ్రైవర్లను ఎంచుకుని వారికి తగిన సూచనలివ్వాలి. డ్రైవర్ మద్యం, మత్తు పానీయాలు, పదార్థాలకు దూరంగా ఉండాలి. డ్రైవర్ పక్కన, వాహనం ముందు భాగంలో ఎవరినీ కూర్చోనివ్వకూడదు. అలాగే, ప్రతిమ వద్ద ఎక్కువ మంది ఉండకుండా చూసుకోవాలి. రహదారులపై గుంతలు, విద్యుత్ తీగల విషయంలో అప్రమత్తంగా ఉండాలి.

శోభాయాత్రలో జాగ్రత్తలు...

ఉత్సవ సమితి బాధ్యులు, భక్తులు, పోలీసుల సూచనలు పాటించాలి. శోభాయాత్రలో పూర్తిగా సంయమనం పాటించాలి.యువకులు ఎలాంటి ఉద్వేగాలకు గురవకుండా క్రమపద్ధతి పాటించాలి. విగ్రహాలను మండపం నుంచి వాహనంపైకి చేర్చే సమయాన విద్యుత్ తీగల విషయంలో తగు జాగ్రత్తలు పాటించాలి. సెట్టింగుల సమీపంలో బాణాసంచాలు పేల్చకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి.

నిమజ్జన సమయంలో

నిమజ్జన సమయంలో అధికార యంత్రాంగం ఏర్పాటు చేసే క్రేన్లు, తదితర వాటి సమీపంలోకి వెళ్లకూడదు. పోలీసులు, నిమజ్జనం చేసే సదరు నిర్వాహకుల హెచ్చరికలు కాదని ప్రజలు నీటిలోకి దిగేందుకు ప్రయత్నం చేయొద్దు. ఎట్టి పరిస్థితుల్లోనూ నీళ్లలోకి దిగకూడదు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిర్వాహకులు పూర్తిస్థాయిలో సామరస్య పూర్వక వాతావరణం ఉండేలా చూడాలి. నిర్వాహకులు శాంతి, సామరస్యపూర్వకంగా ఉండాలి. విగ్రహాలను తరలించే వాహనాల కండీషన్ సరిగా ఉండేలా చూడాలి. విగ్రహాలను ఘాట్ల వద్దకు కాకుండా వేరేచోట్లకు తీసుకెళ్లొద్దు. గుంపులుగా, పిల్లలతో రావొద్దు. ట్రాఫిక్ సమస్య ఏర్పడకుండా పోలీసు సిబ్బందికి సహకరించాలని జిల్లా కలెక్టర్ దిశానిర్దేశం చేశారు.

ప్రశాంత వాతావరణంలో జరగాలి : జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే

నవతెలంగాణ-భూపాలపల్లి

గణేష్ శోభాయాత్ర జిల్లాలో ప్రశాంత వాతావరణంలో జరగాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే తెలిపారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ...జిల్లాలో ఏర్పాటు చేసిన నిమజ్జన ప్రాంతాలలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు పటిష్ట చర్యలు చేపట్టామని, గణేష్ శోభాయాత్ర, నిమజ్జనం సందర్భంగా ప్రజలు, గణేష్ ఉత్సవ కమిటీలు, పోలీసుల సూచనలను పాటించాలని తెలిపారు. గణేష్ నవరాత్రులు జిల్లాలో ప్రశాంతంగా జరిగాయనీ, అలాగే గణేష్ శోభాయాత్ర గణేష్ నిమజ్జన కార్యక్రమాలను ప్రజలు సంతోషకరమైన వాతావరణంలో నిర్వహించుకోవాలని అన్నారు. ఇప్పటికే పోలీసు శాఖ 300మంది పోలీసులతో పటిష్టమైన బందోబస్తు నిర్వహిస్తుందని, గణేష్ నిమజ్జనం శోభయాత్ర ప్రశాంతంగా, శాంతియుతంగా జరిగేలా పగడ్బందీ చర్యలు తీసుకున్నట్లు పేర్కొన్నారు. నిమజ్జనం చేసే చెరువులు, కుంటలు, నదుల వద్ద ప్రమాదాలు జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. గణేష్ ఊరేగింపు సమయంలో గ్రామాల్లో విద్యుత్ తీగల ప్రమాదాలు జరిగే అవకాశం ఉంటుందని ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. గణేష్ వినాయక ప్రతిమను ఊరేగించే వాహన డ్రైవర్లు మద్యం తాగి వాహనం నడిపితే చర్యలు తప్పని హెచ్చరించారు. ఈతరాని వారు ఎట్టి పరిస్థితుల్లో నిమజ్జన సమయంలో నీళ్లలో దిగకూడదని సూచించారు. నిమజ్జనం రోజు వాహనాలపై డీజేతో కూడిన మ్యూజిక్ సిస్టం వినియోగించకూడదని అన్నారు. ఇతర మతాలను గాని, ఇతర వర్గాలకు చెందిన వ్యక్తులను లక్ష్యంగా చేసుకొని ఎలాంటి రెచ్చగొట్టే పనులు, వాఖ్యలు చేయవద్దన్నారు. చిన్నారులను, వృద్ధులను నిమజ్జన ప్రాంతాలకు తీసుకురావద్దని సూచించారు. శోభాయాత్ర, నిమజ్జన నిర్వహణ కోసం అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో ఉత్సవ కమిటీ సభ్యులు, శాంతి కమిటీ సభ్యులతో పోలీసు అధికారులు సమావేశం నిర్వహించారని అన్నారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఏదైనా సంఘటన జరిగితే నిర్వహకులు వెంటనే స్థానిక పోలీసులకు, లేదా డయల్ 100కు తెలియజేయాలని అన్నారు. అలాగే ప్రజలు సామాజిక మాధ్యమాల్లో వచ్చే ఎలాంటి వదంతులు, పుకార్లను నమ్మవద్దని కోరారు.



ఆత్మహత్య చేసుకున్న రైతుకు ఆర్థిక సహాయం అందజేత



నవతెలంగాణ-గణపురం

మండలంలోని, గాంధీనగర్ గ్రామానికి చెందిన బీనవేని సురేష్ రెండు సంవత్సరాల క్రితం అప్పుల బాధతో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతునికి ఎలాంటి ఆర్థిక సహాయం అందకపోవడంతో రైతు స్వరాజ్య వేదిక సంస్థ ఆధ్వర్యంలో రూ.40వేల ఆర్థిక సహాయాన్ని ఆదివారం ఆ కుటుంబానికి అందించారు. సురేష్‌కు రూ.6లక్షలు అప్పు కావడంతో తెచ్చిన అప్పు తీర్చలేక మనోవేదనకు గురై ఆత్మహత్య చేసుకున్నాడు. రైతు ఆత్మహత్య చేసుకున్న కుటుంబాలకు, ఆర్థిక సహాయం చేయడానికి, 194,జిఒ, గత బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశ పెట్టినప్పటికీ ఆ, కుటుంబానికి ఎలాంటి నష్ట పరిహారం అందించలేదని వారు వాపోయారు. అది తెలుసుకున్న, రైతు స్వరాజ్యవేదిక సంస్థ స్పందించి రైతు కుటుంబాన్ని పరామర్శించినట్లు తెలిపారు. ప్రభుత్వం ద్వారా ఎలాంటి సహాయం పొందని ఆ కుటుంబానికి ఆర్థిక సహాయం చేయడానికి, రైతుస్వరాజ్యవేదిక, రాష్ట్ర కమిటీకి చెందిన, బి కొండల్ రెడ్డి, ముక్క ఐలయ్య సమన్వయంతో ఐ ఫర్ ఫార్మర్స్ సంస్థ ద్వారా ఆ కుటుంబానికి రూ.40,000,ఆర్థిక సహాయం చేయడానికి ముందుకు వచ్చిందన్నారు. జీవనోపాధి కోసం బర్రెను కొనిచ్చినట్టు తెలిపారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ఆత్మహత్య కుటుంబాలను జీఓ 194 ద్వారా నష్టపరిహారం అందించి ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా కన్వీనర్ కర్నాటకపు సమ్మయ్య, కో కన్వీనర్ చల్లగురగుల సంజీవ్, సభ్యులు యాస నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.

సాయుధ పోరాట వారసులు కమ్యూనిస్టులే

- సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు

నవతెలంగాణ-భూపాలపల్లి



రాష్ట్ర ప్రభుత్వం సెప్టెంబర్ 17ను ప్రజా పాలన దినోత్సవంగా ప్రకటించడం అర్ధ రహితం అని, సాయుధ పోరాట వారసులు కమ్యూనిస్టులేనని సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళపల్లి శ్రీనివాసరావు అన్నారు. ఈ నెల 11 నుండి 17 వరకు రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాల సందర్భంగా ఆదివారం భూపాలపల్లి కొమురయ్య భవన్ నుండి బస్టాండ్ సమీపంలో తెలంగాణ అమరవీరుల స్థూపం వరకు సీపీఐ జయశంకర్ భూపాలపల్లి జిల్లా సమితి ఆధ్వర్యంలో ర్యాలీ, సభ నిర్వహించారు. ఈ సందర్భంగా అమరవీరుల స్థూపం పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం జిల్లా కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్ అధ్యక్షతన జరిగిన సాయుధ పోరాట వారోత్సవాల సభలో తక్కళపల్లి శ్రీనివాస్‌రావు పాల్గొని మాట్లాడారు. సెప్టెంబర్ 17ను తెలంగాణ విలీన దినోత్సవంగా అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ విలీన దినోత్సవంపై కేంద్రం, రాష్ట్రంలో అధికారంలో ఉన్న ప్రభుత్వాలు కపట నాటకాలు ఆడుతున్నాయని విమర్శించారు. ఈ నెల 17న విమోచన దినోత్సవం పేరిట బీజేపీ చేపట్టిన కార్యక్రమాలు ప్రజలను మభ్య పెట్టేందుకేనని, నైజాం వ్యతిరేక పోరాటంలో బీజేపీ పాత్ర ఏమాత్రం లేదన్నారు. పైగా తెలంగాణ పోరాటాన్ని హిందూ, ముస్లీం మధ్య జరిగిన గొడవగా చిత్రీకరించే ప్రయత్నం చేస్తున్నదని విమర్శించారు. తెలంగాణ విలీన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహిస్తామని, ట్యాంక్ బండ్‌పై సాయుధ పోరాట యోధుల విగ్రహాలు పెడతామని, పాఠ్యపుస్తకాల్లో తెలంగాణ సాయుధ పోరాట పోరాట చరిత్రను చేర్చుతామని చెప్పిన ప్రభుత్వం ఎందుకు ఆ హామీలను నెరవేర్చలేదని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం సెప్టెంబర్ 17న అన్ని జిల్లా కేంద్రాలలో జాతీ య జెండాలు ఎగురవేయాలని నిర్ణయించడాన్ని స్వాగతిస్తున్నామని అన్నారు. కానీ, ఆ రోజు ప్రజా పాలన దినోత్సవంగా జరుపుతామనడం సరికాదని అన్నారు. నైజాం సర్కారు అండగా ఉండడం వల్లనే నైజాం సర్కారుపై సాయుధ పోరాటానికి సీపీఐ పిలుపునిచ్చిందన్నారు. ఆ పోరాటంలో తెలంగాణలో 10లక్షల ఎకరాల భూమి పంచబడిందని, వేల గ్రామాలను విముక్తి చేయడం జరిగిందని చెప్పారు. నాటి పోరాటంలో దొడ్డి కొమరయ్య మొదలుకొని నాలుగున్నరవేలమంది వీరులు అమరులయ్యారని అన్నారు. బీజేపీకి తెలంగాణ విలీన దినోత్సవంపై మాట్లాడే హక్కు లేదన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా నాయకులు మోటపలుకుల రమేష్, కొరిమి సుగుణ, సిపిఐ పట్టణ కార్యదర్శి సోతుకు ప్రవీన్‌కుమార్, మామడాల సమ్మిరెడ్డి, క్యాతరాజు సతీష్, సీపీఐ కౌన్సిలర్ నూకల భూలక్ష్మి చంద్రమౌళి, నేరెళ్ల జోసెఫ్, ఏఐటీయూసీ నాయకులు మాతంగి రామచందర్, విజేందర్, శంకర్, జి శ్రీనివాస్ పోశం తదితరులు పాల్గొన్నారు.

వినాయకుడి సన్నిధిలో మహా అన్నదానాలు



నవతెలంగాణ-గణపురం

గణపురం మండలంలోని వివిధ గ్రామాలలో ఆదివారం వినాయకుని సన్నిధిలో వినాయకుని సన్నిధిలో మహా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. గణపురం మండల కేంద్రంలోని ఐబి రోడ్ చెరువాయ వాడ అంగడి బజార్ వీధిలో, బస్టాండ్ సమీపంలో లక్ష్మారెడ్డిపల్లి గ్రామంలోని రా మలింగేశ్వర అభయ ఆంజనేయ స్వామి దేవాలయంలో, సీతారాంపురం గ్రామంలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఎస్సై రేఖ అశోక్, భూపాలపల్లి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రేపాక రాజేందర్, మాజీ సర్పంచులు నారగాని దేవేందర్, ఒద్దుల విజయఅశోక్ రెడ్డి, గంధం ఓధాకర్, మాజీ ఎంపీటీసీలు మోటపోతుల శివశంకర్ గౌడ్, మంద అశోక్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ సాయిరాం యూత్ అసోసియేషన్ సభ్యులు గుర్రం తిరుపతి, గుర్రం సురేష్, బూర రాజ్ గోపాల్, ఆకుల భాస్కర్. గుర్రం శేషు, పాలకుర్తి వెంకటేష్, గుర్రం నిఖిల్, పల్లే రాజేష్,బూర.శరత్, పాలకుర్తి విశాల్, గుర్రం రోహిత్, ఆనంద్, ఆరేళ్లి అభిలాష్, పాల్గొన్నారు.

లక్ష్మారెడ్డి కుటుంబానికి అండగా నిలుస్తా : మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్

నవతెలంగాణ-మహాదేవపూర్

నిత్యం ప్రజల కోసం ఆలోచన చేసే వారికి తనవంతు సేవలు అందించి ప్రజల హృదయాల్లో నిలిచిన గొప్ప వ్యక్తి బండం లక్ష్మారెడ్డి అని, ఆయన కుటుంబానికి అండగా నిలుస్తామని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. బీఆర్ఎస్ నాయకులు, రైతు సమన్వయ సమితి మండల కన్వీనర్ బండం లక్ష్మారెడ్డి ప్రథమ వర్ధంతి సందర్భంగా మహాదేవ్‌పూర్ మండలం బొమ్మాపూర్ గ్రామంలో పుట్ట లింగమ్మ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ఆదివారం ఏర్పాటుచేసిన లక్ష్మారెడ్డి విగ్రహాన్ని ఆయన ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ బండం లక్ష్మారెడ్డి నాడు మల్లారం గ్రామానికి చెందిన మల్హర్‌రావు ఈనాడు బొమ్మాపూర్‌కు చెందిన లక్ష్మారెడ్డినే చూస్తున్నానని అన్నారు. తన చిన్నతనంలో మల్హర్‌రావు చనిపోతే అనేక మంది తమ ఇండ్లలో మల్హర్‌రావు ఫోటో పెట్టుకున్నారని, అంత గొప్ప నాయకుడని కొనియాడారు. నేడు గ్రామస్తులు బంధం లక్ష్మారెడ్డిని హృదయాల్లో దాచుకున్నారని అన్నారు. తొమ్మిదేండ్ల పాటు అధికార పార్టీలో ఉన్నాడని, ఆయనతో నడిచిన తాను అనేక విషయాలను నేర్చుకున్నానని అన్నారు. లక్ష్మారెడ్డి విగ్రహం ఏర్పాటు కోసం గ్రామస్తులంతా సమిష్టిగా కృషి చేయడం హర్షణీమన్నారు. ఈ కార్యక్రమంలో మండల గ్రామ టిఆర్ఎస్ నాయకులు ఆయన కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



'మోడల్' టీచర్ల బదిలీలు... 11 ఏండ్ల తర్వాత నెరవేరిన కల

- ఎడ్లపల్లి మోడల్ స్కూల్లో 14 మంది ఉపాధ్యాయులు బదిలీ

నవతెలంగాణ-మల్హర్‌రావు

మోడల్ స్కూల్ టీచర్ల చిరకాల వాంఛ నెరవేరింది. ఉద్యోగాల్లో చేరిన 11 ఏళ్ల తర్వాత తొలిసారిగా బదిలీలకు ప్రభుత్వం పచ్చ జెండా ఊపింది. ఈ మేరకు శుక్రవారం రాత్రి తెలంగాణ విద్యాశాఖ ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో మండలంలోని ఎడ్లపల్లి గ్రామంలోని మోడల్ స్కూల్లో 14 మంది టీచర్లు రిలీవ్ అయి బదిలీ అయిన చోటకు వెళ్లిపోయారు. ఇక్కడికి రావాల్సిన వారు సైతం వచ్చే శారు.



అందరిలాగే తమకు బదిలీలకు అవకాశం ఇవ్వాలని ఏళ్ల తరబడి మోడల్ స్కూల్ టీచర్లు డిమాండ్ చేస్తున్నారు. ఈ మేరకు తెలంగాణ పాఠశాల విద్యాశాఖ గతేడాది జూలైలో బదిలీలకు షెడ్యూల్ జారీ చేసింది. దీంతో టీచర్లు ఆన్లైన్ ద్వారా బదిలీలకు నమోదు చేసుకు న్నారు. ఈ క్రమంలోనే సర్వీస్ పాయింట్ల కేటాయింపుపై కొందరు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీంతో న్యాయస్థానం స్టే ఇవ్వడంతో బదిలీల ప్రక్రియ ఆగిపోయింది.సుదీర్ఘ వాదనల తర్వాత ఇటీవల హైకోర్టు మెరిట్, సీనియారిటీ ప్రకారం బదిలీలు చేపట్టవచ్చని తీర్పునిచ్చింది. దీంతో శుక్రవారం రాత్రి తెలంగాణ విద్యాశాఖ బదిలీలకు ఉత్తర్వులు జారీ చేసింది.

రిలీవ్ అయిన ఉపాధ్యాయులు

మండలంలోని ఎడ్లపల్లి మోడల్ పాఠశాలలో ప్రిన్సిపాల్, పీజీటీ (పోస్ట్ గ్రాడ్యుయేట్ టీచర్లు) 13, టీజీటీ (ట్రైనింగ్ గ్రాడ్యుయేట్ టీచర్లు) ఆరుగురు, ఇద్దరు ఒకేషనల్

సంతోషంగా ఉంది

ఎడ్లపల్లి మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ , టీచర్ గా 11 ఏళ్ల పాటు పనిచేశాను.మూడేళ్లుగా బదిలీ కోసం ఎదురుచూస్తున్నా, శుక్ర వారం రాత్రి ప్రభుత్వం రిలీవ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.కరీంనగర్ జిల్లా వినవంక మండలాని రిలీవ్ ఉత్తర్వులు వచ్చాయి. సంతోషంగా ఉంది. ఇక్కడి విద్యార్థులతో మంచి బంధం ఏర్పడింది. బదిలీ కావడం సంతోషం గా ఉన్నా.. విద్యార్థులను వదిలి వెళ్లడం కొంచెం బాధగా ఉంది.

-వెంకటేష్, ఎడ్లపల్లి మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్

నవతెలంగాణ

జనగామ

సోమవారం సెప్టెంబర్ 16, 2024 www.navatelangana.com



గణనాథుల వద్ద సందడి చేసిన సినీనటులు జబర్దస్త్ ఫేం వెంకీ మంకీ

నవతెలంగాణ-పాలకుర్తి

గణనాథుల మండపాల వద్ద జబర్దస్త్ ఫేమ్ వెంకీ మంకీలు ఆదివారం సందడి చేశారు. వినాయకుల మండపాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకీ మాట్లాడుతూ తన డైరెక్షన్ లో కొత్త సినిమా షూటింగ్ ఉందని, పాలకుర్తి ప్రాంతంలో తన మిత్రుడు మేడారపు సుధాకర్ పిలుపు మేరకు సోమేశ్వర దేవాలయం, వల్మీడీ ఇతర ప్రాంతాలను చూస్తున్నామన్నారు, పాలకుర్తి ప్రాంతంలో చక్కటి పర్యాటక ప్రాంతాలు ఉన్నాయని, షూటింగ్‌కు అనువైన ప్రాంతమన్నారు. ఈకార్యక్రమంలో చిదురాల మహేందర్, తాళ్లపల్లి నరేష్, గంగు రఘు శర్మ, కామారపు సునీల్, రామకృష్ణ, మహేందర్, చిలుకమారి సోమేశ్వర్, మాదంశెట్టి భాస్కర్, రేపాల అశోక్‌లు తదితరులు పాల్గొన్నారు.

పాల ఉత్పత్తి దారుల సంఘం జిల్లా కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-లింగాలఘణపురం



జనగామ జిల్లా పాల ఉత్పత్తి దారుల కార్యవర్గ సమావేశం ఆదివారం ఏర్పాటు చేశారు. ఈ కార్యవర్గ సమావేశంలో జిల్లా నూతన కమిటీ ఎన్నుకున్నారు. పాల ఉత్పత్తి దారుల సంఘం జిల్లా అధ్యక్షుడు కాసారాపు ధర్మారెడ్డి, మండలం లోని నెల్లుట్ల గ్రామానికి చెందిన దామెర నాగరాజు జిల్లా ఉపాధ్యక్షులుగా , గొర్రెల శ్రీనివాస్ గౌడ్ ప్రధాన కార్యదర్శిగా, ఏనుగు రవీందర్ రెడ్డి సహాయక కార్యదర్శిగా, గుర్రపు కుమారస్వామి కోశాధికారిగా, కార్యవర్గ సభ్యులుగా జంగిడి అంజయ్య, వడ్లకొండ స్వామి, కార్యవర్గ సాదం రమేష్, జొన్న రాజు ఒరేడి మల్లారెడ్డి, నరసయ్య కార్యవర్గసభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

టీడీపీని దెబ్బ తీయాలని నీచ రాజకీయాలు
నియోజకవర్గ నాయకులు పుట్ట రజనీకాంత్



నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

తెలుగుదేశం పార్టీని దెబ్బ తీయాలని నీచ రాజకీయాలకు కొందరు పాల్పడుతున్నారని ఆపార్టీ నియోజకవర్గ నాయకులు, మాజీ ఇన్‌ఛార్జ్ పుట్ట రజనీకాంత్ అన్నారు. ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రాజకీయపబ్బం గడుపుకోవడానికి మాత్రమే, బీఆర్ఎస్ పార్టీలో ఇద్దరు ఎమ్మెల్యేలు పాడి కౌశిక్ రెడ్డి, అరికపూడి గాంధీ వివాదంలో తమ పార్టీ జాతీయ అధ్యక్షుడు, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని అనవరసంగా ఆవివాదంలోకి లాగడం సబబు కాదని, కౌశిక్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను ఖండిస్తున్నామన్నారు. కేవలం రాజకీయ పబ్బం కోసమే ప్రాంతీయతను రెచ్చగొడుతున్నారన్నారు. మహిళలంటే కనీస గౌరవం లేకుండా ఎమ్మెల్యే అని మరచి, వీధి రౌడీల్లా మాట్లాడుతున్నారని, తక్షణమే మహిళా లోకానికి భేషరతుగా కౌశిక్‌రెడ్డి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో టీఎన్ఎస్ఎస్ రాష్ట్ర మాజీ అధ్యక్షులు ముంజ వెంకట్రాజ్యం, నాయకులు మాదిరెడ్డి ధర్మారెడ్డి, బత్తిని ఎల్లయ్య, సీహెచ్. సోమనర్సయ్య, కొట్టే దామోదర్, కొమురయ్య, రాజు, తదితరులు పాల్గొన్నారు.

గురుకుల పాఠశాల కమిటీ చైర్మన్ గా ఉపేందర్ ఎన్నిక


నవతెలంగాణ-పాలకుర్తి



మండల కేంద్రంలో గల సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల కళాశాల తల్లిదండ్రుల కమిటీ చైర్మన్ గా జేరిపోతుల ఉపేందర్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆదివారం గురుకుల పాఠశాలలో పాఠశాల ప్రిన్సిపాల్ స్వరూప ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన తల్లిదండ్రుల కమిటీ సమావేశం లో నూతన కమిటీని ఎన్నుకున్నారు. వైస్ చైర్మన్ గా పశులాటి ఎల్లయ్య, ప్రధాన కార్యదర్శిగా బండిపెల్లి మనోహర్, సహాయ కార్యదర్శిగా గాయాల ఆంజనేయులు, ట్రెజరర్‌గా తాళ్లపెల్లి యాకయ్య, కమిటీ సభ్యులుగా సోమారపు రవితేజ, గాదెపాక నాగన్న, ముఖ్య సలహాదారులుగా ఎస్.యాకన్నలను ఎన్నుకున్నారు. ఈకార్యక్రమంలో పాఠశాల, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ రమాదేవి, టీచర్స్, తెలంగాణ గురుకుల పేరెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర కమిటీ సభ్యుడు కొంగరి నరసయ్య, ఆడెపు రామ్ మల్లయ్య పిల్లల తల్లిదండ్రులు మంద హరికృష్ణ, ఆర్.కుమార స్వామి, టి.సమ్మయ్య, గుండె సోమయ్య, సిహెచ్.మహేందర్, భాషపాక బాబురావు, వి.అంజయ్య వి.నరేష్, అశోక్, ఎండి.యాకుబ్ పాషా, ఎ.శంకర్ తదితరులు పాల్గొన్నారు.

అమ్మ చారిటబుల్ ట్రస్ట్ చేయూత

నవతెలంగాణ-పాలకుర్తి



మండలంలోని మలంపల్లి గ్రామా నికి చెందిన దయ్యాల రాములు అనారోగ్యంతో మర ణించగా ఆదివారం చీదర విశాంక్ పుట్టినరోజు పురస్కరించుకొని విశాంక్ కుటుంబసభ్యుల సహకారంతో అమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మృతుడి కుటుంబసభ్యులను పరామర్శించి 25 కిలోల బియ్యం, కూరగాయలు, నిత్యావసరాలను ట్రస్ట్ చైర్మన్ యతిపతి శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శి జీడిహరీష్‌లు అందజేశారు. పేదలను ఆదుకునేందుకు దాతలు ముందుకు వచ్చి సహాయ సహకారాలు దించాలని శ్రీకాంత్ కోరారు.

గణపతి మండపంలో మహా అన్నదానం..

నవతెలంగాణ-పాలకుర్తి

వినాయక చవితి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం మండల కేంద్రంలో గల స్టేషన్‌ఘన్‌పూర్ రోడ్డులో గజానన వినాయకుని వద్ద గజానన ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో మహా అన్నదానం కార్యక్రమాన్ని చేపట్టారు. నవరాత్రి ఉత్సవాలతో పటు అన్నదానం కార్యక్రమానికి సహకరించిన దాతలందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో ఉత్సాహ కమిటీ అధ్యక్షుడు తమ్మి రమేష్, గౌరవ అధ్యక్షుడు చారగొండ్ల ప్రసాద్, చిలుకమారి సోమేశ్వర్, తమ్మి రాంబాబు, శోభన్, భాను, మైదంశెట్టి భాస్కర్, బొమ్మగాని ప్రదీప్‌గౌడ్, వరప్రసాద్, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.



గణేష్ నిమజ్జన ఏర్పాట్ల పరిశీలన

నవతెలంగాణ-లింగాలఘణపురం



మండలం లోని నెల్లుట్ల గ్రామ సమీపంలో ఆర్టీసీ కాలనీలో నెల్లుట్ల పెద్ద చెరువు లో వినయక చవితి నవరాత్రులు పురస్కరించుకొని గణేషన్ నిమజ్జనం ఏర్పాట్లను అధికారులు విద్యుత్ శాఖ నీ. వేణుమాధవ్, డిఈ లక్ష్మీనారాయణరెడ్డి, సీఐ శ్రీనివాస్‌రెడ్డి లు ఆదివారం రాత్రి సందర్శించి పరిశీలించారు. ఈకార్యక్రమంలో ఏడీఈ అనిల్‌కుమార్, ఏఈ శంకరయ్య , ఎస్ఐ శ్రవణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

రాజకీయాలకతీతంగా పట్టణాభివృద్ధి చేసుకుందాం..



మార్నింగ్ వాక్‌లో ఎమ్మెల్యే పల్లా

నవతెలంగాణ-జనగామ

రాజకీయాలతో సంబంధం లేకుండా జనగామ పట్టణాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు కృషి చేద్దామని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి అన్నారు. ఆదివారం ఉదయం జనగామ పట్టణ కేంద్రంలోని బతుకమ్మ కుంట లో ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి వాకింగ్ చేస్తూ ప్రజలతో మమేకమై వారి యోగక్షేమాలు, ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వార్డు కౌన్సిలర్లతో వాకింగ్ చేసిన ఎమ్మెల్యే ప్రజా సమస్యల పరిష్కారానికి మార్గాలను చర్చించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జనగామ పట్టణ సమగ్ర అభివృద్ధి కోసం తమ వంతు కృషి చేస్తానన్నారు. పట్టణాన్ని మరింత పరిశుభ్రం చేసి దోమలు బెడద లేకుండా పారిశుద్ధ్య నిర్వహణ సక్రమంగా నిర్వహించాలని మున్సిపల్ అధికారులను ఈసందర్భంగా ఆదేశించారు. ఎమ్మెల్యేతో కౌన్సిలర్లు వాంకుడోత్ అనిత, రామ చంద్రం, టిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు. అనంతరం ఇటీవల మోకాలు శస్త్ర చికిత్స చేసుకున్న జనగామ పట్టన కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎండీ అన్వర్ ఇంటికి వెళ్లి వారిని పరామర్శించారు. అలాగే ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అలాగే అనారోగ్య కారణంగా తన నివాసంలో చికిత్స పొందుతున్న తెలంగాణ దివ్యాంగుల సంక్షేమ సంఘం జనగామ జిల్లా అధ్యక్షులు పంతులు ప్రభాకర్ రావు ఇంటికెళ్లి పరామర్శించారు. ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి తో పట్టణ బిఆర్ఎస్ అధ్యక్షులు తాళ్ల సురేష్ రెడ్డి, 29వ వార్డు కౌన్సిలర్ దయాకర్, మున్సిపాల్ కో-ఆప్షన్ మాసివుర్ రహమాన్ తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తలను సమన్వయం చేయడమే లక్ష్యం

నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ ఝాన్సీ రెడ్డి
హస్తం గూటికి దేవస్థాన మాజీ చైర్మన్ వెంకటేశ్వర్లు గౌడ్

నవతెలంగాణ-పాలకుర్తి



కాంగ్రెస్ పార్టీలోకి భారీగా వలసలు పెరిగాయి. కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ హనుమాండ్ల ఝాన్సీరెడ్డి, పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినీరెడ్డిల సమక్షంలో పాలకుర్తి దేవస్థాన మాజీ చైర్మన్ మూల వెంకటేశ్వర్లు ఆదివారం హస్తం గూటికి చేరారు. మూల వెంకటేశ్వర్లు తో పాటు మరో ఎనిమిది మందికి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ ఝాన్సీరెడ్డి, ఎమ్మెల్యే యశస్వినీరెడ్డిలు కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి స్వాగతించారు. ఈసందర్భంగా ఇన్‌ఛార్జ్ ఝాన్సీరెడ్డి, ఎమ్మెల్యే యశస్వినీరెడ్డిలు మాట్లాడుతూ రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని తెలిపారు. నాయకులను కార్యకర్తలను సమన్వయం చేయడమే లక్ష్యంగా కృషి చేస్తామని తెలిపారు. రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించేందుకు కార్యకర్తలు అందరూ ఐక్యంగా సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీలో చేరే ప్రతి కార్యకర్తకు సముచిత స్థానం కల్పిస్తానని భరోసా ఇచ్చారు. ఈకార్యక్రమంలో పాలకుర్తి తాజా మాజీ సర్పంచ్ వీరమనేని యాకాంతరావు, పెనుగొండ రమేష్, అనుముల అంజి రావు, గూడా యాదగిరి, బండి కొండయ్య, మొగుళ్ళ కుమార్, బొమ్మిశెట్టి కుమార్‌లతోపాటు తదితరులు పాల్గొన్నారు.

17న సీపీఐ(ఎం) బహిరంగ సభను జయప్రదం చేయాలి



సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మోకు కనకా రెడ్డి

నవతెలంగాణ-జనగామ

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట పక్షోత్సవాల ముగింపు సందర్భంగా జనగామ జిల్లా కేంద్రంలో ఈనెల 17న మంగళవారం సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో నిర్వహించు బహిరంగ సభను బ జయప్రదం చేయాలని ఆపార్టీ జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి పిలుపునిచ్చారు. సీపీఐ(ఎం) జనగామ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించు బహిరంగ సభ జయప్రదం చేయాలని ఆదివారం జిల్లా పార్టీ కార్యాలయంలో బహిరంగ సభ కరపత్రం విడుదల చేశారు. ఈసందర్భంగా జిల్లా కార్యదర్శి కనకారెడ్డి మాట్లాడుతూ జనగామ జిల్లాలో సెప్టెంబర్ 1 నుండి 17 వరకు సాయుధ పోరాటం సంబంధించిన అనేక రూపాల్లో కార్యక్రమాలు నిర్వహించామన్నారు. అందులో భాగంగా ఈ సందర్భంగా జెండా ఆవిష్కరణ, ర్యాలీలు, శౌర్య యాత్ర, సభలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. సెప్టెంబర్ 17న జనగామలో జరుగు బహిరంగ సభను జయప్రదం చేయాలని జిల్లాలోని అన్ని వర్గాల ప్రజలను కోరారు. ఈమహాసభకు ముఖ్యఅతిథిగా సీపీఐ(ఎం) కేంద్ర కేంద్ర కమిటీ నాయకులు, పార్లమెంట్ సభ్యులు అమరారం షికార్ పాల్గొన్న నున్నట్లు తెలిపారు. ఈ ముగింపు సభను సీపీఐ(ఎం) పార్టీ శ్రేణులతో పాటు ప్రజాసంఘాల నాయకులు, మేధావులు, విద్యార్థి యువజన నాయకులతో పాటు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు ఇ.అహల్య, బొట్ల శేఖర్, జిల్లా కమిటీ సభ్యులు బూడిద గోపి, జోగు ప్రకాష్, పాము కృష్ణమూర్తి, ధర్మ భిక్షంలు పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ సేవా కార్యక్రమాల వల్ల లభించే సంతృప్తి వెలకట్టలేము..

మాజీ గవర్నర్ లయన్ కన్న పరుశురాములు

నవతెలంగాణ-జనగామ




లయన్స్ క్లబ్ ద్వారా చేసే సేవా కార్యక్రమాల వల్ల లభించే సంతృప్తి వెలకట్టలేమని 320-ఎఫ్ మాజీ జిల్లా గవర్నర్ లయన్ కన్న పరశురాములు అన్నారు. శనివారము రాత్రి చార్టర్ అధ్యక్షుడు గూడ రాజబోస్ గృహ అవరణలో జరిగిన లయన్స్ క్లబ్ జనగామ గ్రేటర్ నూతన కార్యవర్గ సభ్యుల పదవీ ప్రమాణ స్వీకారోత్సవంలో ఆయన ముఖ్య అతిథి, ఇన్స్టాలేషన్ అధికారిగా పాల్గొని వారిచే ప్రమాణ స్వీకారం చేయించారు. క్లబ్ ప్రస్తుత అధ్యక్షుడు జి.రామకృష్ణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్యాధికులైన దంపతులు సభ్యులుగా ఉన్న గ్రేటర్ క్లబ్ జిల్లాలో ఆదర్శ క్లబ్ గా రాణించాలని, ఎంజేఎఫ్. పురస్కారం పొందిన చార్టర్ అధ్యక్షుడు రాజ్‌బోస్ క్లబ్ పురోభివృద్ధికి కృషి చేస్తారని ఆకాంక్షిస్తూ క్లబ్ తృతీయ కార్యవర్గం అధ్యక్షునిగా బూడిద శ్రీనివాస్, కార్యదర్శిగా వనమోజు శ్రీకాంతాచారి, కోశాధికారిగా గునిగంటి రామకృష్ణ వారి కార్యవర్గ సభ్యులచే ప్రమాణ స్వీకారం చేయించారు. ఈవేడుకలో పాల్గొన్న రీజియన్ చైర్మన్ లయన్ చందుపట్ల రవీందర్‌రెడ్డి నూతనంగా క్లబ్ లో చేరిన కొత్త సభ్యుడు మర్యాల రమేశ్ చేత ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఆయన లయనిజం చరిత్ర పురోభివృద్ధి గురించి వివరించారు. ఈవేడుకలో పాల్గొన్న పూర్వ రీజియన్ చైర్మన్ క్లబ్ విస్తరణ చైర్మన్ కుర్రెం యాదగిరి మాట్లాడుతూ వసుదైక కుటుంబం లయన్స్ సంస్థలో సభ్యులుగా చేరీ సేవా కార్యక్రమాల్లో పాల్గొనడం వల్ల లభించే సంతృప్తి వెలకట్టలేమని అంటూ సేవాభిలాషులందరు ఈ సంస్థలో చేరాలని కోరారు. నూతన కార్యవర్గ సభ్యులను అభినందిస్తూ జోన్ చైర్మన్ పజ్జూరి జయహరి, క్లబ్ చార్టర్ అధ్యక్షుడు గూడ రాజబోస్ తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.

నూతన కార్యవర్గం ఎన్నిక..

లయన్స్ క్లబ్ జనగామ గ్రేటర్ క్లబ్ అధ్యక్షుడిగా బూడిద శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా ఎం.రమేశ్, అంబటి అంజయ్య కార్యదర్శిగా వి.శ్రీకాంత్‌చారి, సంయుక్త కార్యదర్శిగా బి.అలివేని మంగ, కోశాధికారిగా గుణిగంటి రామకృష్ణ, లయన్స్ క్వెస్ట్ చైర్మన్‌గా బిక్కి రవీందర్, డైరెక్టర్లు గా జి.వెన్నెల, జి.రామనీల, సుదగాని సంజీవ, ఎండి గౌస్, ఏ. నరసింహా రెడ్డి, కె.శ్రీనివాస్, జి.జోజప్పలు ప్రమాణస్వీకారం చేశారు.

పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలి

సీపీఐ(ఎం) పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి సోమయ్య
సీపీఐ(ఎం) పార్టీ నూతన గ్రామ కమిటీ ఎన్నిక



నవతెలంగాణ-జఫర్ గడ్

చరిత్రలో వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటాలు మహోత్తరమైనవని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి సోమయ్య పేర్కొన్నారు. మండలంలోని తీగారం గ్రామంలో సీపీఐ(ఎం) పార్టీ గ్రామ శాఖ మహాసభ నాంపల్లి ఎన్న కూస అధ్యక్షత వహించగా మహాసభ సమావేశం ఏర్పాటు చేశారు. ముఖ్యఅతిథిగా సోమయ్య హాజరై మాట్లాడుతూ సాయుధ పోరాట స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలు నిర్వహిస్తామని తెలియజేశారు. ప్రతి కార్యకర్త అంకితభావంతో పనిచేసి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని తెలియజేశారు. ప్రజా సమస్యల కోసం నిరంతరం పోరాటాలు నిర్వహించాలని తెలియజేశారు. నూతనంగా ఎన్నికైన గ్రామ కమిటీ సభ్యులు, కార్యదర్శులు, అధ్యక్షులు ప్రతి ఒక్కరూ అంకితభావంతో పని చేస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ పేద ప్రజల పోరాడాలని తెలిపారు. అనంతరం నూతన సీపీఐ(ఎం) పార్టీ గ్రామ శాఖను ఎన్నుకున్నారు. గ్రామ శాఖ కార్యదర్శిగా నర్సింగోజు రాజు, సభ్యులుగా వెన్నపూస సంపతి, నర్సింగోజు కనకరాజు, యాదయ్య, వెంకటయ్య, మల్లయ్య కుమార్, యాదలక్ష్మి, టి.రాజు తదితరులు ఉన్నారు.

రైతాంగ సాయుధ పోరాట స్ఫూర్తితో ఎర్రజెండాలు ఏకం కావాలి

ఎంసీపీఐ(యూ) కేంద్ర కమిటీ సభ్యుడు గోనె కుమారస్వామి

నవతెలంగాణ-పాలకుర్తి

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట స్ఫూర్తితో ఎర్రజెండాలన్ని ఐక్యం కావాలని ఎంసీపీఐ(యూ) కేంద్ర కమిటీ సభ్యులు గోనే కుమారస్వామి పిలుపునిచ్చారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాల్లో భాగంగా ఆదివారం మండల కేంద్రంలో గల తెలంగాణ రైతు సంఘం పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ విగ్రహానికి ఎంసీపీఐ(యూ) పాలకుర్తి నియోజకవర్గ కార్యదర్శి గుగులోతు అరుణ్‌నాయక్ తో కలిసి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మనువాదానికి ఎర్రజెండాల ఐక్యతే ఏకైక మార్గమన్నారు. భూమికోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం విష్ణ ఆగడాలను బెదిరిస్తూ నిజాం నవాబులకు వ్యతిరేకంగా సాగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం నేటి ఉద్యమాలకు స్ఫూర్తిదాయకమన్నారు. ఈకార్యక్రమంలో వరంగల్ డివిజన్ కార్యదర్శి మంద రవి, కనకం సంధ్య, బత్తిని కుమారస్వామి, ఉడుత గణేష్, ఉడుత భిక్షపతి, నల్లమల్ల కిరణ్, బత్తిని ప్రశాంత్, అశోక్, రాజు, ఎండి ఖాజర్‌బాషా, సాంబరాజు తదితరులు పాల్గొన్నారు.



వక్రదంతునికి 108 రకాల నైవేద్యాలు..

నవతెలంగాణ-జఫర్ గడ్

మండలకేంద్రంలోని ఆర్యవైశ్య సంఘం హాల్‌లో కొలువుదీరిన వక్రదంతునికి 108 రకాల నైవే ద్యాలతో మహా పూజా కార్యక్ర మాలను నిర్వహించారు. వారం రోజులుగా భక్తులచే పూజలందు కుంటున్న గణేషునికి ఆర్యవైశ్య మహిళలు ప్రతి ఇంటి నుండి ఐదు రకాల నైవేద్యాలను తీసుకుని వచ్చి పూజలను నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

పాత్రికేయులకు సన్మానం

సమాజంలో ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలలో ప్రజలచే మమేకమై ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకువస్తున్న మండల పాత్రికేయ బృందాన్ని ఆర్యవైశ్య గణేష్ ఉత్సవ కమిటీ, ఆర్యవైశ్య మండల శాఖ, పట్టణశాఖ శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈసన్మాన కార్యక్రమంలో చిట్టిమళ్ళ కృష్ణమూర్తి, గందె సోమన్న, అంచూరి యుగంధర్, రేవూరి శ్రీనివాస్, దాంశెట్టి రామయ్య, పాలకుర్తి రాజన్న, ఇమ్మడి అశోక్, బెలిదె హరిశంకర్, దొడ్డ రమేష్, రాజ్‌కుమార్, బజ్జూరి కృష్ణమూర్తి, బజ్జూరి మణికాంత్ తదితరులు పాల్గొన్నారు.

గణపతి మండపాల్లో.. మహా అన్నదానం..



నవతెలంగాణ- లింగాలగణపురం

మండలంలోని నవాబ్‌పేట, నెల్లుట్ల, లింగాలఘణపురం గ్రామా ల్లో మహా అన్నదాన కార్యక్ర మానికి ముఖ్యఅతిథిగా స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ సింగపురం ఇందిరా తనయుడు ఇమ్మానియేల్ రాజు స్థానికనేతర కాంటెస్ట్ జెడ్పీటీసి పోరెడ్డి మల్లారెడ్డిలు హాజరై మహా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ఇన్‌ఛార్జ్ బూడిద సదానందం గౌడ్, యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కీసర దిలీప్ రెడ్డి , ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు నర్సింగ రమేష్, కాంగ్రెస్ మండల యూత్ అధ్యక్షులు చీటకొరు సంపత్ , బీసీ సెల్ మండల అధ్యక్షులు బండ రమేష్ , మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు అబ్బాస్ , కుందారం మాజీ ఎంపీటీసీ రజిత ఉపేందర్‌గౌడ్, గ్రామస్తులు తదితరుల పాల్గొన్నారు.

పోషవ్వ మృతదేహానికి సీపీఐ(ఎం) నివాళి కుటుంబానికి పరామర్శ..

నవతెలంగాణ-బచ్చన్నపేట



బచ్చన్నపేట మండలం సోలామెయిల్ గ్రామానికి చెందిన కీర్తిశేషులు కామ్రేడ్ చింతల రంగయ్య సతీమణి చింతల పోషవ్వ అనారోగ్యంతో మరణించడంతో ఆదివారం సీపీఐ(ఎం) పార్టీ నాయకులు ఆమె పార్థివ దేహాన్ని సందర్శించి పూలమాలవేసి జోహార్లు అర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం, సానుభూతిని వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో చేర్యాల సీపీఐ(ఎం) పార్టీ మండల కార్యదర్శి కొంగరి వెంకట, మావో మండల కమిటీ సభ్యులు రేపాక కుమార్, ఎండి కరీం, దర్శనం రమేష్, బోయిని మల్లేశం, పుణ్యమైన సిద్దులు తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థికసాయం

నవతెలంగాణ-బచ్చన్నపేట



మండలంలోని సాల్వాపూర్ గ్రామ ంలో నడిగొట్టు శంకరయ్య ఇటీవల అనా రోగ్యం మృతి చెందారు. విషయం తెలు సుకున్న బోయిని కొండ స్వామి స్పం దించి తనవంతుగా రూ.3 వేలు ఆర్థిక సాయం అందించారు. ఈకార్యక్రమంలో కీసర కృష్ణ, వరిమడ్ల నారాయణ, గుడే పు కనుకయ్య, గునింటి భిక్షపతి, మహేష్, జహంగీర్, నాగరాజు, శ్రీకాంత్,నర్సింహులు పాల్గొన్నారు.

నవతెలంగాణ

5

మహబూబాబాద్

సోమవారం సెప్టెంబర్ 16, 2024 www.navatelangana.com

ప్రజలంతా ఆధ్యాత్మికత కలిగి ఉండాలి

పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినీ రెడ్డి



నవతెలంగాణ-తొర్రూరు

ప్రజలందరూ ఆధ్యాత్మిక భావన పెంపొందించుకోవాలని, విఘ్నేశ్వరుడి ఆశీస్సులతో నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తానని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినీరెడ్డి అన్నారు. వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా డివిజన్ కేంద్రంలోని కాంగ్రెస్ క్యాంప్ కార్యాలయంలో కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ అనుమాండ్ల ఝాన్సీ రాజేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కుమార్తె మాన్వి పేరిట నిర్వహించిన మహా అన్నదాన కార్యక్రమాన్ని పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి, ఎమ్మెల్యే భర్త రాజా రామ్మోహన్‌రెడ్డిలు ఆదివారం మధ్యాహ్నం ప్రారంభించారు. కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ హనుమాండ్ల ఝాన్సీరెడ్డితో కలిసి వినాయకునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గణనాథుని ఆశీస్సులతో ప్రజలు సుఖ సంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సమన్వయ కమిటీ అధ్యక్షుడు హనుమాండ్ల తిరుపతిరెడ్డి, టీపీసీసీ మాజీ సభ్యుడు కేతిరెడ్డి నిరంజన్‌రెడ్డి, కాంగ్రెస్ జిల్లా నాయకులు మామిడాల తిరుపతిరెడ్డి, గంజి విజయపాల్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోత్ హమ్యానాయక్, మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య, పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్, కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల కుమార్, రియాల్టర్ బొమ్మన బోయిన రాజేందర్‌యాదవ్, కాంగ్రెస్ నాయకులు చిత్తలూరి శ్రీనివాస్‌గౌడ్, పెదగాని సోమయ్య, నరేందర్‌రెడ్డి, అచ్చిరెడ్డి, ప్రసాద్ రెడ్డి, కిషన్‌యాదవ్, సధాకర్, వరప్రసాద్, మహిళ కాంగ్రెస్ బ్లాక్ అధ్యక్షురాలు పింగిలి ఉష, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బసనబోయిన రాజేష్ యాదవ్, యూత్ పట్టణ అధ్యక్షుడు మహేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజలు భక్తి భావం పెంపొందించుకోవాలి


ఎమ్మెల్యే మామిడాల యశస్వినీ రెడ్డి



నవతెలంగాణ- తొర్రూర్ రూరల్

గ్రామస్తులు భక్తి భావం పెంపొందించుకోవాలని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినీరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జ, హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డిలు అన్నారు. మండలంలోని సోమారం గ్రామంలో పంచముఖ అభయ ఆంజనేయస్వామి దేవాలయం వద్ద చింతకుంట్ల శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ అందరూ భక్తి భావం పెంపొందించుకోవాలన్నారు. ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత సాధ్యమన్నారు. ఆంజనేయస్వామి ఆశీస్సులతో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తామన్నారు. ఈకార్యక్రమంలో ప్రముఖ వైద్యులు డాక్టర్ కుందూరు రాజేందర్‌రెడ్డి, తొర్రూరు పీఏసీఎస్ చైర్మన్ కాకిరాల హరి ప్రసాద్, బ్లాక్ అధ్యక్షులు జాటోత్ హమ్యా నాయక్, టీపీసీసీ మాజీ కార్యదర్శి కేతిరెడ్డి నిరంజన్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సమన్వయ కమిటీ అధ్యక్షుడు హనుమాండ్ల తిరుపతి రెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల కుమార్, మాజీ సర్పంచ్ తమ్మడపల్లి సంపత్, గ్రామ అధ్యక్షుడు కక్కెర్ల సహదేవ్, యూత్ కాంగ్రెస్ నాయకులు మునిగే గిరిధర్, భిక్షమయ్య,పెరుమల ప్రభాకర్, పున్నం మధు, మేడి సాయిలు, వెంకన్న దామోదర్ కరుణాకర్, రాజు, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

మలిదశ ఉద్యమకారులను ప్రభుత్వం గుర్తించాలి



నవతెలంగాణ-కేసముద్రం రూరల్:

కేసముద్రం మండల తెలంగాణ మలిదశ ఉద్య మకారులు మండల కేంద్రంలోని ఆర్అండ్‌బి గెస్ట్ హౌస్‌లో ఆదివారం ఆత్మీయ సమా వేశం నిర్వహించారు. ఈ సమా వేశంలో ఉద్యమకారులు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో హామీ ఇచ్చిన ప్రకారం తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారులందరిని ప్రభుత్వం తరఫున గుర్తించి సత్కరించాలని, ప్రభుత్వం ద్వారా గుర్తించిన ఉద్యమకారులకు మండల కేంద్రంలో 250 చదరపు గజాల నివాస స్థలం కేటాయించి, డబుల్ బెడ్ రూం మంజూరు చేయాలని, నెలకు రూ.25వేలు పెన్షన్ అందించాలన్నారు. అర్హత గల ఉద్యమకారులకు ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలన్నారు. ఈసమావేశంలో ఉద్యమకారులు చాగంటి కిషన్, గుగులోతు దస్రు నాయక్, భట్టు శ్రీను, పింగిలి శ్రీనివాస్, షేక్ ఖాదర్, దండు శ్రీను, చిట్యాల వీరన్న, జనిగెల పరమేశ్వర్, కొలిపాక వెంకన్న, మంద భాస్కర్, వేంనర్సింహ రెడ్డి, బాల్‌మోహన్, సోమారపు వెంకటయ్య, వంగాల అశోక్, జనిగెల కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

ఉద్యమకారులకు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలి



నవతెలంగాణ-గార్ల:

ఎన్నికల సమయంలో తెలం గాణ ఉద్యమకారులకు సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని తెలం గాణ ఉద్యమ కారుల ఫోరం నియోజకవర్గ కన్వీనర్ కోమరాజు జగదీష్ కోరారు. స్థానిక అమరవీరుల స్థూపం వద్ద ఆదివారం ఏర్పాటు చేసిన ఉద్యమకారుల సమావేశంలో తెలంగాణ ఉద్యమ నాయకులు మాట్లాడుతూ నూతనంగా ఏర్పడ్డ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్‌రెడ్డి తెలంగాణ ఉద్యమకారులకి ఇచ్చిన హామీ లైన 250 గజాల ఇంటి స్థలం, తెలంగాణ ఉద్యమ కారులను గుర్తించడానికి కమిటీని ఏర్పాటు చేయాలని కోరారు. ఉద్యమ కారులకు అందరికి గుర్తింపు కార్డులు మంజూరు చేయాలని, రూ.5 వేల పెన్షన్, ఉచిత ఆరోగ్య కార్డులు, బస్‌పాస్‌లు ఇవ్వాలని, తెలంగాణ ఉద్యమ కారులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈకార్యక్రమంలో జేఏసీ చైర్మన్ జడ సత్యనారాయణ, ఉద్యమకారులు భూక్య నాగేశ్వరావు, గుగులోత్ సక్రు, వజ్రం నాగేశ్వరరావు, ఎస్.కె జానీ, సిహెచ్ వెంకట్, వి.రాజశేఖర్, బి. శ్రీను, మల్లిబాబు, గణేష్, రుక్మారావు, నాగ చారి, సునీత, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

స్మశాన వాటిక స్థలం యథేచ్ఛగా కబ్జా..!

కబ్జాదారుడిపై చర్యలు తీసుకోవాలి

70 ఏళ్ల నాటి స్థలం కబ్జా చేయడం హేయమైన చర్య..?



నవతెలంగాణ-పెద్దవంగర:

స్మశాన వాటిక స్థలాన్ని కబ్జా చేయడం హేయమైన చర్యని పూసలి కులస్తులు తన్నీరు గుర వయ్య, మున్నూరు రామ్ నారా యణలు అన్నారు. ఆదివారం మం డలంలోని చిట్యాల గ్రామంలో ఆక్రమణదారులు యథేచ్ఛగా కబ్జా చేసిన స్మశాన వాటిక స్థలాన్ని చూపించారు. అనంతరం నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు కబ్జా స్థలం వివరాలను వెల్లడించారు. గ్రామంలో పూసలి కుటుంబాలు 10 పైగా నివాసం ఉంటున్నాయని తెలిపారు. మా కులస్తులలో ఎవరూ మృతి చెందిన ఆ స్థలంలోనే గత 70 ఏళ్ల గా దహన సంస్కారాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. మా పూర్వీకుల కాలం నుండి ఎవరు మృతి చెందిన ఆ స్థలంలోనే దహన సంస్కారాలు చేపడుతున్నామని చెప్పారు. ఈస్థలాన్ని గ్రామానికి చెందిన రావుల తిరుమలారెడ్డి కబ్జా చేసి, ఆక్రమించుకున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల గ్రామానికి చెందిన పూసలి కులానికి చెందిన ఓ బాలుడు నీటి సంపులో పడి మృతిచెందాడు. దహన సంస్కారాల కోసం స్మశాన వాటికకు తీసుకెళ్లగా, లోపలికి వెళ్లకుండా చుట్టూ ముళ్లపొదలు వేసి, వరి నాట్లు పెట్టారని వాపోయారు. ఆనీటిలోనే బాబు అంత్యక్రియలు చేశామని తెలిపారు. మా పూర్వీకుల సమాధులు సైతం ఆస్థలంలోనే ఉన్నాయని, కబ్జాదారుడు సమాధుల చుట్టూ వరినాట్లు వేశారని పేర్కొన్నారు. దీనిపై అధికారులు వెంటనే స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో కిషోర్, మధు, పూసలి కులస్తులు తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంతమైన వాతావరణంలో గణేష్ నిమజ్జనం జరుపుకోవాలి

ఎస్సై జీనత్‌కుమార్



నవతెలంగాణ-గార్ల:

గణేష్ ఉత్సవాలు నిర్వహిస్తున్న కమిటీ సభ్యులు గణేష్ నిమజ్జనం రోజున నిర్వహించే శోభా యాత్ర లో ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని ఎస్సై జీనత్ కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో సూచనలు చేశారు. నిమజ్జనం యాత్రలో డిజే సౌండ్ బాక్స్‌లను ఉపయోగిస్తే సౌండ్ బాక్సులను సీజ్ చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ ఇతరులకు ఇబ్బందులు కలిగించ వద్దని, ఈ వేడుకలలో రెచ్చగొట్టే వ్యాఖ్యలను చేయవద్దని, బాణాసంచా కాల్చుట పూర్తిగా నిషేధమని, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నిమజ్జనం సమయంలో నీటి వద్ద తగిన జాగ్రత్తలు పాటించాలని, నీటి వద్దకు చిన్న పిల్లలు రాకుండా జాగ్రత్తలు తీసుకొని ప్రశాంతంగా నిమజ్జనం జరిగేందుకు సహకరించాలని కోరారు.

ప్రైవేటు ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా..



విద్యా ప్రమాణాల పెంపులో ప్రైవేటు పాఠశాలల పాత్ర కీలకం

పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి

ట్రస్మా ఆధ్వర్యంలో లిటిల్ ఫ్లవర్ పాఠశాలలో గురుపూజోత్సవం

నవతెలంగాణ-తొర్రూరు

విద్యా ప్రమాణాల పెంపులో ప్రైవేటు పాఠశాలల పాత్ర కీలకమని, మహబూబాబాద్ జిల్లా పాలకుర్తి నియోజకవర్గంలో ప్రైవేటు పాఠశాలల ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినీరెడ్డి అన్నారు. ఆదివారం డివిజన్ కేంద్రంలోని లిటిల్ ఫ్లవర్ ఉన్నత పాఠశాలలో తెలంగాణ రికగ్నైజ్డ్ స్కూల్ మేనేజిమెంట్ అసోసియేషన్ (ట్రస్మా) మహబూబాబాద్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో గురుపూజోత్సవ కార్యక్రమం నిర్వహించారు. జిల్లాలోని పలు ప్రైవేట్ పాఠశాలల ఉపాధ్యాయులకు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలను ప్రధానం చేశారు. ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి చేతుల మీదుగా ప్రైవేటు ఉపాధ్యాయులకు పురస్కారాలు ప్రధానం చేశారు. ఈకార్యక్రమానికి ట్రస్మా రాష్ట్ర ఉపాధ్యక్షులు అనుమాండ్ల దేవేందర్ రెడ్డి ప్రోగ్రాం చైర్మన్‌గా వ్యవహరించగా ట్రస్మా జిల్లా అధ్యక్షుడు ముత్తినేని జయప్రకాష్ అధ్యక్షత వహించారు. అనంతరం కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి, ట్రస్మా రాష్ట్ర అధ్యక్షులు ఎస్.మధుసూదన్ లతో కలిసి ఎమ్మెల్యే మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా గ్రామీణ ప్రాంతాల్లోని పేద బిడ్డలకు నాణ్యమైన విద్య అందించడంలో ప్రైవేట్ పాఠశాలలు కృషి చేస్తున్నాయని కొనియాడారు. పేద బిడ్డలకు కార్పోరేట్ స్థాయి విద్యను అందిస్తూ వారి అభ్యున్నతికి పాటుపడడంలో ప్రైవేటు పాఠశాలల పాత్ర కీలకమన్నారు. ప్రైవేటు పాఠశాలల ఉపాధ్యాయులకు ఆరోగ్య కార్డులు, అర్హులైన పేద ఉపాధ్యాయులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, జారీ చేసే విషయమై సీఎంతో మాట్లాడతానని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల వర్తింపు విషయంలో ప్రైవేటు పాఠశాలల ఉపాధ్యాయులకు సముచిత ప్రాధాన్యమిస్తామన్నారు. నిరుద్యోగ యువతకు ప్రైవేటు పాఠశాలలు ఉపాధి కల్పిస్తూ వారి కుటుంబాలకు చేయూతనిస్తున్నాయని తెలిపారు. ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీనిచ్చారు.ట్రస్మా రాష్ట్ర అధ్యక్షుడు సాదుల మధుసూదన్ మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలల్లో చదువుతున్న పేద విద్యార్థుల్లో 25 శాతం మందికి విద్యా హక్కు చట్టం కింద ఫీజు రీయంబర్స్ మెంట్ సౌకర్యం ప్రభుత్వం కల్పించాలని కోరారు. రాష్ట్రవ్యాప్తంగా 34 లక్షల మంది విద్యార్థులు ప్రైవేట్ పాఠశాలల్లో విద్యను అభ్యసిస్తున్నారన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో 25 లక్షల మంది విద్యార్థులు చదువుతున్నారన్నారు. రాష్ట్రంలో విద్యా పరిశోధన, అభివృద్ధి కేంద్రం ఏర్పాటుకై ట్రస్మాకు ప్రభుత్వం ఐదెకరాల స్థలం కేటాయించాలని కోరారు. అక్కడ ప్రైవేట్ పాఠశాలల ఉపాధ్యాయులకు శిక్షణ ఇవ్వడం ద్వారా నాణ్యమైన విద్య అందించడానికి వీలవుతుందన్నారు.ప్రైవేటు పాఠశాలల సమస్యల పరిష్కారానికి ఐక్యత అవసరమని సూచించారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య, ఎంఈఓ జి.రాము, ట్రస్మా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమేష్‌రావు, రాష్ట్ర కోశాధికారి రాఘవేందర్ రెడ్డి, రాష్ట్ర సలహాదారు భూపాల్ రావు, గోపాల్ రెడ్డి, జిల్లా ప్రధాన సలహాదారు శంబారెడ్డి, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి వెంకట్ రెడ్డి, రాష్ట్ర ఈసీ మెంబర్ ఖలీద్ పాషా, జిల్లా కోశాధికారి అప్పారావు, జిల్లా కార్యదర్శి యాకాంతం గౌడ్, మండల అధ్యక్షుడు రమేష్, ట్రస్మా ప్రతినిధులు పాల్గొన్నారు.

గణేష్ నిమజ్జనానికి సర్వం సిద్ధం

కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్



నవతెలంగాణ-మహబూబాబాద్

నిజాం చెరువులో నేడు సోమవారం జరగనున్న గణేష్ నిమజ్జనం ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్,ఎస్పీ సుధీర్ ఆర్ కేకన్, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో లు పరిశీలించారు ఆదివారం వారు వివిధ ప్రాంతాలను సందర్శించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో గణేష్ ఉత్సవ శోభాయాత్ర, నిమజ్జనం, పకడ్బందీగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. పట్టణంలోని ప్రధాన కూడళ్ళలో ట్రాఫిక్, శాంతి భద్రతల సమస్య రాకుండా పోలీసులు ముందస్తు ప్రణాళికలతో ఉన్నారని, షెడ్యూల్ ప్రకారం గణేష్ నిమజ్జనం కార్యక్రమం పూర్తి చేయుటకు సిబ్బంది అందరూ వారికి కేటాయించిన విధులను నిర్వహించాలని ఆదేశించారు, చెరువు వద్ద గజఈత గాళ్లను, లైఫ్ జాకెట్లు, బోట్లు సిద్ధంగా ఉంచామన్నారు. మున్సిపల్ పరిధి, గ్రామాలలో సూచించిన చెరువులలో మాత్రమే నిమజ్జనం చేయాలన్నారు. పోలీస్, మున్సిపల్, రెవెన్యూ, పంచాయతీరాజ్, విద్యుత్, తదితర శాఖలు కలిసి సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఎస్ఈ నరేష్, డీఎస్పీ తిరుపతి, జిల్లా మత్స్యశాఖ అధికారి వీరన్న, మున్సిపల్ కమిషనర్ రవీందర్, మున్సిపల్ డిఈ ఉపేందర్, స్థానిక తహసిల్దార్ భగవాన్ రెడ్డి, విద్యుత్ డిఈ విజయ్, సంబంధిత అధికారులు ఉన్నారు.

మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేసి ఉద్యోగ భద్రత కల్పించాలి

సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చాగంటి వెంకటయ్య



నవతెలంగాణ-నెల్లికుదురు

విపత్కర పరిస్థితిలో కూడా ప్రజలకు తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్ యూనియన్ వారు గ్రామ ప్రజలకు ఎన్నో రకాల సేవలు చేస్తూ అవసరమైతే వారి వంతు సహాయ సహకారాలు అందిస్తామని సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చాగంటి వెంకటయ్య, యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి బండ్ల అప్పిరెడ్డి, మండల కార్యదర్శి ఈసంపల్లి సైదులు అన్నారు. మండల కేంద్రంలోని తెలంగాణ గ్రామ పంచాయతి ఎంప్లాయిస్ అండ్ వర్కర్ యూనియన్ సీఐటీయూ మండల కమిటీ సమావేశాన్ని బల్లం ఎల్లయ్య అధ్యక్షతన ఆదివారం నిర్వహించారు ఈ సందర్భంగా సీఐటీయూ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చాగంటి వెంకటయ్య మాట్లాడుతూ గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికులు గత 40 సంవత్సరాలుగా గ్రామ ప్రజలకు అనేక సేవలందిస్తున్నారని, ప్రభుత్వాలు మారినినా పంచాయతీ సిబ్బంది బతుకులు మారడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పీఆర్‌సీ పరిధిలోకి గ్రామపంచాయతీ ఉద్యోగులను తీసుకోవాలని జీవో నెంబర్ 60 ప్రకారం వేతనాలు చెల్లించాలన్నారు. డిమాండ్లను తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం వారోత్సవాలలో అమలు చేయాలని లేని ఎడల రాష్ట్ర ప్రభుత్వం పై హైదరాబాదు కేంద్రంలో 48 గంటల దీక్షలు చేపట్టి ఉద్యమాలను ఉధృతం చేస్తామని తెలిపారు ఈకార్యక్రమంలో మండల అధ్యక్షులు మారబోయిన శ్రీను. మయ్య రాము ముంజంపల్లి యాకయ్య, రామకోటి మహమ్మద్, సుభాన్ జల్లే వెంకటమ్మ, ఆరేపల్లి రాధమ్మ భూక్య బిక్కు ,హెచ్ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

కార్మిక సంక్షేమ నిధిని కార్మికులకే కేటాయించాలి

బీసీడబ్ల్యూఎఫ్-సీఐటీయూ జిల్లా అధ్యక్షులు కొండ ఉప్పలయ్య



నవతెలంగాణ- మరిపెడ

కార్మికులకు కోసం కేటాయించిన కార్మిక సంక్షేమ నిధిని కార్మికులకే కేటాయించాలని బిల్డింగ్ అండ్ అదర్స్ కన్స్ట్రక్షన్ ఫెడరేషన్ (బీసీడబ్ల్యూఎఫ్ - సీఐటీయూ) అనుబంధ యూనియన్ జిల్లా అధ్యక్షులు కొండ ఉప్పలయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం అబ్బాయిపాలెం గ్రామంలో భవన నిర్మాణ కార్మిక సంఘం గ్రామ కమిటీ సమావేశం జినక సైదులు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి సీఐటీయూజిల్లా నాయకులు నందిపాటి వెంకన్న, కొండ ఉప్పలయ్య లు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ భవన ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమానికి ఉపయోగపడే సంక్షేమ బోర్డును బీమా రంగాలకు తాకట్టు పెట్టాలని కేంద్ర ప్రభుత్వం ప్రయత్నిస్తుందన్నారు. 1996లో అప్పటికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలో తీసుకొచ్చిన భవన నిర్మాణ కార్మిక చట్టం సెక్షన్ 18 కింద ఉన్న భవనం నిర్మాణ కార్మిక బోర్డును ను కేంద్ర ప్రభుత్వం తూట్లు పొడుస్తుందని వీరన్న ఆరోపించారు. సంక్షేమ బోర్డుని 2014లో ఆనాటి సీఎం కేసీఆర్ దానిని వెల్ఫేర్ బోర్డుగా మార్చి నిధులను దారి మళ్ళించారని విమర్శించారు. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక కూడా దానిని ప్రవేట్ కంపెనీలకు దారాదత్తం చేసి కార్మిక సంక్షేమానికి గండి కొట్టే ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. ఈనేపథ్యంలో ప్రభుత్వ విధానాలకు నిరసనగా సెప్టెంబరు 10 నుండి 22 వరకు రాష్ట్రవ్యాప్తంగా ప్రచారం ఆందోళన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అప్పటికి ప్రభుత్వాలు దిగిరాకపోతే ఈనెల 23న చలో హైదరాబాద్ కార్మికులతో పెద్ద ఎత్తున తరలివెళ్లి కార్మిక సంక్షేమ భవనాన్ని ముట్టడించాలని సీఐటీయూ పిలుపునిచ్చిందని తెలిపారు. అందుకు కార్మికులు పెద్ద ఎత్తున తరలివచ్చి కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా జరిగే ప్రజా ప్రదర్శనలో పాల్గొని, పోరాటాలకు మద్దతు ఇవ్వాలని కోరారు. ఈసమావేశంలో సంఘం గ్రామ అధ్యక్షులు జినక జామూర్తి, కార్యదర్శి జినక సైదులు, గ్రామ కమిటీ సభ్యులు రామచంద్ర, అనంతగిరి గురవయ్య, ఎర్ర వెంకన్న, రాఘవ వెంకన్న, జినక ఉపేందర్, మల్లయ్య, చిన్న నాగయ్య రాము, సుధాకర్, విజయ, ఉదయ్, తదితరులు ఉన్నారు.

వరద బాధితులకు నిత్యవసర సరుకులు పంపిణీ

నిర్మన్ ఆర్గనైజేషన్ సీనియర్ మేనేజర్ ఉషాకర్



నవతెలంగాణ-నెల్లికుదురు

మండలంలోని రావిరాల గ్రామంలోని వరద బాధితులకు నిర్మన్ ఆర్గనైజేషన్ సంస్థ సహకారంతో ఓపెన్ టెక్స్ కార్పొరేట్ వారి సౌజన్యంతో నిత్యవసర సరుకులను పంపిణీ చేసినట్లు నిర్మాణ ఆర్గనైజేషన్ సీనియర్ మేనేజర్ ఉషాకర్ తెలిపారు. ఆదివారం రావిరాల గ్రామ ప్రజలకు 170 కుటుంబాలకు 17 రకాల సరుకులు రూ.మూడు వేల విలువ చేసే కిట్లను ఆదివారం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆపదలో ఉన్నవారిని కాపాడేందుకు మా వంతు సహాయం చేస్తున్నామన్నారు రానున్న రోజుల్లో కూడా ఎన్నో సేవలు అందించేందుకు మేము కృషి చేస్తామన్నారు. ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడమే మా సంస్థ ఉద్దేశమని తెలిపారు. శ్రీ రామగిరి గ్రామ వాస్తవ్యులైన పోరండ్ల గణేష్, కళాధర్‌లు తమ వంతు సహకారాన్ని అందించారు, ఈ నిర్మన్ ఆర్గనైజేషన్ సంస్థ వ్యవస్థాపకులైన మయూర్ పట్నాలకు రావిరాల గ్రామస్తులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో నిర్మన్ ఆర్గనైజేషన్ కోఆర్డినేటర్స్ మహేష్, సాయి, వివేక్, అనిల్, వంశీ, రామకృష్ణ పాల్గొన్నారు.

సాయుధ పోరాటానికి వారసులు కమ్యూనిస్టులే..



సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అలువాల వీరయ్య

నవతెలంగాణ-మరిపెడ

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి నిజమైన వారసులు కమ్యూనిస్టులేనాని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ అల్వాల వీరయ్య అన్నారు. బిజెపి తెలంగాణ సాయుధ పోరాటాన్ని వక్రీకరించడం సరైంది కాదన్నారు . ఆదివారం మరిపెడ మండల కేంద్రంలోని వీర తెలంగాణ సాయుధ పోరాట వార్షికోత్సవాలు ప్రారంభించడం జరిగిందన్నారు. ఈసందర్భంగా మాట్లాడుతూ వీర తెలంగాణ సాయుధ పోరాటం ఆనాడు 1946 జూన్ లో మొదలై సెప్టెంబర్ 1951 లో ముగిసిందని ,ఈ పోరాటం భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం జరిగిందన్నారు. ఈ ఉద్యమం అది ముస్లింలకి హిందూ రాజులకు జరిగిన పోరాటం అని వక్రీకరిస్తుండడం సీపీఐ(ఎం) పూర్తిగా ఖండిస్తోందన్నారు. వీర తెలంగాణ సాయుధ పోరాటంలో 4000 మంది ప్రాణ త్యాగాలు చేశారని, అదేవిధంగా అన్ని వర్గాల వారు ఈ పోరాటంలో పాల్గొని గ్రామ స్వరాజ్యాన్ని ఏర్పాటు చేసుకోవడం జరిగిందన్నారు. ఈకార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు నందిపాటి వెంకన్న, గుండగాని మధుసూదన్, కొండ ఉప్పలయ్య, కందాల రమేష్, వైఎస్‌సంఘ జిల్లా సహాయ కార్యదర్శి కొక్కు శ్రీదేవి, గడ్డం ఇద్దమ్మ , గుమ్మిడిల్లి గణేష్ బాణాల గోపి, పెన్ డ్రైవ్ ఎల్లయ్య, సందీప్, రాజు, ఉపేందర్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

మానుకోటలో 18న సావిత్రమ్మ సంస్మరణ సభ

నవతెలంగాణ-మహబూబాబాద్

సీపీఐ(ఎం)అనుబంధ ఐద్వా మహబూబాబాద్ పట్టణ అధ్యక్షురాలు సూర్ణపు సావిత్రమ్మ సంస్మరణ సభ ఈనెల 18న మానుకోటలోని ఆర్తి గార్డెన్‌లో నిర్వహిస్తున్నట్లు సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి సాధుల శ్రీనివాస్ తెలిపారు. ఈసంస్మరణ సభకు సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం కేంద్ర కమిటీ సభ్యులు జి.నాగయ్య, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సుంకరి వీరయ్యలు హాజరవుతారని తెలిపారు. అలాగే సీపీఐ(ఎం) పార్టీ నాయకులు కార్యకర్తలు భారీ ఎత్తున హాజరవుతారని, వివిధ రాజకీయ పార్టీ నాయకులు కూడా హాజరు అవుతారని తెలిపారు.

అలుపెరుగని పోరాట యోధుడు ఏచూరికి కార్మికుల నివాళులు

నవతెలంగాణ-గార్ల:

వామపక్ష ఉద్యమంలో సుదీర్ఘ కాలం పాటు నమ్మిన సిద్ధాంతం కోసం తుదిశ్వాస వరకూ పోరాడిన మహ నాయకుడు సీతారాం ఏచూరి అని సీఐటీయూ మండల కార్యదర్శి కందునూరి శ్రీనివాస్ అన్నారు. ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన సీపీఐ(ఎం) జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి చిత్ర పటానికి స్థానిక మంగపతిరావు భవనంలో ఆదివారం పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈసందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ సీతారాం ఏచూరి మరణం బడుగు, బలహీన, అణగారిన వర్గాలకు ముఖ్యంగా కార్మిక ఉద్యమాలకు తీరని లోటని అన్నారు. ప్రపంచ దేశాలలో అనేక అంశాలపై విషయ పరిజ్ఞానం కలిగిన ఏచూరి ఎందరికో ఆదర్శంగా నిలిచారని, సీతారాం ఏచూరి ఆశయసాధనకొరకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో సీఐటీయూ నాయకులు టి.నాగేశ్వరరావు, ప్రవీణ్‌కుమార్, కోటయ్య, రాంబాబు, రామకృష్ణ, ప్రసాద్, రాజేష్, శ్యామ్, అంజయ్య తదితరులు ఉన్నారు.



సావిత్రమ్మ కుటుంబానికి సీపీఐ(ఎం) పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు జి.నాగయ్య పరామర్శ



నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ సీపీఐ(ఎం)పార్టీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సూర్ణపు సోమయ్య సతీమణి సూర్ణపు సావిత్రమ్మ ఇటీవల అకాల మృతి చెందగా బాధ తప్త హృదయాలతో శోకసముద్రంలో ఉన్న వారి కుటుంబాన్ని సీపీఐ(ఎం) పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు జి.నాగయ్య కుటుంబాన్ని సందర్శించి చిత్రపటానికి శ్రద్ధాంజలి ఘటించి జోహార్లు అర్పించారు. తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ టీజీవో రాష్ట్ర నాయకులు ఇటీవల ఉమ్మడి వరంగల్ జిల్లా రిజిస్టర్ గా విధులు నిర్వహించిన హరికోట్ల రవి, బహుజన సమాజ్‌వాద్ పార్టీ బీఎస్పీ దార్ల శివరాజ్, మాజీ జెడ్పీటిసి మూలగుండ్ల వెంకన్న, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కాట భాస్కర్, అడ్వకేట్ కొంపెల్లి వెంకన్న, ఎస్టీ సెల్ రాష్ట్ర నాయకులు గుగులోతు వెంకట్ చాంద్ పాషా, సీపీఐ(ఎం) పార్టీ సీనియర్ నాయకులు చింతల భిక్షపతి, పలువురు నేతలు ప్రముఖులు సూర్నపు సోమయ్య కుటుంబానికి సంతాప సానుభూతిని తెలిపారు.

వెంకటేశ్వర స్వామికి సహస్ర నామర్చన

నవతెలంగాణ-కేసముద్రంరూరల్



కేసముద్రం మండల కేంద్రంలో ఆదిదేవ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం శ్రీవారి ఉత్సవ విగ్రహాలకు స్వపనం, అబిషేకం అలంకరణ పుష్పార్చన, సహస్రనామార్చన పుష్ప మాలికలతో ఆరడుగుల వెంకటేశ్వర స్వామిని అలంకరించుకొని పూజా కార్యక్రమం జరిపారు. ఈకార్యక్రమానికి మండల కేంద్రంలోని మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని పూజలు చేశారు ఈ కార్యక్రమానికి ఆదిదేవ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు ఓలం శ్రీనివాస్, మంచన శ్రీనివాస్, శ్యామ్ కుమార్, రావుల మురళి పొలం సతీష్ దామెరకొండ ప్రవీణ్, చందా గోపి భక్తులు పాల్గొన్నారు.

టీపీసీసీ అధ్యక్షుడికి మహేష్‌కుమార్‌గౌడ్‌కు వరంగల్ ఎంపీ శుభాకాంక్షలు

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి



తెలంగాణ నూతన పీసీసీ అధ్యక్షుడిగా ఆదివారం హైదరాబాద్‌లోని గాంధీ భవన్‌లో పదవి బాధ్యతలు స్వీకరించిన మహేశ్‌కుమార్‌గౌడ్‌ను వరంగల్ ఎంపీ కడియం డాక్టర్ కావ్య మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

గణేష్ నిమజ్జనం ప్రశాంత నిర్వహిణకు ఏర్పాట్లు పూర్తి

వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద

నవతెలంగాణ-వరంగల్

గణేష్ నిమజ్జనోత్సవాలను ప్రశాంత వాతావరణం లో నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేసిన ట్లు జిల్లా కలెక్టర్ సత్య శారదా పేర్కొన్నారు.ఆదివారం వరంగల్ పట్టణంలోని చిన్నవడ్డేపల్లి చెరువు, బెస్తం చెరువు, ఉర్సు రంగసముద్రం చెరువు, అగర్తల చెరువు తదితర గణేష్ నిమజ్జన ప్రాంతాల ఏర్పాట్లను కలెక్టర్ క్షేత్ర స్థాయిలో జిడ బ్ల్యూఎంసీ కమిషనర్ అశ్విని తానాజీ వాఖేడే, ఆదనపు కలెక్టర్ సంధ్యారాణి సంబంధిత శాఖల అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సంద ర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నేషనల్ గ్రీన్ ట్రిబ్యు నల్ ఆదేశాల మేరకు కోట చెరువులో గణేష్ విగ్రహాల నిమజ్జనం నిషేధించడం జరిగిందని, ఈ చెరువుకు బదులుగా సమీపంలో గల దేశాయిపే టలోని చిన్నవడ్డేపల్లి చెరువులో అదనంగా క్రేన్లు, ఏర్పాట్లు చేయడం జరిగిందని అన్నారు. కావున గణేష్ ప్రతిమలను కోట చెరువులో నిమజ్జనం చేయకుండా గణేష్ ఉత్సవ కమిటీలు, భక్తులు సహకరించాలని కలెక్టర్ కోరారు. భక్తులకు అసౌ కర్యం కలుగకుండా, ఏలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని అన్నారు. చెరువు వద్ద బారికేడ్లు క్రేయిన్ల ను, లైటింగ్‌ను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. చెరువులు, కాలువల్లో భారీగా నీరు ఉన్నందున ఎలాంటి ప్రమాదాలు జరుగకుండా డీఆర్ఎఫ్ బందాలు, గజ ఈతగాళ్ళు, ఫైర్‌సిబ్బందిని అందు బాటులో ఉంచుతున్నామని చెప్పారు.గణనాథు ని నవరాత్రులు పూజించిన అనంతరం భక్తిశ్ర ద్ధలతో నిమజనం చేయుటకు సోమవారం మధ్యా హ్నం నుండి నిమజ్జనం చేసే క్రమంలో భక్తిశ్రద్ధ లతో సాగసంపుటకు భక్తులు కషి చేయా లని కలెక్టర్ సూచించారు. నిమజ్జనానికి పోలీసు బందో బస్తుతో సహా అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిం దని, నిమజ్జన కార్యక్రమం ప్రశాంతంగా జరిగేలా ఉత్సవా కమిటీ సభ్యులు, గణేష్ మండల్ నిర్వా హకులు ప్రజలు సహకరించి కలెక్టర్ కోరారు.ఈ కార్యక్రమంలో ఆర్డీఓ కష్ణవేణి, మునిసిపల్, విద్యు త్, ఇరిగేషన్, ఆర్ అండ్ బి, శరీస్ పాల్గొన్నారు.



కోట చెరువులో గణేష్ నిమజ్జనం చేయొద్దు

వరంగల్ ఏసీపీ నందిరాం నాయక్

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ ఇచ్చిన ఆదేశాల మేరకు రేపు కోట చెరువులో ఎవరు గణేష్ విగ్రహాలు నిమజ్జనం చేయవద్దని, ఇక్కడ నిమజ్జనం చేయాలనుకున్న గణేష్ విగ్రహాలను దేశాయిపేటలోని చిన్నవడ్డేపల్లి చెరు వులో అదనంగా మరొక నాలుగు క్రేన్లను ఏర్పాటు చేసినట్టు తెలిపారు. రెండో కట్టను కూడా లైటింగ్స్ రోడ్డు రిపేరు ప్రత్యేక నిమజ్జనం నిమిత్తం ఏర్పాటు చేసినట్టు చెప్పారు. అన్ని విగ్రహాలు చిన్న వడ్డేపల్లిలో దేశాయిపేటలో నిమజ్జనం చేయాల్సి వుంటుందని, ట్రిబ్యునల్ ఇచ్చిన ఆదేశాలను గౌరవిస్తూ గణేష్ నవరాత్రి ఉత్సవ కమిటీలు, భక్తులు ఎవరుకూడా గణేష్ ప్రతిమలను కొత్తచెరువులో నిమజ్జనం చేసేందుకు రావద్దన్నారు. చిన్న వడ్డెపల్లి చెరువులో నిమజ్జనం చేసేందుకు పూర్తి స్థాయిలో బారికెట్లు పూర్తిస్థాయి లైటింగ్స్ రోడ్డుకు మరమ్మత్తులు జిడబ్ల్యుఎంసి సహకారంతో, ఏడీ మైనింగ్ క్రేన్ల అదనంగా క్రేన్ల ఏర్పాటు ఏర్పాట్లు చేసినట్టు తెలిపారు.ఈ మార్పును భక్తులు స్వాగతిస్తూ పోలీసులకు పూర్తిస్థాయిలో సహాయ సహకారాలు అందించాలని వరంగల్ ఏసీపీ ప్రజలకు సూచించారు.

మృతుల కుటుంబాలకు సేవ నిధి అందజేత

నవతెలంగాణ-పర్వతగిరి



వర్ధన్నపేట మండలంలోని ఉప్పరపల్లిలో వివిధ కారణాలతో ఇటీవల మృతి చెందిన చెలకలపల్లి యాకయ్య, పసునూరి లక్ష్మీనారాయణ, కుటుంబాలకు శ్రీమణికంఠ గ్రామైక్య సంఘం సామాజిక సేవ నిధి ఆర్థిక సహాయాన్ని ఒక్కొక్కరికి 5000 చొప్పున 10,000 విలువ గల చెక్కులను ఆదివారం డిఆర్డిఏ-సెర్ప్ కమ్యూనిటీ కోఆర్డినేటర్ గోలి కొమురయ్య వీవో ప్రతినిధులతో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళా స్వయం సహాయక సంఘంలో సభ్యురాలు అయుండి మణికంఠ గ్రామైక్య సంఘంలో సామాజిక సేవ నిధి కింద సంవత్సరానికి రూ.100 చెల్లించాలి. అలా సభ్యత్వం కలిగిన ప్రతి సభ్యురాలి కుటుంబంలో భార్య, భర్తలలో ఎవరు మరణించిన ఆ కుటుంబానికి ఒకరికి రూ.5000 చొప్పున ఆర్థిక సహాయం వీవో సామాజిక నిధి నుండి అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివో అధ్యక్ష కార్యదర్శులు భవాని, యాకలక్ష్మి, ఇతర ఓబి సభ్యులు సంధ్య, సునీత, నర్మదా, పూజ, ఆదర్శ సంఘాల అధ్యక్షుడు ఆగపాటి శ్వేత, రాధిక, రజిత పాల్గొన్నారు.

నేడు ఉద్యమకారుల చైతన్య యాత్ర

జిల్లా మహిళ ఉపాధ్యక్షురాలు శాడ సరితరెడ్డి

నవతెలంగాణ-నెక్కొండ



నర్సంపేట పట్టణంలో ఈనెల 16న దక్షిణ తెలంగాణ ఉద్యమకారుల చైతన్య బస్సు యాత్రను రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్‌రావు, రాష్ట్ర మహిళ ఫోరమ్ అధ్యక్షురాలు జ్యోతి రెడ్డి చేపట్టిన యాత్రను విజయవంతం చేయాలని వరంగల్ జిల్లా మహిళ ఉపాధ్యక్షురాలు శాడ సరితరెడ్డి అన్నారు. మండల కేంద్రంలో నందగిరి రజినీకాంత్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై సరితరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ తొలి, మలిదశ, ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారులు అందరు నేడు జరిగే బైక్ ర్యాలీకి అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఉద్యమకారులందరికి రాష్ట్ర ప్రభుత్వం హామీఇచ్చిన 250 గజాల ఇండ్ల స్థలాలు, హెల్త్ కార్డులు , ఉద్యమ కారుల గుర్తింపు కార్డులు , రూ.25 వెల పెన్షన్ ఉద్యమకారుల అందరికి అందజేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు. నెక్కొండ, చెన్నారావుపేట, దుగ్గొండి, నల్లబెల్లి ఖానాపూర్,నర్సంపేట మండలాల ఉద్యమకారులు సోమవారం 16 తేదీన ఉదయం 9 గంటలకు నర్సం పేటలోని అంబెద్కర్ సెంటర్లలో హాజరై బైక్ ర్యాలీలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు అల్లి యాదగిరి, మల్లాడి వీరారెడ్డి,జిల్లా అధికార ప్రతినిధి ఆకుల సాంబరావు, జిల్లా మీడియా ఇంచార్జి నర్మెట యాదగిరి,నెక్కొండ అధ్యక్షులు కొత్త సంపత్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి కార్యదర్శి కత్తుల సదానందం,చెన్నారావు మండల గౌరవ అధ్యక్షులు అంగోతు వీరసింగ్,మహిళ మండల ఫోరమ్ అధ్యక్షురాలు బండి పద్మ ప్రధాన కార్యదర్శి మెడిద లక్మన్, కార్యదర్శి బాణోత్ గణేష్, అంతుల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

నిమజ్జన కోసం పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలి

జిల్లా పంచాయతీ అధికారి ఒంటేరు దేవరాజ్

నవతెలంగాణ-ములుగు



జిల్లాలోని అన్ని మండలాల అభివద్ధి అధికారులు, మండల పంచాయతి అధికారులు పంచాయతీ కార్యదర్శుల సమన్వయంతో సోమ, మంగళ వారాలలో జిల్లాలో జరిగే వినాయక నిమజ్జనం కొరకు అన్ని గ్రామ పంచాయతీల పంచాయతీ కార్యదర్శులు వినాయక నిమజ్జనం ఏర్పాట్లు చేసేలా చెరువులు, కుంటలు, వాగుల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తగిన ఏర్పాట్లను జాగ్రత్తలతో చేయగలరని జిల్లా పంచాయతీ అధికారి ఒంటేరు దేవరాజ్ ఆదివారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యంగా ములుగు గ్రామపంచాయతీ పరిధిలోని తోపుకుంట, చల్వాయి గ్రామ పంచాయతీ పరిధిలోని గౌరారం చెరువు, గంగారం గ్రామ పంచాయతీ పరిధిలోని అన్నవరం పెద్ద చెరువు, మేడారం గ్రామపంచాయతీ పరిధిలోని జంపన్న వాగు,ముళ్లకట్ట బ్రిడ్జి వద్ద గల నిమజ్జన ప్రదేశాలలో జెసిబిలు, గజఈత గాళ్లు అందుబాటులో ఉండేలా ఏర్పాటు చేసుకోగలరన్నారు.

ఎకో ఫ్రెండ్లీ గణపతికి విశేష పూజలు

నవతెలంగాణ-నెక్కొండ

పర్యావరణ పరిరక్షణలో విద్యార్థుల భాగస్వామ్యాన్ని పెంచే దిశలో నెక్కొండ మండల కేంద్రంలోని గౌతమి విద్యానికేతన్ ఉన్నత పాఠశాల యాజమాన్యం ముందుకు సాగుతోంది. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలు పర్యావరణానికి ప్రయోజనకరంగా ఉండవని గుర్తించి పర్యావరణ పరిరక్షణపై విద్యార్థులను చైతన్య పరుస్తున్న ఉపాధ్యాయులు ఆచరణలో అమలు చేసి చూపిస్తున్నారు. గౌతమీ విద్యానికేతన్ హై స్కూల్ కరస్పాండెంట్ అనంతుల మురళీధర్ విశాల లక్ష్మి దంపతులు,ప్రిన్సిపల్ అనంతుల కల్పన ఆధ్వర్యంలో వరుసగా ఐదో సంవత్సరం కూడా ఎకో ఫ్రెండ్లీ వినాయకుడిని గణపతి నవరాత్రుల సందర్భంగా నెలకొల్పి పూజలు చేశారు. గణపతి నవరాత్రి ఉత్సవాలలో పాఠశాలలో ఏర్పాటుచేసిన గణపతిని వివిధ రకాల పండ్లు కూరగాయలతో అలంకరించి శాఖంబరి రూపంలో భక్తులకు, విద్యార్థులకు దర్శనం కల్పించారు. ఎకో ఫ్రెండ్లీ గణపతికి శనివారం,ఆదివారం శ్రీరామలింగేశ్వర స్వామి దేవాలయం అర్చకులు బీవీయస్ శాస్త్రి ఆధ్వర్యంలో విశేష పూజలు జరిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నిమజ్జనోత్సవంలో ట్రాఫిక్ ఆంక్షలు

అంబర్ కిషోర్ ఝా

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

వరంగల్, హన్మకొండ, కాజీపేట త్రినగరాల్లో నిమజ్జనోత్సవం సందర్భంగా శోభాయాత్ర నిర్వహిస్తుండడంతో ట్రాఫిక్‌కు అంతరాయం కలుగకుండా పలు నిర్ణయాలు తీసుకున్నట్లు వరంగల్ పోలీసు కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఒక ప్రకటనలో పేర్కొన్నారు. నగరంలో పెద్దస్థాయిలో నిమజ్జనానికి విగ్రహాలను తరలించే మార్గాల్లో ఎలాంటి ట్రాఫిక్ అంతరాయం కలుగకుండా త్రినగరాల్లో ట్రాఫిక్‌కు సంబంధించి పలు ఆంక్షలు విధించినట్లు తెలిపారు. ట్రాఫిక్ ఆంక్షల్లో భాగంగా సోమవారం మధ్యాహ్నం 12గంటల నుండి మంగళవారం ఉదయం 10గంటల వరకు ఈ ట్రాఫిక్ ఆంక్షలు అమలులో వుంటాయని వివరించారు.

భారీ వాహనాల మళ్లింపు

ములుగు, భూపాలపల్లి వైపు నుండి వచ్చే భారీ వాహనాలు హైద్రాబాద్‌కు వెళ్లవలసినవి ఆరేపల్లి వద్ద ఔటర్‌రింగ్ రోడ్డు నుండి వెళ్లవలెను. భూపాలపల్లి, పరకాల నుండి ఖమ్మం వెళ్లవలసిన వాహనాలు ఆరేపల్లి వద్ద ఔటర్ రింగ్ రోడ్డు నుండి కరుణాపురం, మడికొండ, కడిపికొండ, నాయుడు పెట్రోల్ పంప్ మీదుగా వెళ్లవలెను. భూపాలపల్లి, పరకాల నుండి వచ్చి భారీ వాహనాలు నర్సంపేట వైపుకు వెళ్లవలసినవి కొత్తపేట, రెడ్డిపాలెం, జాన్‌పీరీలు, గొర్రెకుంట నుండి వెళ్లవలెను. సిటీ లోపలికి వచ్చు భారీ వాహనాలు సిటీ అవతల ఆపుకోవలెను. నిమజ్జన సమయంలో ఎలాంటి వాహనాలు సిటీ లోపలికి అనుమతించబడవు.

వరంగల్ నగరంలోని వాహనాలకు ఆంక్షలు

ములుగు, పరకాల వైపు నుండి వచ్చే బస్సులు వయా పెద్దమ్మగడ్డ నుండి కెయుసి, సిపిఓ అంబేద్కర్ సెంటర్, ఏషియన్ శ్రీదేవి మాల్ మీదుగా బస్టాండ్‌కు చేరుకోవాల్సి వుంటుంది. హన్మకొండ బస్టాండ్ నుండి బయలుదేరి ములుగు, కరీంనగర్‌వైపు వెళ్లాల్సిన బస్సులు వయా ఏషియన్ శ్రీదేవి మాల్, అంబేద్కర్ సెంటర్, సిపిఓ ద్వారా కెయుసి జంక్షన్ మీదుగా వెళ్లాల్సి వుంటుంది. హన్మకొండ బస్టాండ్ నుండి బయలుదేరే నర్సంపేట, కొత్తగూడెం, భద్రాచలం, తొర్రూరు, ఖమ్మం వైపు వెళ్లే బస్సులు వయా బాలసముద్రం, అదాలత్, హంటర్‌రోడ్డు మీదుగా వెళ్లాల్సి వుంటుంది. వరంగల్ బస్టాండ్ నుండి హన్మకొండ వైపు వచ్చే బస్సులు చింతల్ బ్రిడ్జి నుండి రంగశాయిపేట మీదుగా నాయుడు పెట్రోల్ పంప్, ఉర్సుగుట్ట, అదాలత్, బాలసముద్రం రోడ్డు మీదుగా హన్మకొండకు చేరుకోవాలి.

శోభాయాత్రకు మార్గం..

చిన్నవడ్డేపల్లి చెరువులో నిమజ్జనం చేయు విగ్రహాలు కాశిబుగ్గ, పోచమ్మమైదాన్, దేశాయిపేట మీదుగా వెళ్లి నిమజ్జనం అనంతరం వయా ఎనుమాముల మార్కెట్ నుండి కాశిబుగ్గ మీదుగా తిరిగి వెళ్లాలి. హన్మకొండకు చెందిన భారీ వినాయక విగ్రహాలు కోట చెరువు లేదా చిన్న వడ్డేపల్లి చెరువులో నిమజ్జనానికి వెళ్లవలెను. కోట చెరువు వైపు నిమజ్జనం కొరకు వెళ్లే వాహనాలు పెద్దమ్మగడ్డ, ములుగు జంక్షన్, ఎంజిఎం, ఆటో నగర్ మీదుగా కోట చెరువుకు వెళ్లవలెను. కోట చెరువులో వినాయక విగ్రహ నిమజ్జనం అనంతరం హనుమాన్ జంక్షన్, పెద్దమ్మగడ్డ, కెయుసి జంక్షన్ మీదుగా తిరిగి వెళ్లాలి. సిద్దేశ్వర గుండంలో నిమజ్జనం చేయు విగ్రహాలు ఆరు అడుగుల ఎత్తు వరకు వుండి ట్రాక్టర్, టాటా ఏస్‌లలో వచ్చే వాటిని మాత్రమే అనుమతించడం జరుగుతుంది. ఈ శోభాయాత్ర హంటర్‌రోడ్డు, అదాలత్, సిపిఓ, హన్మకొండ చౌరస్తా, బాలాంజనేయ స్వామి టెంపుల్ మీదుగా వెళ్లి నిమజ్జనం చేసుకొని అనంతరం వయా న్యూ శాయంపేట మీదుగా తిరిగి వెళ్లాలి. ఎక్సైజ్ కాలనీ, రెవెన్యూ కాలనీ, వడ్డేపల్లి ప్రాంతాల నుండి వచ్చే వినాయక విగ్రహాలు అన్ని బంధం చెరువులో నిమజ్జనం చేయాలని సూచించారు.

నిమజ్జన ఉత్సవాలను ప్రశాంతంగా నిర్వహించుకోవాలి

బాణాసంచా, డీజేలకు అనుమతి లేదు

సీసీ కెమెరాల ద్వారా నిమజ్జన ప్రాంతాలలో నిఘా వ్యవస్థ పర్యవేక్షణ

జిల్లా ఎస్పీ డాక్టర్ శబరిష్

నవతెలంగాణ-ములుగు



ములుగు జిల్లాలో ప్రజలందరూ గణపతి నవరాత్రి ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో పూర్తి చేసుకోవడం జరిగిందని, నిమజ్జన కార్య క్రమాన్ని సైతం ప్రశాంతంగా నిర్వహించుకోవాలని జిల్లా ఎస్పీ డాక్టర్ శబరిష్ తెలిపారు. ఆదివారం జిల్లా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ యంత్రాంగం పూర్తి అప్రమత్తతతో విధులను నిర్వర్తిస్తుందని, నిమజ్జన కార్యక్రమానికి జిల్లా వ్యాప్తంగా స్థానిక పోలీసు సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేసినట్టు తెలిపారు. జిల్లాలో ముఖ్యంగా ముళ్లకట్ట గోదావరి బ్రిడ్జి వద్ద, ములుగు పట్టణంలో తోపుకుంట చేరువు, జంపన్న వాగు వంటి ప్రధాన నిమజ్జన ప్రాంతాలలో డీఎస్పీ సీఐ అధికారులను ప్రత్యేకంగా కేటాయించడం జరిగిందని, ఇతర గ్రామాలలో స్థానిక పోలీసులు ప్రజల సంరక్షణ కోసం అందుబాటులో ఉంటారని,పెట్రోలింగ్ నిర్వహిస్తూ పర్యవేక్షించడం జరుగుతుందని తెలిపారు. గణేష్ విగ్రహాల ప్రధాన నిమజ్జన ప్రాంతాలు-పోలీస్ స్టేషన్ వారిగా ములుగు-తోపుకుంట చెరువు, వెంకటాపూర్ - గ్రామ స్థానిక చెరువులు, జవహర్ నగర్ చెరువు, తోపుకుంట చెరువు,పస్రా-గౌరారం ట్యాంక్, చల్వాయి, తాడ్వాయి-జంపన్న వాగు, ఏటూరు నాగారం-గోదావరి నది, ముల్లకట్ట, కన్నాయిగూడెం- తుపాకులగూడెం బ్యారేజ్, గోదావరి ముళ్లకట్ట, వాజేడు-గోదావరి నది, ముల్లకట్ట, వెంకటాపురం-బొల్లకట్టు వాగు, మంగపేట-గోదావరి నది ముళ్లకట్ట, పేరూరు - గోదావరి ఫెర్రి పాయింట్‌లలో జిల్లా వ్యాప్తంగా ప్రధాన రహదారులు నిమజ్జన ప్రాంతాలలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయడం జరిగిందని, పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించడం జరుగుతుందని, ప్రజలందరూ గణేష్ నిమజ్జన శోభాయాత్రను భక్తి భావంతో శాంతియుతంగా జరుపుకోవాలని ఎస్పీ తెలిపారు.

గణేష్ మండపాల వద్ద మహాన్నదానం

నవతెలంగాణ-గీసుగొండ



మండలంలోని కొమ్మల గ్రామంలో సామాజిక వేత్త, పారిశ్రామికవేత్త కాంగ్రెస్ జిల్లా నాయకుడు అల్లం బాలకిషోర్‌రెడ్డి మహా అన్నప్రసాద వితరణ ఘనంగా నిర్వహించారు. అల్లం బాలకిషోర్ రెడ్డి సతీమణి స్వప్నదేవి అన్న ప్రసాద వితరణ కార్య క్రమంలో పాల్గొని ప్రారంభించారు.ఈ కార్య క్రమంలో కాంగ్రెస్ మండల నాయకులు అల్లం మర్రెడ్డి, వీరగొని రాజ్ కుమార్, కొమ్ము శ్రీకాంత్,గోనె మల్లారెడ్డి, మర్రి క్రాంతి, కందికొండ రాజు, కునమల అనిల్, గుర్రపు మల్లేష్, కొమ్మల గ్రామస్తులు భోగి శ్రీను, ఈర్ల ప్రవీణ్, జన్ను రమేష్, నగరపు స్వామి, అశోక్ రవి, రాజు, కదారి రాజు, రవి, నరేష్, శ్రవణ్, బట్టమేకల రాజయ్య, నాగారపు సుధాకర్, మధు సాయిల్ నరేందర్ పాల్గొన్నారు.

పర్వతగిరి : మండల కేంద్రంలోని శివపుత్ర యూత్, ఆర్యవైశ్య సంఘం, వారి అధ్వర్యంలో గణపతి నవరాత్రి వేడుకలలో భాగంగా ఆదివారం మహాన్న ప్రసాదం వితరణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చింతపట్ల మాలతి సోమేశ్వర్ రావు మాజీ ఎంపీటీసీ మాడుగుల రాజు వీరితో పాటు రంగు కుమార్ (పర్టిలైజర్) మాజీ వార్డు సభ్యులు నాగుల బాబు, చిదురు తిరుపతి, కొండోజు నవీన్, లోకేష్, మోహనాచారి, సంతోష్, వంశీ, దారం పూర్ణచందర్, చిదురాల వేణుగోపాల్, దారం రాము, బోట్ల శ్రీకాంత్, చిన్నపెల్లి అజయ్ పాల్గొన్నారు.

చెన్నారావుపేట : మండల కేంద్రంలోని భ్రమరాంబ సమేత సిద్దేశ్వరాలయంలో ఏర్పాటు చేసిన గణేష్ మండపం వద్ద గణపతి నవరాత్రి ఉత్సవాల్లో 9వ రోజు గణనాథునికి మఠం భిక్షపతి శాస్త్రి,గణేష్ శాస్త్రి, సాయి శాస్త్రి,నరేష్ శాస్త్రిల ఆధ్వ ర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామానికి చెందిన కేతిడి విమల-రాజిరెడ్డి దంపతుల కుటుంబ సభ్యులు మహాన్నదాన కార్యక్ర మాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా రాజిరెడ్డి మాట్లాడుతూ గణేష్ నవరాత్రుల్లో భాగంగా పేద ప్రజలకు ఒకపూట ఆహారాన్ని అందించాలని సంకల్పంతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో తోట రాము,కేతిడి జైపాల్ రెడ్డి, కేతిడి శ్రీనివాస్‌రెడ్డి, గట్ల కష్ణయ్య, ఈగ విద్యాసాగర్, కంకల రాజు, మండ రంజిత్ పాల్గొన్నారు.

నెక్కొండ : హనుమాన్ బజార్‌లో విశ్వబ్రాహ్మణులు చేపట్టిన గణపతి నవరాత్రి ఉత్సవాలో అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఆంజనేయ స్వామి దేవస్థానం చైర్మన్ బెజ్జంకి వెంకటేశ్వర్లు తో కలిసి టిపిసిసి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో నెక్కొండ మార్కెట్ చైర్మన్ రావుల హరీష్‌రెడ్డి, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్, మార్కెట్ డైరెక్టర్ బొమ్మర బోయిన రమేష్, ఓబీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాచకొండ రఘు, నాయకులు కుసుమ చెన్నకేశవులు, చల్లా శ్రీపాల్‌రెడ్డి, వడ్డే సూర్యనారాయణ, ముతోజు లింగమూర్తి, శ్రీధర్, శ్రీరామోజు రాము, కొత్తకొండ గణేష్, బెజ్జంకి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

కాశిబుగ్గ : కాశిబుగ్గ వర్తక సంఘం ఆధ్వర్యంలో జరుగుతున్న గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఆదివారం మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వర్తక సంఘం అధ్యక్షుడు గుండేటి కష్ణమూర్తి మాట్లా డుతూ గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఆదివారం 10క్వింటాన్ల బియ్యంతో సుమారు పదివేల మందికి అన్న ప్రసాద వితరణను అందించినట్లు తెలిపారు. కార్యక్రమంలో వర్తక సంఘం ప్రతినిధులు గుండేటి నరేంద్ర కుమార్, వడిచెర్ల సదనందం, గుల్లపల్లి రాజ్ కుమార్, ఓరుగంటి కొమరయ్య, మండల శ్రీరాములు, బిట్ల చక్రపాణి, మాటేటి విద్యాసాగర్, గోరంటాల మనోహర్, వంగరి రాంప్రసాద్, బొమ్మగాని కష్ణమూర్తి, వెంకట్రాంరెడ్డి, ఆదేపు సదానందం, వేముల నాగరాజు, క్రిష్ణ, శివక్రిష్ణ, సురేష్, రవీందర్, జగన్, తదితరులు పాల్గొన్నారు.

పోరాట స్ఫూర్తితో ఎర్రజెండా పార్టీలు ఏకం కావాలి

-మనువాదానికి ఐక్యతే ఏకైక ప్రత్యామ్నాయం

ఎంసీపీఐ(యు) కేంద్ర కమిటీ సభ్యుడు గోనె కుమారస్వామి

-తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వార్షికోత్సవ సందర్భంగా వర్ధన్నపేట నుండి పాలకుర్తి వరకు బైక్ ర్యాలీ

నవతెలంగాణ-పర్వతగిరి



తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట స్ఫూర్తితో ఎర్రజెండాలు ఏకం కావాలని పిలుపునిచ్చారు. వార్షికోత్సవ సందర్భంగా ఆదివారం వర్ధన్నపేట నుండి పాలకుర్తి వరకు బైక్ ర్యాలీ తీశారు.ఈ కార్యక్ర మానికి ముఖ్యఅతిథిగా యంసిపిఐ (యు) కేంద్ర కమిటీ సభ్యుడు గోనె కుమారస్వామి మాట్లాడుతూ నేడు ఎన్నో త్యాగాలు పోరాటాలు చేసి దొరలు, జాగీర్దాల నుంచి, నైజాం ముష్కర రాబందుల నుంచి విముక్తి సాదించిన గడ్డ వీర తెలంగాణ అన్నారు. రైతాంగ సాయుధ పోరాట గడ్డ ఈ గడ్డ కు ప్రపంచంలో నలు దిశల పేరు ప్రఖ్యాతులు రావటానికి ఆంధ్రమహాసభ, కమ్యూనిస్టు పార్టీ ప్రధాన కారణం అని అన్నారు. పోరాటంలో నాడు బీంరెడ్డి నరసింహారెడ్డి, దేవులపల్లి వెంకటేశ్వరరావు, రావి నారాయణరెడ్డి, మద్దికాయల ఓంకార్, నల్ల నరసింహులు, ధర్మ బిక్షం, ముగ్దుం మైనోద్దీన్, మది కాయల లక్ష్మక్క , మల్లు స్వరాజ్యం, ఆరుట్ల కమలా దేవి, రామచంద్రారెడ్డిలాంటి వారెం దరో యోధులు కలిసి సాగించిన పోరాట స్పూర్తితో నేడు చీలిన ఎర్రజెండా కమ్యూనిస్టు పార్టీలు అన్నివీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట స్ఫూర్తితో ఏకం కావడమే మనువాదానికి నిజమైన ప్రత్యా మ్నాయం అన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ డివిజన్ కార్యదర్శి మంద రవి, జిల్లా కమిటీ సభ్యులు అరుణ్ నాయక్, కనకం సంధ్య, బత్తిని కుమార స్వామి, ఉడుత గణేష్, ఉడుత బిక్షపతి, _ కిరణ్, బత్తిని ప్రశాంత్, అశోక్, రాజు, ఎండీ ఖాజర్ బాషా, సాంబరాజు పాల్గొన్నారు.

నెక్కొండ : తెలంగాణ సాయుధ పోరాట వారసులుగా కమ్యూనిస్టులే చరిత్రలో నిలుస్తారని ఎంసిపిఐయు డివిజన్ కార్యదర్శి ఎండి. రాజా సాహెబ్ అన్నారు. నెక్కొండ మండల కేంద్రంలో సిపిఐయు పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలలో భాగంగా నెక్కొండ పార్టీ మండల కార్యదర్శి గాజుల వెంకటయ్య అధ్యక్షతన సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా నర్సంపేట డివిజన్ కార్యదర్శి రాజా సాహెబ్ హాజరై మాట్లాడారు. సమావేశంలో పార్టీ సీనియర్ నాయకులు నాగెల్లి కొమురయ్య , జిల్లా కమిటీ సభ్యులు జన్ను రమేష్, మండల సహాయ కార్యదర్శి అల్లి సాహెబ్, సొల్లేటి సీతారాములు, బుచ్చయ్య, మేకల యాదగిరి, ఉప్పలయ్య పాల్గొన్నారు.

ఆధ్యాత్మిక జ్యోతిష్యుల సమ్మేళనానికి శ్రవణ్ శాస్త్రి

నవతెలంగాణ-నెక్కొండ



తమిళనాడులోని తిరువన్నామలైలో ఈనెల 22న జరిగే అంతర్జాతీయ హిందూ దేవాలయాల ఆధ్యాత్మిక జ్యోతిష్యుల సమ్మేళనానికి వరంగల్ జిల్లా నెక్కొండకు చెందిన వేద జ్యోతిష పండితులు బూరుగుపల్లి శ్రవణ్‌శాస్త్రికి ఆహ్వానం అందింది. రెండో అంతర్జాతీయ హిందూ దేవాలయాలు, ఆధ్యాత్మిక జ్యోతిష్యుల, ఆధ్యాత్మిక జ్యోతిష్య శాఖాదిధిపతుల సమ్మేళనంలో దేశంలోని పలు ప్రాంతాల నుంచి వేద జ్యోతిష, వాస్తు పండితులు హాజరవుతున్నారన్నారు. వేద ఆధ్యాత్మిక జ్యోతిష విభాగంలో తనకు కూడా ఈ సమ్మేళనంలో పాల్గొనే అవకాశం దక్కడం సంతోషంగా ఉందని ఆదివారం స్థానిక విలేకరులకు తెలిపారు. ఇండియన్ స్పిరిచువల్ వేదిక్ ఆస్ట్రాలజికల్ అండ్ వాస్తు రీసర్చ్ సెంటర్, ఇంటర్నేషనల్ టెంపుల్స్ స్పిరిచువల్ ఆస్ట్రాలజర్స్ ట్రస్ట్ ఫౌండర్ చైర్మన్, నసింహ ఉపాసకులు విశ్వనాథన్ నుంచి ఆహ్వానం అందినట్లు శ్రవణ్‌శాస్త్రి తెలిపారు. తెలుగు విశ్వవిద్యాలయం నుంచి ఎంఏ ప్రొఫెషనల్ ఆస్ట్రాలజీ పూర్తి చేసి వేద జ్యోతిషంలో సేవలు అందిస్తున్న తనకు ఈ సంవత్సరంలో అంతర్జాతీయ సమ్మేళనంలో పాల్గొనే అవకాశం రావడం ఇది రెండోసారి అని తెలిపారు.

ముళ్ల పొదలు తొలగించాలి

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని వివిధ గ్రామాల్లో గణేష్ నిమజ్జన జరిగే ప్రాంతాలలో చెట్ల పొదులు, ముళ కంపలు తొలగించి పరిసరాలను శుభ్రంగా ఉండేలా చూసుకోవాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జాటోతు శ్రీనివాస్‌నాయక్ స్పెషల్ ఆఫీసర్లకు, పంచాయతీ కార్యదర్శిలకు విజ్ఞప్తి చేశారు. గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులకు, గ్రామ ముఖ్య నాయకులు ఆయా గ్రామాల్లో విధులు నిర్వహిస్తున్న అధికారులకు, పోలీస్ మిత్రులకు, సహకరించగలరని కోరారు.

మృతుల కుటుంబాలను పరామర్శించిన కేజీకేస్ నాయకుల బృందం

నవతెలంగాణ-తాడ్వాయి



ములుగు జిల్లా తాడ్వాయి మండలంలోని కాటాపూర్ గ్రామంలో ఇటీవల మతి చెందిన కల్లు గీత కుటుంబాలను ఆదివారం తెలంగాణ కల్లు గీత కార్మిక సంఘం ములుగు జిల్లా అధ్యక్షులు పులి నరసయ్యగౌడ్, ప్రధాన కార్యదర్శి గుండెబోయిన రవిగౌడ్ నాయ కులతో కలిసి ఓదార్చి పరామర్శించారు. వారి చిత్ర పటాలకు పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గండు సీతమ్మ కుటుంబానికి తెలంగాణ కలుగీత కార్మిక సంఘం ఎల్లప్పుడూ అండగా ఉంటుందన్నారు. అనంతరం అప్పుల బాధతో మతి చెందిన రాంగాని లక్ష్మీనారాయణకుటుంబ సభ్యులను పరామర్శించి మాట్లాడారు. రాంగాని లక్ష్మీనారాయణ కల్లు గీత వత్తి చేసుకుంటూ, వ్యవసాయం కూడా చేశారని అన్నారు. గత నాలుగైదు ఏండ్లుగా మిర్చి పంట సాగు చేస్తున్నాడు. ప్రతి ఏడాది పూర్తిగా నష్టం వాటిళ్లగా ఆ కుటుంబం అప్పుల బాధతో సతమవుతమవుతుండే వారిని ఆవేదన చెందారు. తెచ్చిన అప్పులు తీర్చలేక తీవ్ర మనోవేదన గురయ్యారని తెలిపారు. అప్పుల బాధ భరించలేక తీవ్ర మనోవేదనతో గుండెపోటుకు గురై మృతి చెందడం బాధాకరమన్నారు. లక్ష్మినారాయణ కుటుంబాన్ని ప్రభుత్వ ఆర్థికంగా ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ కల్లు గీత కార్మిక సంఘం ములుగు జిల్లా ఉపాధ్యక్షులు తమ్మల సమ్మయ్య గౌడ్, కాటాపూర్ కల్లుగీత సొసైటీ అధ్యక్షు గడ్డం శ్రీధర్ గౌడ్, తెలంగాణ కల్లు గీత కార్మిక నాయకులు పాలకుర్తి బాబు గౌడ్, గండు సీతమ్మ, రాంగాని లక్ష్మీనారాయణ కుటుంబాల కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, కేజీకిఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఉరేసుకొని వ్యక్తి ఆత్మహత్య

నవతెలంగాణ-నెక్కొండ

ఆర్థిక పరిస్థితులు, సంపాదన సరిపోక మనస్థాపానికి గురై ఇంటిలో ఉరివేసుకొని ఓ వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడినట్లు ఎక్కువ ఎస్సై మహేందర్ తెలిపారు. మండలంలోని అలంకాని పేటకు చెందిన పోరండ్ల వెంకన్న (53) ఆర్థిక పరిస్థితుల కారణంగా ఇంట్లో ఎవరు లేని సమయంలో నిన్న శనివారం సాయంత్రం ఆత్మహత్యకు పాల్పడినట్లు భార్య లక్ష్మి ఫిర్యాదులో పేర్కొన్నట్లు ఎస్సై చెప్పారు. వెంకన్న ఆటో డ్రైవర్‌గా పని చేస్తూ కూలీ పనులకు వెళ్తారన్నారు. భార్య లక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. భార్య ముగ్గురు పిల్లలు ఉన్నారు.

నిమజ్జన వేడుకలను శాంతియుతంగా జరుపుకోవాలి

నవతెలంగాణ-నెక్కొండ

గణపతి నిమజ్జన కార్యక్రమంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకుంటూ నిమజ్జనాలు చేసుకోవాలని నెక్కొండ ఎస్సై మహేందర్ నిర్వాహకులకు సూచించారు. నిమజ్జనానికి వెళ్లే ముందు కరెంటు వైర్లను తప్పక చూసుకోవాలని, మద్యం సేవించి విగ్రహాలు తీసుకువెళ్లే వాహనాలను నడపరాదన్నారు.

సదానందం మరణం ప్రజాసంఘాలకు తీరని లోటు

నవతెలంగాణ కాశిబుగ్గ

సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ నాయకుడు మేకల సదానందం అకాల మరణం విప్లవ ప్రజా సంఘాలకు తీరనిలోటని ఆపార్టీ నాయకులు అన్నారు. గ్రేటర్ వరంగల్ 14వ డివిజన్ బాలాజీనగర్‌కు చెందిన న్యూడెమోక్రసీ నాయకుడు మేకల సదానందం ఆదివారం గుండెపోటుతో మరణించారు. విషయం తెలిసిన వెంటనే న్యూ డెమోక్రసీ పార్టీ నాయకులు గంగుల దయాకర్, బండి కోటేశ్వరరావు, నున్న అప్పారావు, రాచర్ల బాలరాజు, తదితరులు బాలాజీ నగర్ కు చేరుకొని సదానందం భౌతికకాయానికి పూలమాలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సదానందం 1980 నుండి నేటి వరకు వివిధ విప్లవ ప్రజాసంఘాలలో పనిచేశారన్నారు.అనంతరం సదానందం భౌతికాయాన్ని ఆయన స్వగ్రామమైన దామెర మండలం కోగిలవాయికి తీసుకెళ్లి అంత్యక్రియలు నిర్వహించారు. సదానందం పార్థివదేహానికి నివాళులు అర్పించిన వారిలో పివైఎల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎలకంటి రాజేందర్ మానవ హక్కుల వేదిక జిల్లా నాయకులు పూసల సత్యనారాయణ, తాళ్లపెల్లి స్వామి, నలిగంటి విజయ పాల్, పసునూరి రాజు, రంజిత్, హరిబాబు, అక్బర్, వీరయ్య, ఇనుముల కష్ణ, తదితరులు ఉన్నారు.

విఘ్నేశ్వరుడికి 51రకాల నైవేద్యాలతో పూజ

నవతెలంగాణ-వరంగల్



వెంకటేశ్వర కాలనీ డాక్టర్స్ కాలనీ 2లో గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా స్వామి వారికి 51 రకాల నైవేద్య ప్రసాదాలు నివేదించారు. ఈ పూజా కార్యక్రమంలో వెంకటేశ్వర కాలనీవాసులు, మహిళలు, నవరాత్రి ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
12
సోమవారం సెప్టెంబర్ 16, 2024

ప్రశాంతంగా జరుపుకోవాలి : ఎస్సై

నవతెలంగాణ-మహదేవపూర్



ప్రశాంతంగా నిమజ్జనం జరుపుకోవాలని, డీజే వాడితే సీజ్ చేస్తాం అని పోలీసుల సూచనలు పాటించాలని,మద్యం సేవించి వాహనాలను తీసుకొని రాకూడదని కాళేశ్వరం ఎస్సై సిహెచ్ చక్రపాణి కోరారు. ఆదివారం ఆయన విలేకర్లతో మాట్లాడారు.ప్రజలకు, గణేష్ మండప నిర్వహకులు తగు జాగ్ర త్తలు పాటించాలన్నారు. నిమజ్జనాన్ని శాంతియుత వాతావరణం లో జరు పుకోవాలని సూచించారు. నిమజ్జనం రోజు నిర్వాహకులు అందరూ కూడా మండపం దగ్గర ఉండాలని తెలిపారు. నిమజ్జనం కోసం ఏర్పాటు చేసిన వాహనానికి సంబంధించి వాహన కండిషన్, వాహన డాక్యుమెంట్ సరిగా ఉన్నాయా లేవా ? పరిశీలించుకోవాలని సూచించారు.

అన్న ప్రసాద వితరణ కార్యక్రమం



నవతెలంగాణ-మహదేవపూర్

మండల కేంద్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామాలలో 9వ రోజు వినాయక మండపాల వద్ద అన్న ప్రసాదం వితరణ కార్యక్రమాలు నిర్వహిం చారు. కాళేశ్వరం, అన్నారం పలుగుల, మద్దులపల్లి, చంద్రుపల్లి, నాగపల్లి ఎడపల్లి, కుదురుపల్లి, బ్రాహ్మణపల్లి, బొమ్మపూర్ ఎల్కేశ్వరం, బెంగుళూరు సూరారం, అంబటిపల్లి, మేడిగడ్డ, పెద్దంపేట, ఎనకపల్లి కాలేశ్వరం గంగ పుత్ర మజీద్‌పల్లి గ్రామాల మండపాల వద్ద నిర్వాహకులు, అన్నదాతలు అన్న ప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా మండపాల నిర్వాహకులు, స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



గణేష్ ఉత్సవాల వద్ద అన్నదానం

నవతెలంగాణ -హసన్‌పర్తి

గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 66వ డివిజన్ హసన్ పర్తి మండల కేంద్రంలో గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా అన్న ప్రసాదం కార్యక్రమం జరిగింది.కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర రా రైస్ మిల్ అసోసియేషన్ అధ్యక్షుడు పాడి గణపతి రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ వరంగల్ 66వ డివిజన్ అధ్యక్షుడు కనపర్తి కిరణ్,సీనియర్ కాంగ్రెస్ నాయకులు వీసం సురేందర్ రెడ్డి, మేకల ఆనంద్, 66వ డివిజన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు తాళ్ల మధు తదితరులు పాల్గొన్నారు.

కౌశిక్‌రెడ్డి క్షమాపణ చెప్పాలి

హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి రంజిత్ రెడ్డి

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



కాంగ్రెస్ ఎమ్మెల్యేలపై అనుచిత వ్యాఖ్యలు చేసిన బీఆర్ఎస్ పాడి కౌశిక్ రెడ్డి క్షమాపణ చెప్పాలని హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి వీరమల్ల రంజిత్ రెడ్డి డిమాండ్ చేశారు. కేవలం 9నెలల్లోనే కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక, విచక్షణకోల్పోయి మాట్లాడుతున్నావని, నీకు దమ్ము ధైర్యం ఉంటే ప్రజా సమస్యలపై పోరాడుతూ నిర్మాణాత్మకమైన ప్రతి పక్ష పాత్ర పోషించాలన్నారు. హైడ్రా అంటే బీఆర్ఎస్ నాయకులకు వణుకు పుడుతుందని అన్నారు. మీకెందుకుభయం అక్రమంగా నువ్వునిర్మించుకున్న కార్యాలయాలు, ఫామ్ హౌస్‌లు కూల్చుతారనే భయంతో విచక్షణ రహితంగా మాట్లాడుతున్నారని అన్నారు. నీ మాటలని వెనక్కి తీసుకొని తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాలని ప్రకటనలో కోరారు.

చెప్పా పెట్టకుండా వేతనం దానం చేసుడు ఏందీ ?

సింగరేణి కార్మికుల వేతనాన్ని మినహాయించండి

టిఎస్‌యుఎస్ నాయకులు కామెర గట్టయ్య

నవతెలంగాణ -కోల్‌బెల్ట్



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సింగరేణి కార్మికులకు ఎటువంటి సమాచారం లేకుండా వారి వేతనం దానం చేస్తూ నిర్ణయం తీసుకోవడం ఏంటి? అత్త సొమ్ము అల్లుడు దానం చేసిన చందంగా ఉంది, ఈ వ్యవహారం అని తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కామెర గట్టయ్య విమర్శించారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రం లోని ఆ సంఘం కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వరద బాధితుల సహాయార్థం రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల ఒక్క రోజు వేతనం కటింగ్ నుండి సింగరేణిని మినహాయించాలని డిమాండ్ చేశారు. ముందుగా సింగరేణి ఉద్యోగులకు సమాచారం ఇచ్చి సహాయం చేయాలని కోరితే వారు ఇష్టాను సారం సహాయం చేస్తే తీసుకోవాలి, కానీ బలవంతపు వసూళ్లు ఏంటని నిలదీశారు. ఎక్కడ ఎవరికి ఏ కష్టం వచ్చినా సింగరేణే గుర్తుకు వస్తుందా ? గత ముఖ్యమంత్రి రాజశే ఖర్ రెడ్డి హయాం నుండి నేటి ముఖ్యమంత్రి వరకు ఎవరికి ఏ ఆపద వచ్చినా, ఏ రాష్ట్రం లో వచ్చినా సింగరేణి నుండే దోచి పెట్టుడు ఏందని మండిపడ్డారు. సింగరేణి సి ఎస్ ఆర్ ఫండు నుండి సహాయం చేసే అవకాశం ఉండగా కార్మికుల వేతనం ఎందుకని ప్ర శ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం ఇష్టానుసారంగా వ్యవహరిస్తుంటే గుర్తింపు, ప్రాతినిధ్య సం ఘాలు ఏం చేస్తున్నాయని, కార్మికుల పట్ల వీరి బాధ్యత ఏంటని నిలదీశారు. రాష్ట్ర ప్రభు త్వం వైఖరి మార్చుకొని సింగరేణి ఉద్యోగులకు మినహాయింపు ఇవ్వకుంటే కార్మిక సం ఘాలను, ప్రజా సంఘాలను కలుపుకొని ఆందోళనకు దిగుతామని హెచ్చరించారు.

కేటికే-3 భూగర్భగనిని ప్రారంభించాలి

భూపాలపల్లి ఏరియాలో కేటికే-3 భూగర్భ గని పునః ప్రారంభించాలని , యా జమాన్యం ఓపెన్ కాస్ట్ ఆలోచనను మానుకోవాలని తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కామరగట్టయ్య హెచ్చరించారు. గతంలోనే టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో లాభాల్లో నడుస్తున్న రెండు భూగర్భ గనులను ఓసీలుగా కాంట్రాక్టర్ల ప్రయోజనం కోసం మార్చి భూపాలపల్లి ఏరియాను బొందల గడ్డ గా మార్చారని దుయ్య బట్టారు. సింగరేణి యాజమాన్యం, రాష్ట్ర ప్రభుత్వ వైఖరులు మార్చుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మిట్టపల్లి కుమారస్వామి, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నీరాటి రాజన్న, రాష్ట్ర ఉపాధ్యక్షులుదేవి సత్యం, జైపాల్ సింగ్, రాష్ట్ర కమిటీ సభ్యులు వెంగళ కనకన్న, దాసరి జనార్ధన్, కాసర్ల ప్రసాద్ రెడ్డి, నామాల శ్రీనివాస్, బేగ్, శ్రీధర్, రాళ్ళ బండి బాబు,పి .చంద్రశేఖర్, బీరన్న, గొల్ల అంజయ్య, జయశంకర్, కే లింగయ్య కే మధుకర్,ఎస్కే సాజిద్, తదితరులు పాల్గొన్నారు.

అమరవీరుల ఆశయ సాధనకు కృషి చేయాలి

సింగరేణి ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కామర గట్టయ్య

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

అమరవీరుల ఆశయ సాధన కొరకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని సింగరేణి ఉద్యో గుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కామెర గట్టయ్య అన్నారు. ఆదివారం తెలంగాణ జన స మితి సభ్యత్వ నమోదు కార్యక్రమం తెలంగాణ సింగరేణి అనుబంధ కార్మిక సంఘం కార్యాలయంలో నిర్వహించారు. సింగరేణి ఉద్యోగల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కామ రగట్టయ్య సభ్యత నమోదు కార్యక్రమం ప్రారంభించి మాట్లాడారు. 2018 మార్చిలో ప్రారంభమైన తెలంగాణ జన సమితి పార్టీ తెలంగాణ సకల జనుల సంక్షేమం కోసం తెలంగాణ ఉద్యమ ఆకాంక్షలు నెరవేర్చడం కోసం తెలంగాణ జన సమితి పార్టీ ప్రొఫెసర్ కోదండరాం నాయకత్వంలో ఏర్పడిందన్నారు. తెలంగాణ ఆకాంక్షకు విరుద్ధంగా రాజ్యాంగానికి వ్య తిరేకంగా రాచరిక పోకడలను అనుగుణంగా పాలన చేసిన గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఓడించడం కోసం అందరిని చైతన్యం చేసి అధికారం నుండి గద్దె దింపడం జరిగిందని అన్నారు. తెలంగాణ జన సమితి పార్టీ రాబోయే రోజుల్లో ప్రజల పక్షాన, అమరవీరుల ఆశయాల సాధన కోసం పనిచేయాలని, పార్టీని బలోపేతం చేస్తూ సభ్యత కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. తెలంగాణ జన సమితి జిల్లా అధ్యక్షుడు రక్తం కిరణ్, మండలాల నాయకులు పంబా రమేష్, పొనగంటి సతీష్, నాయకులు దాసరపు జనార్ధన్, నామాల శ్రీనివాస్, లింగన్న, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే కడియం శ్రీహరి పరామర్శ

నవతెలంగాణ-ధర్మసాగర్

ధర్మసాగర్ మండలం లోని పలు గ్రామాలలో పర్యటించి పలువురి మృతుల కుటుం బాలను ఆదివారం మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్‌ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి పరామర్శించారు. ముప్పారం గ్రామంలో గోనెల మల్లయ్య తల్లి, మోడెం చంద్రమౌళి, నారాయణగిరి గ్రామంలో మాజీ ఎంపిటిసీ కుందెళ్ల ఎల్లమ్మ భర్త సారయ్య, తాటికాయల గ్రామంలో పెసరు స్వామి కూతురు ప్రవళిక, మొగిలిచర్ల మహేందర్, పెద్ద పెండ్యాల గ్రామంలో మానుక అనిల్, మామిండ్ల నర్సయ్య భార్య ఇటీవల మరణించారు. బాధజత కుటుంబ సభ్యులను పరామర్శించారు. కరుణాపురం గ్రామంలో శిక ప్రశాంత్, మండల కేంద్రంలో కొట్టే శ్రీనివాస్ అనారోగ్యంతో మరణించగ వారి భౌతికయానికి పూలమాల వేసి నివాళులర్పించారు. వారితోపాటు ఆయా గ్రామాల పార్టీ అధ్యక్షులు కార్యకర్తలు బంధుమిత్రులు పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

మహమ్మద్ ప్రవక్త స్ఫూర్తిదాయకం

మంత్రి కొండా సురేఖ

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి



ప్రతి మనిషికి ఈ భూమి యావత్తు ప్రార్థనా స్థలమేనన్న మహమ్మద్ ప్రవక్త మాటలు స్ఫూర్తిదాయకమని అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మా దాయశాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. నేడు మహమ్మద్ ప్రవక్త జయంతి మిలాద్ ఉన్ నబీ పండుగ పురస్కరించుకుని మంత్రి సురేఖ ముస్లింలకు శుభాకాంక్షలు తెలిపారు. మహమ్మద్ ప్రవక్త ప్రవచించిన శాంతి, సౌభ్రాతత్వం, కరుణ, ధార్మిక చింతన, దాతత్వం, సర్వమానవ సమానత్వం తదితరవి ఉత్తమమార్గంలో పయనించేలా చేస్తాయని అన్నారు. రాష్ట్రంలో లౌకిక స్ఫూర్తిని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కొనసాగిస్తుందని స్పష్టం చేశారు.

కొండ చిలువ కలకలం

నవతెలంగాణ-ఎల్కతుర్తి

చేపల కోసం పెట్టిన వలలో చిక్కి బారి కొండ చలువ కలకలం రేపింది దా మెర గ్రామ రాజిరెడ్డి కుంట చెరువు మత్తడి నుండి చేపలు బయటికి వెళ్ల కుండా, ఏర్పాటు చేసుకున్న మత్స్యకారులు చేపల వలలో, బారి కొండచలువ చిక్కి మతిచెందింది. రైతులు బావుల వద్దకు వెళ్తూ మృతిచెందిన కొండచిలువ చూ సి భయాందోళనకు గురయ్యారు.

హసన్ పర్తి మీడియా పాయింట్ నూతన కమిటీ ఎన్నిక

నవతెలంగాణ -హసన్‌పర్తి

హనుమకొండ జిల్లా హసన్‌పర్తి మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఆదివారం హసన్ పర్తి మండల మీడియా పాయింట్ సభ్యులు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మీడియా పాయింట్ అధ్యక్షునిగా జక్కుల విజయ్ కుమార్ ను ఏకగ్రీవంగా ఎన్నుకోగా గౌరవ అధ్యక్షుడుగా ఎస్.డి అమ్మద్, ప్రధాన కార్యదర్శిగా సింగారపు బాబు, కోశాధికారిగా దాడి చిరంజీవి యాదవ్ ను,ఉపాధ్యక్షుడిగా పోగుల రాజకుమార్, కార్యదర్శిగా రామంచ మధుకర్,సలహాదారులుగా దండు గుడం రాజకుమార్, వేల్పుల ఓదెలును ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మీడి యా పాయింట్ అధ్యక్షుడు జక్కుల విజయకుమార్ మాట్లాడుతూ మండలంలోని జర్నలిస్టుల సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్ర మంలో సందేల కిషోర్, దండుగుడుం రాజ్ కుమార్, వేల్పుల ఓదెలు,డి. చిరంజీవి, సింగారపు బాబు, ఆర్. మధుకర్, సందెల రాజు, బి రాజు, జె అభిషేక్, కే శ్రీకాంత్, వై కుమారస్వామి, ఆర్ దుర్గాప్రసాద్,చిర్ర సుమన్,రాజారపు బిక్షపతి, జి శ్రీనివాస్ దేవ్, పోగుల రాజకుమార్, జర్నలిస్టు మిత్రులు పాల్గొన్నారు.

నేడు ఉద్యమకారుల చైతన్య యాత్ర

హన్మకొండ జిల్లా అధ్యక్షుడు రవీందర్

నవతెలంగాణ -హసన్‌పర్తి

తెలంగాణ ఉద్యమకారుల చైతన్య యాత్రను విజయవంతం చేయాలని హన్మకొండ జిల్లా అధ్యక్షుడు భాషబోయిన రవీందర్ పిలుపు నిచ్చారు. ఆదివారం హసన్ పర్తి మండల కేంద్రంలో తెలంగాణ ఉద్యమకారులు విలేకరుల సమా వేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఫోరం జిల్లా అధ్యక్షులు బాషబోయిన రవీందర్ యాదవ్ మాట్లాడుతూ నేడు హన్మకొండలోని అమరవీరుల స్థూపం వద్ద డాక్టర్ చీమ శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగే ఉద్యమకారుల చైతన్య యాత్రను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. జిల్లాలోని ఉద్యమకారులు పార్టీలకు అతీతంగా అందరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు.తెలంగాణ రాష్ట్రం లోని ఉద్యమకారుల పై ఉన్న కేసులు ఎత్తి వేయాలని, కేసు లిస్టు అందించలని కోరిని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అభినందనలు తెలిపారు. ఉద్యమ కారులు అందరూ అమరవీరుల స్థూపం వద్దకు మధ్యాహ్నం 1 గంటవరకు హాజరు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో హసన్ పర్తి మండల అధ్యక్షులు చిలువేరు రమేష్, చుక్క ప్రభాకర్, విరమల్లు సురేష్, గణేశ్, నగేష్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

బాధితులకు సెల్‌ఫోన్లు అప్పగింత

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

పోగొట్టుకున్న సెల్ ఫోన్లను తిరిగి బాధితులకు మడికొండ పోలీస్‌లు అప్పగించారు. వివరాల్లోకి వెళ్తే భోగి కుమారస్వామి శంకరయ్య నేలికంటి వీరాస్వామి మానుపటి. జితేందర్ ల్యాదేళ్ళ ప్రవీణ్ డోలీ కొమురయ్య మొబైల్ ఫోన్‌ను పోగొట్టుకున్నారు. వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ జా చేసిన పత్రిక ప్రకటన చూసి బాధితులు మడికొండ పోలిస్ స్టేషన్‌లో, మీసేవ ద్వారా దరఖాస్తు చేసుకున్నారు. సీఈఐఆర్ పోర్టల్ ద్వారా పోగొట్టుకున్న సెల్ ఫోన్ లను గుర్తించి, తిరిగి బాధితులకు మడికొండ సిఐ పి కిషన్ చేతుల మీదుగా అప్పగించారు. ఎవరైనా మొబైల్ పోగొట్టుకుంటే వెంటనే ఫిర్యాదు చేస్తే సి ఈఐఆర్ ద్వారా వెంటనే గుర్తిస్తామని అన్నారు. కార్యక్రమంలో మడికొండ ఎస్సై రాజబాబు, కానిస్టేబుల్ సంపత్ ,వాసు పాల్గొన్నారు.



మృతుల కుటుంబాలను ఆదుకుంటాం

పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

నవతెలంగాణ- తొర్రూర్ రూరల్

మండలంలోని కంఠాయపాలెం గ్రామానికి చెందిన జాతీయ ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో ఆదివారం పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి వారి కుటుంబాన్ని పరామర్శించి అన్ని విధాలుగా ఆదుకుంటామని తెలిపారు. అలాగే అమ్మపురం గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ ముద్దం విక్రంరెడ్డి తాత ముద్దం చెన్న కృష్ణారెడ్డి అనారోగ్యంతో మృతి చెందడంతో వారి కుటుంబాన్ని పరామర్శించారు. ఈకార్యక్రమంలో టిపిసిసి మాజీ సభ్యులు కేతిరెడ్డి నిరంజన్ రెడ్డి, తొర్రూర్ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల కుమార్, తొర్రర్ పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్, జగన్, విజయ్ పాల్ రెడ్డి, ప్రసాద్ రెడ్డి గ్రామ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అధికారులు, పాలకమండలి బాధ్యత వహించాలి

సీపీఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ సభ్యులు తమ్మెర

నవతెలంగాణ-తొర్రూరు

తొర్రూరు మండల పరిధిలోని కంఠాయపాలెం గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్ రమేష్ మృతికి తొర్రూరు మున్సిపల్ అధికారులు, పాలకమండలి పూర్తి బాధ్యత వహించాలని సీపీఐ పార్టీ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ సభ్యులు తమర విశ్వేశ్వరరావు ఆదివారం అన్నారు. ఈ సంఘటనపై జిల్లా కలెక్టర్ పూర్తి విచారణ జరిపించి బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని కోరారు. తొర్రూరు మున్సిపాలిటీలో గత కొన్ని నెలలుగా చెత్తను ఎక్కడపడితే అక్కడ పోయడం వల్లనే ప్రమాదాలు జరుగుతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మున్సిపాలిటీ పరిధిలో డంపింగ్ యార్డ్ ఏర్పాట్లు విషయంలో ఎందుకు తాత్సారం చేస్తున్నారని ఆయన ప్రశ్నించారు. రోజుకు సుమారు 13 మెట్రిక్ టన్నుల చెత్త లభ్యమవుతుందని, దీనిని మున్సిపల్ సిబ్బంది డంపింగ్ యార్డ్‌కు తరలించాల్సి ఉంటుందని కానీ డంపింగ్ యార్డ్ లేకపోవడం వల్లనే అధికారుల సూచనల మేరకు కింది సిబ్బంది పని చేస్తారన్న విషయాన్ని మరిచి కార్మికులను బాధ్యులను చేయడం సబబు కాదన్నారు. ఇంత జరుగుతున్నా మున్సిపల్ అధికారులు, పాలకమండలి డంపింగ్ యార్డ్ ఏర్పాటు విషయంలో ఇంత నిర్లక్ష్యం పనికిరాదన్నారు. చెత్తను ఎక్కడపడితే అక్కడ పోయడం వలన దుర్గంధ వాసన వెదజల్లి, ప్రజలు అనారోగ్య బారిన పడుతున్నారని, దోమల వ్యాప్తి చెందుతున్నాయన్నారు. గతంలో అన్నారం రోడ్డుకు చెత్త పోయడం వలన కమ్యూనిస్టులు చేసిన పోరాటాల వలన చెత్త పోయటం ఆపారని, మళ్లీ చెత్త పోయడం మొదలు పెట్టారని ఆయన తెలిపారు. యుద్ధప్రాతిపదికన డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేసి అన్నారం రోడ్డు, కంఠాయపాలెం రోడ్డు, హరిపిరాల రోడ్డు, మహబూబాబాద్ రోడ్డుకు ఇరువైపులా పోసిన చెత్తను, రోజువారి సేకరించే చెత్తను వెంటనే తొలగించాలని ఆయన డిమాండ్ చేశారు.

సంబంధం లేని విషయాలలో కార్మికులను బాధ్యులుగా చేరిస్తే సహించం

ఐఎఫ్‌టీయూ తొరూరు ఏరియా కార్యదర్శి ఎండి షరీఫ్

నవతెలంగాణ-తొర్రూరు

తొర్రూరు మున్సిపల్ అధికారులు, పాలకమండలి చెప్పిన విధంగానే కార్మికులు వ్యవహరిస్తారని, అధికారుల ఆదేశాల మేరకే చెత్తను రోడ్లకు ఇరువైపులా పోయాల్సి వస్తుందని దీని కారణంగా ప్రమాదానికి గురై చనిపోయిన రమేష్ మృతికి అధికారులు పాలకమండలి బాధ్యత వహించాలని ఐఎఫ్‌టీయూ తొరూరు ఏరియా కార్యదర్శి ఎండి.షరీఫ్ అన్నారు. ఆదివారం మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు మంగళపల్లి ప్రసాద్, తెలంగాణ ప్రగతిశీల మున్సిపాలిటీ వర్కర్స్ యూనియన్ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు వేల్పుల మహేందర్‌తో కలిసి మాట్లాడారు. కంఠాయపాలెం గ్రామ యువకుడు మృతికి పరోక్ష కారణమంటూ తొర్రూరు మున్సిపాలిటీ కార్మికులను ముద్దాయిలుగా చేసి వారిపై కేసు నమోదు చేయాలనే ఆలోచన సరికాదని వారన్నారు. యువకుడు మృతి చెందటానికి పరోక్ష కారణం కార్మికులే అంటూ కొందరు పెద్దలు బాధ్యత మరిచి మాట్లాడటం విడ్డూరంగా ఉందని, కార్మికులను అడ్డం పెట్టుకునే ధోరణి సిగ్గుచేటని, తొర్రూర్ మున్సిపాలిటీకి డంపింగ్ యార్డును ఏర్పాటు చేయలేని అసమర్థ పాలకమండలి, అధికారులు తమ లోపాలను కప్పిపుచ్చుకోవటాని కార్మికులను బలిపశువులుగా మార్చే కుట్రలను ఉపసంహరించుకోవాలని వారు డిమాండ్ చేశారు. బాధితుడికి న్యాయం చేయాలని, ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని, మున్సిపల్ కమిషనర్ నుండి సానిటరీ ఇన్స్‌పెక్టర్ వరకు నిర్వహించాల్సిన విధులు నిర్వహించకుండా ఆ నెపాన్ని కార్మికులపై తోచేయటం సహించరానిదని, యుద్ధ ప్రాతిపదికన డంపింగ్ యార్డ్ ఏర్పాటు కోసం ప్రయత్నాలను ముమ్మరం చేసి ప్రజల ఆరోగ్యాలతో పాటు కార్మికుల వేధింపులను కూడా నిలిపివేయాలన్నారు. లేదంటే కఠినమైన నిర్ణయాలు తీసుకుంటామని దానికి మున్సిపల్ పాలకమండలి, అధికారులు పూర్తి బాధ్యత వహించాల్సి వస్తుందని వారు హెచ్చరించారు.

పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

నవతెలంగాణ-పెద్దవంగర



మండలంలోని చిట్యాల జెడ్పీ ఉన్నత పాఠశాలల్లో 2007-08లో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఎక్కడెక్కడో స్థిరపడిన వారంతా ఒకచోట చేరి గత అనుభవాలను నెమరు వేసుకున్నారు. 16 సంవత్సరాల తర్వాత కలుసుకున్న వారంతా ఒకరికొకరు ఆత్మీయంగా పలకరించుకున్నారు. వారు ప్రస్తుత జీవన స్థితిగతులు పంచుకుని, రోజంతా ఆనందంగా గడిపారు. అనంతరం ఆనాటి ఉపాధ్యాయులు సంపత్‌కుమార్, బ్రహ్మానందారెడ్డి, పరిపూర్ణాచారి, కుమారస్వామి, ఉపేంద్ర రమేష్‌లతో పాటుగా, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు విజయ్ కుమార్‌ను పూర్వ విద్యార్థులు ఘనంగా సన్మానించారు. అనంతరం ఆనాటి ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు సహపంక్తి భోజనాలు చేశారు. ఈకార్యక్రమంలో పూర్వ విద్యార్థులు మహేష్, అశోక్, నాగరాజు, మహేందర్, ప్రశాంత్, జైపాల్, శంకర్, బాలరాజు, ఉపేందర్, సంపత్, శోభన్ బాబు, సంధ్య, స్వప్న అనిత, కల్పన, నీరజ, రాణి పాల్గొన్నారు.

బ్రాహ్మణపల్లిలో అన్నదాన ప్రసాద వితరణ

నవతెలంగాణ-గూడూరు



మండలం బ్రాహ్మణపల్లి గ్రామంలో గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం బుడిగే సతీష్ -మానస దంపతులు మహా అన్నదాన ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా పూర్ణాహుతి హోమం కార్యక్రమాలు వేద పండితులతో రాజు శాస్త్రి మంత్రోత్సరన పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈసందర్భంగా బుడుగ సతీష్-మానస దంపతులు మాట్లాడుతూ బ్రాహ్మణపల్లి ప్రజలు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో పాడి పంటలు సమృద్ధిగా పండాలని ఆ మహాగణపతిని వేడుకున్నారు. ఈకార్యక్రమంలో గ్రామ పెద్దలు బత్తుల రామన్న, మాజీ సర్పంచ్ పూణెం యాకయ్య, రమేష్, భూపతి శ్రీను, కారంగుల శ్రీను, ధారావత్ కిర్య, పబ్బోజు యాకచారి, బొల్లి సారయ్య, దొనికల కుమారస్వామి, యూత్ నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా ఇంజనీర్స్ డే వేడుకలు

నవతెలంగాణ-మహబూబాబాద్



మహబూబాబాద్‌లో జాతీయ ఇంజనీర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు ఆదివారం జాతీయ ఇంజినీర్‌ల దినోత్సవం సందర్భంగా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మహబూబాబాద్ ఆర్‌అండ్‌బీ ఈఈ భీమ్లాని పుష్పగుచ్చం ఇచ్చి శాలువాతో సన్మానించారు. ఈకార్యక్రమంలో మహబూబాబాద్ లయన్స్ క్లబ్ అధ్యక్షులు యాళ్ల మురళీధరరెడ్డి, లయన్స్ క్లబ్ రీజనల్ చైర్మన్ రామ సహాయం వెంకట్ రెడ్డి, కార్యదర్శి అశోక్ రెడ్డి, పివి ప్రసాద్, బవిరిశెట్టి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

బర్ల కొట్టంలా సర్కార్ బడి..!







ప్రభుత్వ పాఠశాల ఆవరణమంతా చెత్త.. చెదారం.. డంపింగ్ యార్డ్‌ను తలపిస్తున్న సర్కార్ పాఠశాల ఆ పాఠశాలలో కలకలం రేపుతున్న చెత్త.. చెదారం.. ఇది బడా లేక డంపింగ్ యార్డా..?

నవతెలంగాణ-ఇనుగుర్తి

రాష్ట్రంలో పారిశుధ్యం పరిశుభ్రత పాటిస్తున్న నేపథ్యంలో పాఠశాల అంతా డంపింగ్ యార్డ్ తో నిండి మరోవైపు మద్యం సీసాలలు, బర్ల కొట్టంల దర్శనమిస్తున్నాయి. సరస్వతీ నిలయంగా కొలిచే పాఠశాలను సైతం డంపింగ్ యార్డుల మార్చుకోవడం విడ్డూరంగా కనిపిస్తుంది. వివరాల్లోకి వెళితే మండలంలోని కోమటిపల్లి గ్రామంలోని జిల్లా ప్రజా పరిషత్ పాఠశాలలోని క్రీడా మైదానంలో చెత్త పడేసినా పట్టించుకోని నాథుడే కరువయ్యాడు. పాఠశాలకు వచ్చిన విద్యార్థులు నానా ఇబ్బందులు పడుతున్నారు. చెత్తాచెదారంతో నిండి అపరిశుధ్యం తాండవిస్తుంది. ఇదెక్కడి దారుణం అంటూ విద్యార్థులు, పాఠశాలకు వచ్చి పోతున్న తలిదండ్రులు విమర్శిస్తున్నారు. గ్రామంలోని చెత్తంతా పాఠశాల ఆవరణలో వివిధ రకాల వ్యర్థాలను డంపింగ్ చేయడంతో పాఠశాల ప్రాంగణం కళా విహీనంగా కనిపిస్తుంది. దీనికి తోడు మండలంలోని అన్ని పాఠశాలలను పర్య వేక్షించాల్సిన మండల విద్యాశాఖ అధికారి పాఠశాల వైపు కన్నెత్తి చూడకపోవడంతో ఇలాంటి పరిస్థితులు దాపురిస్తున్నాయి. విద్యాశాఖ పరిధిలో క్లస్టర్ వారిగా ప్రతిరోజు తనిఖీలు నిర్వహిస్తున్నా ఇలాంటి సంఘటనలు వారి దృష్టికి రాకపోవడం గమనార్హం. ఇకనైనా అధికారులు స్పందించి ప్రభుత్వ పాఠశాలల్లో తగిన చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

ఇండ్లు ధ్వంసమైన కుటుంబాలకు నిత్యవసర వస్తువులు పంపిణీ

250 కుటుంబాలకు అండగా నిలిచిన ఇట్స్ చారిటీ టైమ్స్ స్వచ్ఛంద సంస్థ

నవతెలంగాణ-బయ్యారం



మండల పరిధిలో పెత్తళ్ల గడ్డ, ఉప్పలపాడు, కోడిపుంజుల తండా, గౌరారం, వినోద్ నగరం, బాలాజీ పేట, గంధంపల్లి, నామాలపాడు, ధర్మపురం తదితర గ్రామాల్లో ఇటీవల ఎడతెరిపి లేకుండా కురిసిన భారీ వర్షాలకు అనేక ఇండ్లు ధ్వంసం అయ్యాయాని ఇట్స్ చారిటీ టైమ్స్ స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు, ఇల్లందు మార్కెట్ యార్డ్ సెక్రెటరీ నరేష్ కుమార్ తెలుసుకొని మండల పరిధిలో 25 కుటుంబాలకు నిత్యవసర వస్తువులైన బియ్యం, పప్పు, నూనె, ఉప్పు, చక్కెర, కారం, బ్రెడ్, అరటి పండ్లు బాధిత కుటుంబాలకు ఆదివారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో గత వారం క్రితం వచ్చిన భారీ వర్షాలకు వరదలకు తీవ్ర నష్టం జరిగిందని మానవత దృక్పథంతో ఆలోచించి సిబ్బంది సహాయ సహకారాలతో ఖమ్మంలో 200 మంది వరద బాధితుల కుటుంబాలకు ఇట్స్ చారిటీ టైమ్స్ స్వచ్ఛంద సంస్థ ద్వారా మా మార్కెట్ యార్డ్ సిబ్బందితో కలిసి నిత్యవసర వస్తువులు, బట్టలు, దుప్పట్లు పంపిణీ చేశామని తెలిపారు. అలాగే బయ్యారం మండలంలో కూడా 25 కుటుంబాలకు అత్యవసర వస్తువులు అందించామని, ఈ నిత్యవసర వస్తువులను అందించడానికి సహకరించిన ఇల్లందు మార్కెట్ యార్డ్ సిబ్బందికి అభినందనలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో సూపర్‌వైజర్ శ్రీనివాసరావు, సెక్యూరిటీ గార్డులు రంజిత్, రవి, శ్రీనివాసరావు, సదా, రమేష్, మునీర్, విజయ, మదు, చందర్, కార్తీక్, లక్ష్మి, లక్ష్మయ్య, మోహనరావు, హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మహిళలు ఆర్థికంగా బలోపేతం కావాలి

వార్డ్ కౌన్సిలర్ మారినేని శ్రీదేవి రఘు

నవతెలంగాణ-మహబూబాబాద్



నేటి ఆధునిక మహిళలు ఉపాధి అవకాశాలను సృష్టించుకోవాలని, ఆర్థికంగా బలోపేతం కావాలని మున్సిపల్ 23వ వార్డు కౌన్సిలర్ మారినేని శ్రీదేవిరఘు అన్నారు. మహబూబాబాద్ మున్సిపాలిటీ 23వ వార్డు పరిధిలో వార్డు కౌన్సిలర్ మారినేని శ్రీదేవి రఘు ఆధ్వర్యంలో దైవ కృపా స్వచ్ఛంద సేవ సంస్థ వారు నిర్వహిస్తున్నటువంటి కుట్టు మిషన్ శిక్షణ కేంద్రం రెండో బ్యాచ్ 35 మందికి వార్డు కౌన్సిలర్ మారినేని శ్రీదేవి రఘు తమ సొంత డబ్బులతో కుట్టుమిషన్ శిక్షణకు అవసరమయ్యే పరికరాలను ఉచితంగా అందజేయడం జరిగింది. ఈసందర్భంగా వార్డ్ కౌన్సిలర్ శ్రీదేవి రఘు మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా బలోపేతం చెందితే ఆకుటుంబం సౌభాగ్యవంతంగా విరాజిల్లుతుందని మహిళా సాధికారత సాధ్యపడుతుందని తెలియజేశారు. మహిళలందరూ పట్టుదలతో శిక్షణ పొంది ఉన్నత స్థితికి చేరుకొని మరో పదిమందికి ఉపాధి కల్పించే స్థితికి రావాలని కోరారు. రాబోయే రోజులలో మరికొన్ని వృత్తి శిక్షణ విభాగాలలో ఉచితంగాశిక్షణ ఇప్పించుటకు కృషి చేస్తామని ఈ సదవకాశాన్ని మహిళలందరూ సద్వినియోగం చేసుకొని అభివృద్ధి పథంలో నడవాలని కోరారు. ఈకార్యక్రమంలో 23వ వార్డు మహిళలు నాగలక్ష్మి, సలీమా స్రవంతి, ప్రతిభాభారతి, దివ్యలత, స్వాతి, రశ్మిత, కళ్యాణి, రోజా ట్రైనర్ స్వప్న తదితరులు పాల్గొన్నారు.

టీడీపీకి పూర్వవైభవం తీసుకురావాలి

రానున్న స్థానిక ఎన్నికల్లో బరిలో నిలవాలి

పొలిట్ బ్యూరో మాజీ సభ్యులు గట్టు ప్రసాద్ బాబు

నవతెలంగాణ-పెద్దవంగర



తెలంగాణలో టీడీపీకి మళ్లీ పూర్వ వైభవం తీసుకురావాలని పొలిట్ బ్యూరో మాజీ సభ్యులు, ఉమ్మడి వరంగల్ జిల్లా మాజీ అధ్యక్షుడు గట్టు ప్రసాద్ బాబు, జిల్లా నాయకులు దొనికెన కుమారస్వామిలు అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో టీడీపీ మండల విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. మండల అధ్యక్షుడు బైన భిక్షపతి అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో వారు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. రాష్ట్రంలోని బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం పాటుపడే పార్టీ టీడీపీ అన్నారు. స్వర్గీయ ఎన్టీఆర్ టీడీపీని స్థాపించి, పేదలకు అనేక సంక్షేమ పథకాలను అమలు చేశాడని కొనియాడారు. ప్రజల వద్దకే పాలన తెచ్చిన ఘనత ఎన్టీఆర్‌కే దక్కుతుందని ప్రశంసించారు. త్వరలోనే అన్ని గ్రామాల్లో పార్టీ సభ్యత్వాలను ప్రారంభించాలన్నారు. వార్డు స్థాయి నుంచి మండల స్థాయి వరకు అన్ని అనుబంధ కమిటీ లను వెంటనే నియామకం చేపట్టాలని సూచించారు. మండల అధ్యక్షుడు భిక్షపతి మాట్లాడుతూ..రాబోయే పంచాయతీ ఎన్నికల్లో అన్ని వార్డులతో పాటుగా, సర్పంచ్ గా పోటీ చేయాలని పిలుపునిచ్చారు. కొన్ని అనివార్య కారణాల వల్ల పార్టీ కేడర్ లో నైరాశ్యం నెలకొన్నదని, రాష్ట్ర నాయకత్వం ముందుకు వస్తే పార్టీ శ్రేణులు కదం తొక్కేందుకు సిద్ధంగా ఉన్నారని చెప్పారు. తెలంగాణ టీడీపీ ఇన్‌ఛార్జ్‌గా తెలంగాణ ప్రాంతానికి చెందిన వ్యక్తినే నియమించాలని కోరారు. పార్టీ బలోపేతమే లక్ష్యంగా రాబోయే రోజుల్లో సమన్వయంతో పని చేస్తామని తెలిపారు. ఈకార్యక్రమంలో జిల్లా నాయకులు పిట్టల శ్రీనివాస్, తొర్రూరు టీడీపీ మండల అధ్యక్షుడు బోగ భాస్కర్, నాయకులు సోమ వీరన్న, తాటిచెట్టు శ్రీను, పెద్ది అనిల్, ఆలేటి సోమయ్య, గద్దల నరేష్, బలపాక శ్రీకాంత్, బోనగిరి యాకన్న తదితరులు పాల్గొన్నారు.

పరశురాముల కుటుంబానికి అండగా ఉంటాం

పరామర్శించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

నవతెలంగాణ-తొర్రూరు



తొర్రూర్ మున్సిపాలిటీ అంబేద్కర్‌నగర్ 6వ వార్డు పరిధికి చెందిన మంగళపల్లి పరుశరాములు(28) కుటుంబానికి అండగా ఉంటామని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. గత ఆదివారం ప్రమాదవశాత్తు ద్విచక్ర వాహనం మీదనుండి పడగానే తలకు తీవ్రంగా గాయాలు కావడంతో చావు బతుకుల మధ్య హైదరాబాద్‌లోని కాకతీయ ప్రైవేట్ హాస్పిటల్ లో బ్రెయిన్ సర్జరీ అనంతరం కోమాలో ఉన్న విషయాన్ని మాజీ జడ్పిటిసి ద్వారా తెలుసుకున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదివారం ఆసుపత్రికి వెళ్లి పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితి గురించి వైద్యులతో సంప్రదించి, ఆర్థిక సాయం అందించారు. డాక్టర్స్‌తో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని కోరారు. కుటుంబ సభ్యులను ఓదార్చారు. అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తొర్రూరు మండల బీఆర్ఎస్ నాయకులు మాజీ జడ్పీటీసీ మంగళపల్లి శ్రీనివాస్, మండల పార్టీ అధ్యక్షులు పసుమర్తి సీతారాములు, నేషనల్ హ్యూమన్ రైట్స్ అధ్యక్షులు మంగళపల్లి హుస్సేన్, మాజీ సర్పంచ్ రాజేష్ నాయక్, టౌన్ ఉపాధ్యక్షులు రాయిశెట్టి ఉపేందర్, యువకులు గూడెల్లి దయాకర్, బండ వెంకన్న ప్రవీణ్, ఉపేందర్, సోమయ్య నాగరాజు, ప్రకాష్, టింకు పాల్గొన్నారు.



జేవీవీలో మహబూబాబాద్ నుండి ముగ్గురికి చోటు

నవతెలంగాణ-మహబూబాబాద్

జన విజ్ఞాన వేదిక తెలంగాణ రాష్ట్ర మహాసభలు మేడ్చల్ జిల్లా కాప్రాలోని అనుపురం కమ్యూనిటీ హాల్‌లో జరిగిన మహాసభలలో మహబూబాబాద్ నుండి రాష్ట్ర కల్చరల్ సెక్రటరీగా లింగంపల్లి దయానంద్, రాష్ట్ర కమిటీ సభ్యులుగా తడకమల్ల బ్రహ్మం, ఎర్రంరెడ్డి ఉమాదేవిలు ఎన్నికైనట్లు మహబూబాబాద్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కె.సాహితీ శ్రీనివాస్, చొప్పరి శ్రీనివాస్‌లు ఒక ప్రకటనలో తెలిపారు. మహబూబాబాద్ జిల్లాలో చేస్తున్న కృషిని గుర్తించి రాష్ట్ర కమిటీకి ఎన్నిక చేయడం పట్ల మహబూబాబాద్ జిల్లా కమిటీ హర్షం వ్యక్తం చేసింది.

మహా అన్నదాన కార్యక్రమం

నవ తెలంగాణ-బయ్యారం

మండల కేంద్రంలోని రుద్రమదేవి యూత్ అధ్వర్యంలో గణపతి మండపంలో అన్నదాన కార్యక్రమంలో జరిగిన సంఘటన ఆదివారం మండలంలో మతసామరస్యానికి ప్రతీకగా నిలిచింది. ఈఅన్నదాన కార్యక్రమంలో ముస్లిం సోదరులు పాల్గొని మత సామరస్యాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమాన్ని సీఐ రవికుమార్, ఎస్సై తిరుపతి ముఖ్య అతిథులుగా పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.

జగ్గుతండాలో అన్నదాన కార్యక్రమం

జగ్గుతండా పంచాయతీ పరిధిలో నవ యుగ యూత్ ఆధ్వర్యంలో గణపతి నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా ఆదివారం మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. జగ్గుతండా మాజీ ఉపసర్పంచ్ గుంజ వీరస్వామి దాతగా ఈ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమంలో ముఖ్య అతిథిగా సొసైటీ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి, సొసైటీ డైరెక్టర్లు వేల్పుల శ్రీను, తిరుమల ప్రభాకర్ రెడ్డి, చెరుకుపల్లి నరసయ్య, మాజీ ఎంపీటీసీ తమ్మిశెట్టి కుమారి, యూత్ కాంగ్రెస్ నాయకులు తమ్మిశెట్టి వెంకటపతి, గుంజ శివ, మండ నాగరాజ్, నవయుగ యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

లింగాల సుధీర్‌రెడ్డికి పరామర్శ

నవతెలంగాణ-గూడూరు



మండలంలోని మదనపురం గ్రామానికి చెందిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లింగాల సుధీం రెడ్డిని ఇటీవల కాలుకి శస్త్రచికిత్స జరిగింది. స్వగ్రామానికి వచ్చిన విషయం తెలుసుకొని ఆదివారం సుధీర్‌రెడ్డి ఇంటికి బిజెపి నాయకులు వర్ధన్నపేట నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు అరూరి రమేష్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయ కులు, బీరవెల్లి భరత్ కుమార్‌రెడ్డి, జిల్లా నాయకులు బీరవెల్లి వేణుగోపాల్ రెడ్డి, అయోధ్యపురం మాజీ సర్పంచ్ తులసి రామ్‌నాయక్‌లు పరామర్శించారు

ఉపాధ్యాయుడు సతీష్‌కు ఘన సన్మానం

నవతెలంగాణ-గంగారం

మహబూబాబాద్ జిల్లా గంగారం మండలం పెద్దఎల్లాపురం గ్రామానికి చెందిన గుండగాని సతీష్ వృక్ష శాస్త్ర అధ్యాపకుడుగా గత 14 సంవత్సరాల నుండి విద్యార్థులకు విద్యాబోధనతోపాటు మూఢనమ్మకాలపై అవగాహన మన నిత్య జీవితంలో ఉపయోగపడే మొక్కల ఆవశ్యకతను విద్యార్థులకు వివరించారు. విద్యార్థులకు విద్య బోధనలతో పాటు సమాజంపై అవగాహన కల్పించినందుకుగాను టీచర్స్ డే సందర్భాన్ని పురస్కరించుకొని ది సైంటిఫిక్ సెయింట్ స్ఫూర్తి హోం ట్రస్ట్ మహబూబాబాద్ వారి ఆధ్వర్యంలో గుండగాని సతీష్‌ను ఘనంగా సన్మానించారు. మారుమూల గ్రామాల నుండి ఉపాధ్యాయ వృత్తి యందు అవార్డు అందుకున్నందుకు గాను గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

క్రీడలలో గెలుపు ఓటమి లు సహజం

కాంగ్రెస్ జిల్లా నాయకులు అనుమాండ్ల తిరుపతిరెడ్డి

నవతెలంగాణ- తొర్రూర్ రూరల్

క్రీడలలో గెలుపు ఓటములు సహజమని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు అనుమాండ్ల తిరుపతిరెడ్డి అన్నారు ఆదివారం మండలంలోని చర్లపాలెం గ్రామంలో డ్రీమర్స్ యూత్ అసోసి యేషన్ ఆధ్వర్యంలో నిర్వహి స్తున్న త్రో బల్ కబడ్డీ పోటీలను ప్రారంభించి మాట్లాడారు. గ్రామాలలో క్రీడలను నిర్వహించడం అభినంద నీయమని ఈ క్రీడలలో పాల్గొన్న యువకులకు దేహదారుద్యంతోపాటు ఫిజికల్ ఫిట్‌నెస్ అలవర్చుతాయనిన్నారు. ఈ క్రీడల ఏర్పాటుకు సహకరించిన యూత్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో టిపిసిసి మాజీ సభ్యులు కేతిరెడ్డి నిరంజన్‌రెడ్డి పట్టణ అధ్యక్షులు సోమ రాజశేఖర్, యూత్ సభ్యులు క్రీడాకారులు పాల్గొన్నారు.

నిమజ్జనంలో జాగ్రత్తలు పాటించాలి

నవతెలంగాణ-గార్ల:



మండలంలో జరగనున్న నవరాత్రి ఉత్సవాలలో భాగంగా జరగనున్న నిమజ్జనంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని గార్ల-బయ్యారం సిఐ రవికుమార్ అన్నారు. వినాయక నిమజ్జనం జరిగే పాకాల చెక్ డ్యాం ప్రాంతాన్ని స్థానిక ఎస్సై జీనత్‌కుమార్ తో కలిసి ఆదివారం పరిశీలించారు. నిమజ్జనం సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు.వరద నీటి ప్రవాహం ఎక్కువగా ఉండటం వలన భక్తులు నీటిలోకి దిగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని ఎస్సై జీనత్ కుమార్ కు సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

సీతారాంతండా లో అన్నదానం

బాధితులకు దుప్పట్లు పంపిణీ..

నవతెలంగాణ -మరిపెడ

ముంపు బాధితులు గుండె నిబ్బరం చేసుకుని మనోధైర్యంతో ఉండాలని వారిని ప్రభుత్వం సకల విధాలుగా ఆదుకుంటుందని తెలంగాణ రాష్ట్ర పొల్యూషన్ బోర్డు సెక్రెటరీ గుగులోతు రవి నాయక్ (ఐఏఎస్) అన్నారు. ఆదివారం ముంపు ప్రాంతమైన సీతారాంతండాలో ఆయన పర్యటించి బాధితులను పరామర్శించారు. బాధితులు ఎద్దు,వ్యవసాయం, నిత్యవసర సరుకులు ఏమీ లేకుండా పోయినాయని బాధితులు ఐఏఎస్ అధికారి రవికి ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వరద బాధితులను ఆదుకోవటానికి ముందుకు వస్తుందని ఎవరు కూడా మనోధైర్యం కోల్పోకుండా నిబ్బరంగా ఉండాలని సూచించారు. అనంతరం బాధితులకు అన్నదానం చేశారు. అంతేగాక బాధితులు అందరికీ దుప్పట్లను పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో మాజీ ఎంపీపీ గుగులోతు అరుణ రాంబాబు నాయక్, రిటైర్డ్ అధికారి కోబాల్ సింగ్, మాజీ సర్పంచ్ గుగులోతు లక్ష్మి లక్పతి, రిటైర్డ్ టీచర్ గుగులోతు వెంకన్న, గ్రామ పెద్దలు వీరన్నతిరుపతి, యువకులు విశాల్, శేఖర్ రామ్ సింగ్, లోకేష్, రామ్ నాయక్, శ్రీనివాస్, ప్రశాంత్, శివ కుమార్ లు పాల్గొన్నారు.